
**ఈ** పుస్తకాన్ని రచయిత సోదరి గ్రేస్ విజయగారు తన పెద్దకుమారుణ్ణి కోల్పోయిన పుట్టెడు దుఃఖములో వుండి కూడ సిద్ధపరచడం ఎంతో ప్రశంసనీయం.

"భూదిగంత సాక్షులు' అనే ఈ శ్రేష్ఠమైన ఆధ్యాత్మిక గ్రంథం శ్రీమతి గ్రేస్ విజయగారి మరో అద్భుత రచన.



Mr. & Mrs.Sundara Rao Ts.

క్రీస్తునందు ప్రియులు శ్రీ సుందరరావు గారు, శ్రీమతి గ్రేస్ విజయగారు ఆయా ప్రాంతాలు, సంఘాలు పర్యటిస్తూ ప్రభువు సేవలో సమయాన్ని వెచ్చిస్తున్నారు. శీమతి గ్రేస్ విజయగారి కలం నుండి వెలువడిన పదకొండవ పుస్తకమిది.

పాప బంధకాలనుండి విడిపించబడిన ఒక వ్యక్తి ఇచ్చే సాక్ష్యం ఎంతో ప్రభావం కలిగి వుంటుంది. బాప్తీస్మమిచ్చు యోహాను గూర్చి చెబుతూ ప్రభువు ఇలా అన్నాడు - అతడు సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చెను. నేను మనుష్యుల వలన సాక్ష్యమంగీకరించను గాని మీరు రక్షింపబడవలెనని ఈ మాటలు చెబుతున్నాను. ఒక వ్యక్తిని మనం అతనితో వాదము పెట్టుకోవడం వలన రక్షించలేము గాని సాక్ష్యమిచ్చుట వలన రక్షించగలం. ఈ పుస్తకము వ్రాయబడిన సాక్ష్యాలు చదువుతుండగా మీరూ సాక్ష్యమిచ్చుటకు ప్రేరేపించబడతారు.


ఈ పుస్తకం అనేకులకు రక్షణార్థముగా ప్రభువు చేయాలని ప్రార్థిస్తున్నాను. రచయిత సోదరి గ్రేస్ విజయగారి కలంనుడి మరెన్నో అద్భుత రచనలు వెలువడాలని ప్రార్థిద్దాం. దైవాశీస్సులు

డా॥ దేవసహాయం దండల
ఎడిటర్, స్పందన
విజయవాడ

# భూదిగంత యేసు సాక్షులు

(రెండవ భాగము)

శ్రీమతి గ్రేస్ విజయ






అద్భుత దేవుని పాదాలు చెంత
చేరిన అతి ప్రియమైన నా ప్రధమ పుత్రుడు
డేవిడ్ రవికుమార్ జ్ఞాపకాలలో...
శ్రీమతి గ్రేస్ విజయ

# ముందు మాట



ప్రభువు నామమునకు శిరస్సు వంచి నమస్కరిస్తూ వినయంగా యీ రెండవభాగంగా భూదిగంత సాక్షులు అనే సంపుటిని మీకందిస్తున్నాను.

యిది నా జీవితంలో గొప్ప భాగ్యంగా భావిస్తున్నాను. ఎన్నికలేని నన్ను అనామకురాలిగా, సామాన్య గృహిణిగా, రిటైర్డ్ టీచరుగా, 66 సంవత్సరాలున్న వృద్ధాప్యదశలో క్రీస్తుపాదాలు తాకి ఆయనిచ్చిన స్ఫూర్తితో నాలో రగిలే ఆత్మీయజ్వాలల వేడిమిలో యీ గొప్ప పరిచర్య చేసే అనుగ్రహాన్ని పొందాను. నా ప్రథమ సంతానమైన నా హృదయానుసారుడైన నా డేవిడ్ రవికుమార్ అనే బాబును పోగొట్టుకున్న అభాగ్యురాలను. కత్తి కడుపులో, గుండెల్లో దూసుకుపోయిన గాయంతో వాడి జ్ఞాపకాలతో వ్రాస్తున్న భూదిగంతాల సాక్షులు రెండు భాగాలు కన్నీటిలోయలో కష్టాల నిశిలో కీర్తిస్తూ వ్రాసిన రచనలు, సేకరణలు.

సాక్షుల పరిచయంలో నా భావాలన్నీ పొందుపర్చాను. నా బాబు అకాలమరణం నన్ను కృంగదీసింది. కృంగినవారిని లేవనెత్తిన ప్రభువు గత మూడు నెలలుగా నిద్ర కరువైన కాలంలో, ఆ కాలాన్ని రెండు పుస్తకాలు రచించే తరముగా వాడుకోగల్గాను. అది ప్రభువు నా చేయి పట్టి వ్రాయించిన గొప్ప అనుభవమని నేను సాక్ష్యమిస్తాను.



నేను ఎన్నో నిందలు భరించాను. నింద దూషణ యిరుకులలో నన్ను సుగంధంగా మార్చువాడు నా ప్రభువే. నా కన్నీరు తుడిచి, ఆనుకొనుటకు భుజాలిచ్చి, ఫోనుద్వారా నాకు ఆదరణ ఊరటనిచ్చి, గొప్ప వాగ్ధానాలు జ్ఞాపకం చేసిన నా స్వకీయులను ప్రభువే నాకిచ్చారు. స్నేహితులను మార్చుకోగలం గానీ బంధువులు, కుటుంబం ప్రభువిచ్చిన బహుమతే కదా!

మా పెద్దన్నయ్య పాస్టర్ పీటరు సింగ్ అన్నయ్య, ఆయన ముగ్గురు కుమార్తెలు సుజి, శశి, సునీతల కుటుంబాలు నాతో కన్నీరు కార్చారు. చిన్నన్నయ్య కుటుంబం బిడ్డలు ప్రసన్న, సునీత ప్రత్యేక సందేశాలిచ్చి ఆదరించారు. మంచి ప్రేమలందించిన డాక్టరు వసంతక్క బిడ్డలు డాలీ, జానీ కుటుంబం చూపిన ప్రేమ వర్ణనాతీతం. నా చెల్లి పుట్ని కుటుంబము, ఆమె బిడ్డలు, వాణి, దీప ప్రేమ మరువగలనా? నా తమ్ముడు దేవానంద్, దుబాయ్‌నుండి విలువైన జ్ఞాపకాలతో నా కుమారుని గూర్చి ఇమెయిల్ సందేశాలు, విలువైన ఫోటోలు మాకు స్వకీయులందరికీ అందించి ప్రేమను చూపారు. చివరి చెల్లి సుస్సీ కుటుంబం ముంబాయి నుండి అవిరామంగా ఆదరణ మాటలతో, తన కుమార్తె గ్రేస్ వింతైన తలాంతులతో చూపిన ప్రేమ ఫోటోల సేకరణ అభినందనీయాలు. పెద్దకుమార్తె ఆర్తి ఇమెయిల్ తెలియని నా బాబు ఔన్నత్యాన్ని వెల్లడి చేసాయి. వీరంతా నా వారై నన్నాదరించిన రీతికై దేవునికి వారికి నా కృతజ్ఞత లందిస్తున్నాను. దగ్గర బంధువులందరు చేసిన ఫోనులు ఇమెయిల్స్ నాకు ఊరటనిచ్చాయి.

చికాగో నుండి విచ్చేసిన నా బంధువులైన రాజుగారు హేమలతగార్ల బిడ్డలు అమెరికాలో నున్న బంధువులు డాక్టర్ చిగురుపాటి డేవిడ్ అన్నయ్య కుటుంబం, కాలి

భాస్కరు అన్నయ్య, చెల్లెల్లు రత్న విజయక్కా కుటుంబాలు ఆదరించారు.

నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపవలసిన యు.ఐ.సి.ఎఫ్ కుటుంబానికి నేను కృతజ్ఞత తెల్పుటకు నామాటలు చాలవు. రావే సంఘస్థులు ఆదరించిన రీతి వర్ణణాతీతం నా మాటలు చాలవు. నా ఇమెయిల్ స్నేహితులు, సెల్‌ఫోన్ బృందాలు రావే న్యూజెర్సీ, చికాగో రక్షణ స్వరం, అజెర్యా శశికళక్క గార్కి రెబ్బక్కా బృందానికి నేను నా కృతజ్ఞతలు తెలుపుచున్నాను. నా ప్రాంతంలో నన్ను కౌగిలిలో చేర్చుకొని కన్నీరు తుడిచిన హైదరాబాద్‌లో, విజయవాడలో జ్ఞాపకార్ధ కూటమికి విచ్చేసిన ప్రతివ్యక్తికి నా కృతజ్ఞతలు. నన్ను సంప్రదించి ఆదరించిన ప్రతివ్యక్తికి నా కృతజ్ఞతలు.

నాయీ రచనలకు ప్రోత్సాహాన్ని నిరంతరమందించే నా భర్త, నా బిడ్డలైన బ్యూలా, హేమంత్, కుమారుడు సేమ్ కిరణ్‌కు కృతజ్ఞతలు.

1. www.uecf.net ద్వారా భూదిగంతాలలో యీ నా పుస్తకాలు చదివే భాగ్యాన్నిచ్చిన ప్రెసిడెంట్‌గారైన జాషువా ఫణి గార్కి ప్రత్యేక కృతజ్ఞతలు.
2. నన్ను పుస్తకరచనకై ప్రోత్సహించి, ఆదరించిన సన్నిహితులకు, స్కేనింగుకై సహకరించిన కుమార్తె గీతకు నా ప్రత్యేక కృతజ్ఞతలు.
3. నా పుస్తకాల్ని సి.డి. రూపంగా చేయుటకు చేయూతనిచ్చిన డా॥ దండల దేవసహాయంగారు వారి సోదరుడు ఎబ్రాయిం, పుష్ప, కవరు పేజీ చేసిన విజయ్, డి.టి.పి చేయించిన శ్రీమతి ఎవాంజిలిన్‌లకు నా మాటలతో చెప్పలేని కృతజ్ఞతలు.
4. నా మొదటిభాగంగా ముద్రించిన ముద్రణతో సహకారాన్నిచ్చి స్పందన డిసెంబరు నెలలో యాడ్‌నందించి మమ్ములనభిమానించిన డాక్టరు దేవసహాయం గారు, తమ్ముడు దేవిడ్ గార్లకు నా కృతజ్ఞతలు.
5. ఇమెయిల్ ద్వారా సాక్ష్యాలు పంపిన వారికి, సాక్ష్యాలు చదివి అభినందించిన వారికి నా నిండు కృతజ్ఞతలు.
6. నా కుమారుని కుటుంబంలో కోడలు కవిత, నా కుమారుని ప్రియమైన బిడ్డలైన ప్రణయ్ ఫిలిఫ్, పాల్‌ప్రేకేత్‌లు దైవధ్యానంలో ధైర్యంగా నిలవాలని ప్రార్థించ మనవి.
7. యీ సాక్షుల సేకరణలో విలువైన సాక్ష్యాలందించిన వారిని అభినందిస్తూ గొప్ప సాక్ష్యులుగా నిలవాలని నా ప్రార్థన. అందరికీ వందనములతో

**– సోదరి గ్రేస్ విజయ.**

## భూదిగంతాల సాక్షులు (పార్ట్ బి)

1. యెహోవా నా కాపరి, ఊపిరి.చైనా దేశంలో నేనొక సాక్షిని- రేయాంగ్ కింగ్‌పాల్

2. ఆటల్లో గెలుపు కన్న ఆదరించే క్రీస్తు మిన్న. కాకా - బ్రెజిల్.

   కాకా అనే యువకుడు బ్రెజిల్ పట్టణంలో ప్రముఖ ఫుట్‌బాల్ ఆటగాడు. క్రీస్తును నమ్ముటలో విజయముందని నమ్మినవాడు. అనుకోని రీతిలో ప్రమాదం ఎదుర్కొన్ననూ, అచంచల విశ్వాసంలో ఉన్నత శిఖరాలు చేరాడు. ఓటమి గెలుపుకన్న క్రీస్తు నేర్పే విలువైన జీవిత పాఠాలకు ప్రాధాన్యతనిచ్చిన గొప్ప విశ్వాసి. నేటి యువతకు ఆదర్శం.

3. నా పరుగు క్రీస్తు కొరకే. మెబ్ - ఆఫ్రికా/అమెరికా

   బాల్యంలో నుండి ఆటలలో ఆరితేరిన మెబ్ ఎన్నో కష్టాలు భరించి పోటీలలో నిలిచి విజేతగా విజయాల్ని సాధించాడు. అనారోగ్యం అకస్మాత్తుగా వాటిల్లి నిరాశలతో నున్నపుడు క్రీస్తు నేర్పిన విలువైన పాఠాలతో పాటు తండ్రి యిచ్చిన స్ఫూర్తితో బాల్యంలో తల్లిదండ్రుల బోధల్ని విన్నవాడికి ఉన్నత భవిష్యత్తు దేవుడు దాచి ఉంచుతాడనే సత్యం మెబ్ జీవితం నేర్పిస్తుంది.

4. నా దేహం దేవుని ఆలయమని గ్రహించాను. దయానా, అమెరికా.

   దేవుడిచ్చిన జీవితం విలువైంది. మన దేహమే దేవుని ఆలయం. అందున్న విలువైన బంగారుపాత్ర వంటి అవయవాలను సక్రమముగా కాపాడు బాధ్యత విశ్వాసి కుంది. తిండిబోతుతనం పాపం అని బిల్లి గ్రెహంగారన్నారు. మన సాక్ష్యాన్ని ఎలా నిలుపుకోవాలో తెల్పిన దయానా అభినందనీయురాలు.



5. మందుల మనిషి మంచి సేవ. డాక్టరు విలియం.

   మంచి డాక్టరుగా పదవీ విరమణ కావించిన విలియం గారు సేవాత్యాగం ధ్యేయంతో ఎందరో వాలంటీర్లను ఆహ్వానించి గణనీయమైన స్వచ్ఛంధ సేవలు చేసి చూపించి, గాసిప్పులతో నిరాశలో గడిపే వృద్ధులకు మేల్కొలుపునిచ్చిన గొప్ప విశ్వాసి.

6. మరణించేవారి మధ్య సేవ. ట్రూడీ హారిస్, అమెరికా.

   వ్యక్తిపరంగా సామాన్యనర్స్‌గా పరిచర్యా విధానంలో తనదైన శైలిలో వృద్ధులు మరణాన్ని ఎదుర్కొనేవారికి ప్రత్యేక సేవలందిస్తూ, వారి మానసిక భావాలను గ్రహించి, ఆప్యాయతతో ఆదరించి తను క్రీస్తును గూర్చి పరలోకం గూర్చి రోగుల దర్శనాల నుండి విలువైన సత్యాలు గ్రహించిన సేవాభారంగల మహిళ భావాలు ఎంతో మందికి స్ఫూర్తినిస్తాయి.

7. క్రీస్తు మెల్లని స్వరం మరణం నుండి తప్పించింది. పాట్రిక్ బృందం, అమెరికా.

   అమెరికాలో విలాసయాత్రల గోడు విపరీతంగా ఉంటుంది. మంచి విశ్వాసుల పెంపకంలో పెరిగిన యువత ఆకస్మిక ప్రమాదంలో నీటిలో మునిగినతోటి స్నేహితుని ప్రార్థనతో, క్రీస్తు స్వరం నడిపింపుతో బ్రతికించుకున్న ఉదంతం. ఉద్రూతలూగించే ఆత్మీయ పాఠాల్ని నేర్పుతుంది. ఎంతో గొప్ప విశ్వాసులున్న కుటుంబీకులు, యువకులు భ్రష్టులై, దారితప్పి దుష్టసాంగత్యం మంచి నడవడి ని చెరుపుతుందని తెలిసి చేదు అనుభవాలతో తల్లిదండ్రుల గుండెకోతకు ఆలంబనమైన వారికి భిన్నంగా నిలిచేవారు.

8. శత్రువుల ముందు ఆహారము సిద్ధపర్చువాడు నా రక్షకుడు. డెక్సికో స్వెలెనవ్, బల్గేరియా

   ఉద్యోగరీత్యా బల్గేరియా వదలి జర్మనీలో తిరిగే రోజుల్లో ఒక వృద్ధస్త్రీ ఆప్యాయత ప్రార్థన కాహ్వానము. వింత ఆహ్లాదాన్నిస్తుంది. దేవుని సమాధానం అనే

పుస్తకం చదివి ప్రభువు సమాధానం పొందిన ఈ విశ్వాసి శ్రమల నెదుర్కొనగా ఒకరోజు ఆ పుస్తక రచయిత బిల్లీగ్రహం గారి ఆతిథ్యానికి అర్హుడను చేసిన దేవుని కీర్తించు రీతి ప్రతి చదువరిని ఆశ్చర్యపరుస్తుంది. ఏ దేశమేగినా, ఎందుకాలిడినా నిలుపరా నీ ప్రభుని మహిమను అని యీ సాక్ష్యం వివరిస్తుంది.

9. భూకంపాలు రాకడ సూచనలా? డాక్టరు సిల్వియా, అమెరికా.

వైద్యవృత్తి ద్వారా మనుష్యులకు స్వస్థతతో పాటు ఆంతరంగిక మానసికోల్లాసం ఎంతో విలువైన అనుభవంగా భావించిన డాక్టరు సిల్వియా అనుభవాలు అపురూపాలు.

10. ఆత్మీయ స్వస్థత జీవితంలో కాంతిని నింపుతుంది. మారిసన్ జర్మి.

ఎన్నో గొప్ప తరుణాలను కాలదన్ని, మారక ద్రవ్యాల బానిసలుగా నున్న బిడ్డల పట్ల తల్లి బాధ వర్ణనాతీతం. గుండెల్లో పుట్టెడు దుఃఖంలో బిడ్డలు బాగుపడాలనే తపన గల తల్లి ఆవేదన వర్ణనాతీతం. తల్లి దీన ప్రార్థనల ఫలితంగా జర్మి మంచి వ్యక్తిగా మారగా, ఆ తల్లికి కల్గిన మానసికానందం ఎంచతరమా? అట్టి భాగ్యశీలి తల్లి భావాలు తెల్పు సాక్ష్యము ఎందరికో ఆనందాన్ని పంచగలదు.

11. దారుణ హింసలలో క్షమించిన క్రీస్తు దాసులు. జాన్, కెనడా/ కెన్యా

వృద్ధాప్యంలో స్వచ్ఛంద సేవ చేయాలని ఆఫ్రికా తరలి వెళ్ళి వారి సంపద, సమయము, తలాంతులను పంచుటకు వెళ్ళిన వృద్ధ దంపతులను దారుణ ంగా హింసించి మరణపు అంచులను చూపిన శత్రువులను క్షమించిన స్టెఫను క్రీస్తు ప్రేమను ప్రతిరూపమైన సాక్షం.

12. కుమ్మరి చేతిలో మట్టిని. డోరతి, చెన్నై/ అమెరికా.

గొప్ప శ్రమలు భరించి జైలు జీవితంతో శ్రమానుభవంలో తండ్రి త్యాగంకు ఆదర్శంగా నిలిచిన ఈతరంలో గొప్ప సాక్షి డోరతి. ఉన్నతవిద్య డాక్టరుగా చదువురోజుల్లో క్రీస్తుకై హింసను పొంది జైలులో సగజీవితం జీవించింది. ఆ అవమానాలన్నీ తలవంచి ఓర్పుతో సహించుటకు క్రీస్తు అందించిన దర్శనాలు శ్లాఘనీయాలు. గొప్ప సంచలనాన్ని కల్గించిన డోరతి చరిత్ర ప్రతి విశ్వాసి చదవవలసిన గొప్ప జీవితమే. లోకంలో శ్రమ కల్గును. ధైర్యం తెచ్చుకోవాలన్న ఆదర్శాన్ని అక్షరాల పాటించిన డోరతి కుటుంబం అనుభవంతో నేర్చుకోగల దివ్యసందేశాలు.



13. క్రీస్తు యేసుకు గల ఈ మనస్సుందా? ఆనీ, లిజీ/అమెరికా.

సాంప్రదాయ మతాచారాలు సరియైనవి కావని గ్రహించి లోతైన భక్తికి నడిపించే మంచికాపరుల పాదాలు సుందరమైనవి. వీరి నడిపింపులో వృద్ధతండ్రిని రక్షణానుభవంలోకి నడిపిన కుమార్తెను అభినందించాలి.

14. నా ప్రభువు ముదిమి వరకు ఎత్తుకున్నారు. – శ్రీ మతి సత్య, నాగమ్మ గారు, అమెరికా.

ఎ) ఆంధ్రప్రదేశ్‌లో మారుమూల జీవించి తల్లి కష్టాలు గ్రహించి శ్రద్ధగా చదివి, దైవభక్తితో అంచెలంచెలుగా అమెరికాలో స్థిరపడిన సత్యగారు గొప్ప మనస్సున్న విశ్వాసి.

బి) తల్లి నాగమ్మ గారు 100 సంవత్సరాలు పైగా దేవుని దీవెన పొంది, యెహోవాయందు భయభక్తులు కల్గి గొప్పవాడైన భర్త నిరాదరణతో ఒంటరిగా శ్రమదానం చేసి బిడ్డలను ఐశ్వర్యవంతుల్ని చేసిన ఆ వృద్ధమహిళ ప్రభువు మెచ్చిన విశ్వాసి. ప్రశంసలకు యోగ్యురాలు నాగమ్మగారు. న్యూజెర్సీ అమెరికా నివాసి.

15. దేవుని పిలుపులో ఔన్నత్యం వర్ణింపతరమా? లిలియన్/ అమెరికా/ ఇండ ియా.

పండిత రామాబాయి ఆశ్రమంలో సేవచేసిన లిలియన్ గొప్ప త్యాగమూర్తి. ఆమె జీవితానుభవాలన్నీ ప్రతి చిన్న అనుభూతిని స్పష్టంగా పంచుకొన్న రీతి

అభినందనీయం. ఆమెవంటి త్యాగమూర్తుల స్ఫూర్తి అందుకొని స్వచ్ఛంద సేవలందించుటకు నేటితరం భూదిగంత సాక్షులై క్రీస్తును ప్రకటించాలని నేర్పిన పాఠాలు అవలంబించాలి. ఈ తరంలో సాక్షులు లేవాలి. లేచి, తేజరిల్లాలి. అట్టి భాగ్యం చదువరులందరికీ కావాలని నా ఆకాంక్ష.

16. ఆటల్లో అందలమెక్కిన **జేమ్స్/ అమెరికా.**

తల్లిదండ్రుల భక్తి పెంపకంలో ఎన్ని విజయాలైనా సాధించగలనని నిరూపించినవాడే జేమ్స్. దేవుని సన్నిధిని కనబడుటకై అందరం సిద్ధపడాలన్నాడు. బాల్యంలో అచ్చు పుస్తకాలు కొనుటకు జబ్బు లేనివాడైనను నేడు లక్షలతో దేశదేశాలు తిరిగి క్రీస్తే ప్రభువని తెల్పుచూ, ఆటలలో తన అనుభవాల్ని యితరుల కందించు ఆదర్శవ్యక్తి జేమ్స్ జీవితం చదివి తీరాలి.

17. రూతు జీవితం వలె నా జీవితాన్ని దేవుడు మలిచాడు. – నీలిమా / అమెరికా

భయంకరమైన ఒంటరితనంలో గడిపిన బాల్యం, విధవగా 12 సుదీర్ఘ సంవత్సరాలు బిడ్డలను పోషించలేని అసహాయతలో ప్రభువు దర్శించారు. ఆమె జీవితంలో రూతుకు బోయజు వలె గొప్ప విశ్వాసి అండగా నిలిచారు. సంపూర్ణ కుటుంబంగా నేడు అమెరికాలో గణనీయ సేవలందించే నీలిమా రావే సంఘం, సెల్ ఫోను న్యూజెర్సీ నుండి సేకరించిన సాక్షము ఎంతో విలువైనది. వెదకి నను చేరితివి. వెంబడించగ పిలిచితివి. ఎన్నతరమా నీ ప్రేమ ప్రభూ, సన్నుతించుచు సాగిపోతానయ్యా అని కీర్తించే నీలిమా గొంతులో మన గొంతు కలుపుదామా.. దేవునికే స్తుతి హల్లెలూయా ..

18. చావు గోతి నుండి లేవనెత్తిన క్రీస్తుకే మహిమ – పేతురు

సంతానం దేవుని దానం. మూడు కోట్ల ఆస్తి కన్నా, ముగ్గురు బిడ్డలవునికి మిన్న. సంతానం మెదిలే బంగారాలు నిజమే, ఆరోగ్యం మహాభాగ్యం. అనారోగ్యం గల భార్యను ప్రమాణాలను నమ్మి ఆదరించే భర్తలున్నారు అని చాటి చెప్పే



సాక్షము. భర్త పెత్తనంలో, ఆధిపత్యానికి బలైన స్త్రీ కన్నీరు విలువ కట్టగలమా? క్రీస్తును నిజంగా కొలిచే భర్తలు భార్యల్ని తమ భాగమని ప్రేమిస్తారు. అట్టి ఔనత్యము భర్తవైన నీకుందా? అని ప్రశ్నించుకోగల సాక్షం చదివి తీరాలి గొప్ప విశ్వాసులుగా, ఆనందకరమైన కుటుంబజీవితంలో శాంతి,ప్రేమ క్షమ ప్రాముఖ్యమని గ్రహించమనవి.

19. సమాధానాన్ని వెదకి పొందిన డాక్టరు – డాక్టరు షీలాగుప్తా, ఇండియా

తల్లి లేని షీలా తన భావాలన్నీ వ్రాసారు. తనలో శూన్య జీవితాన్ని సజీవుడైన క్రీస్తు ప్రేమలో శాంతిలో నింపారని సాక్షము వ్రాసారు. వీరిసేవ గణనీయమైనదే పండిత రామాబాయి గారి ఆశ్రయానికి ఆలంబనగా నిలిచింది. అట్టి సేవకు సంసిద్ధమా ?

20. దీన స్థితిలో నుండి లేవనెత్తారు. – తిమోతి

గంగిరెద్దుల దిబ్బలో నున్న క్రీస్తు మందిరము చూస్తే, క్రీస్తు అందరికీ ప్రభువనియు. ఆయా జాతుల నుండి తనకు స్వకీయ జనంగా క్రీస్తు పిలచే స్వరాన్ని నీవు నేను వింటున్నామా? అని ప్రశ్నించుకోక తప్పదు. జో జున్న నేడు భూది గంతాలలో సాక్షిగా నిలచి అనేకుల జీవితానికి రక్షణ స్థిరత కల్గించుచున్నారనుటకు తిమోతి జీవితమే సజీవసాక్ష్యం. 400 మంది పైగా ఒక్క వ్యక్తి ద్వారా ప్రభావితమై సాక్షులుగా నిలచుట అద్భుతము. దేవుని దీవెన వీరందరికీ మెండుగా ఉండాలి.

యీ పుస్తకానికి ఆర్థిక సహకారమందించిన

నా కుటుంబీకులు డాక్టరు బ్యూలా, డాక్టరు

హేమంత్,

డాక్టర్ సేమ్ కిరణ్ గార్లకు

కృతజ్ఞతలు.

# 1. యెహోవా నా కాపరి, ఊపిరి.
# చైనా దేశంలో నేనొక సాక్షిని

**- రేయాంగ్ కింగ్‌పాల్**

(కీర్తనలు 23 : 1) యెహోవా నా కాపరి, నాకులేమి కలగదు



నా బాల్యమంతా థాయిలాండ్‌లో ఒక కుగ్రామంలో గడిపాను. పెద్ద కుటుంబముగా నలుగురు సోదరులు, ముగ్గురు సోదరీమణులతో ఆనందంగా జీవించేవారము. మాకు రబ్బరు తోట లుండేవి. బ్యాంకాంగ్ ప్రాంతానికి 200 కి.మీ. దూరంలో నాగరికత తెలియని ప్రాంతంలో బౌద్ధమతం స్వీకరించి కంఫ్యూజియన్ మత సంస్కృతి కల్గినవారము. ఆత్మల బోధలతో స్వస్థతలు ఆశీర్వాదాలుంటాయని నమ్మేవారము. డప్పులు వాయిస్తూ పండు గలు చేసుకునేవారం.

నాకు 7 లేదా 8 సంవత్సరముల వయస్సున్నప్పుడు క్రైస్తవ మిషనరీవారు మా తాతను స్థలము అర్థించి స్కూలు స్థాపించాలన్నారు. ఆ పల్లెటూరిలో విద్యాబోధన ఆధారంగా క్రైస్తవమత ప్రచారం చేయాలనే వారి అభిలాష. క్రిస్మస్ కాలంలో క్రీస్తు పుట్టుక కథలు, సువార్తను బోధించేవారు. ఆ గ్రామంలో క్రీస్తు వార్తను కొందరు అంగీక రించారు. వారిలో మా పెద్దన్నయ్య క్రీస్తును రక్షకునిగా నమ్మాడు. నాకీ మతం నచ్చేది కాదు. మిషనరీవాళ్ళ ధర్మకార్యాలు నచ్చేవి. నా కుటుంబం ప్రేమించే మతం నాకు అభిమతం. నా తండ్రి చిన్న వయస్సులో 41వ ఏట మరణించాడు. అప్పుడు నా వయస్సు 16 సంవత్సరాలు. పేదవారంగా ఉన్నాము. మా బంధువులలో ఒక ఆంటీ అమెరికాలో నున్నారనియు, ఆమె సహాయపడుతుందని నన్ను ఆమెయొద్దకు పంపారు. అది ఓరిగాన్ ప్రాంతము. నన్ను స్వయంగా వచ్చి తోడుండి అమెరికా తీసుకునివెళ్ళగా ఆ సంస్కృతి నన్ను భయక్రాంతుల్ని చేసింది. నాకీ భాష రాదు. ఇంగ్లీషుతో అపజయమే మిగిలేది. కొన్ని ఇబ్బందులు పడినతర్వాత కాలిఫోర్నియా చేరాము. పెనము నుండి పొయ్యిలో పడినట్లు మరెన్నో బాధలున్నాయి. అమ్మకు నాపై చాలా ఆశయాలుండేవి. పెద్ద చదువులు చదివి డబ్బు ఎక్కువ సంపాదిస్తానన్న ఆశ ఉంది. రబ్బరు తోటలో వచ్చు సొమ్ము వ్యాపార ములో పెట్టాలని అమ్మ ఆశ. నాకు చదువుపై శ్రద్ధ లేదు. నాకు పార్టీలు, సరదాలు ఎక్కువయ్యాయి. నా స్వంత ఇష్టాల కోసం అమ్మ పంపిన డబ్బును దుర్వినియోగం చేయసాగాను. జూదమాడుట ఆరంభించాను. కాసినో అనే ప్రాంతంలో లాటరీలు, జూదాలు ఎక్కువగా ఉంటాయి. ఒకేసారి గొప్పవాడినవ్వాలని ఆశగా ఉండేది. అమ్మ ఉత్తరాలన్నిటికీ జవాబుగా అన్నీ అబద్దాలాడేవాడిని. అంతా సవ్యంగా ఉంది అని చెప్పే వాడిని. కొన్ని సుదీర్ఘ సంవత్సరాలు మోసాలతో, అబద్ధాలతో వ్యర్థంగా కాలాన్ని గడిపాను. తిరిగి మా ఊరు వెళ్ళాలనిపించలేదు. ఎన్నో పుస్తకాలు చదివి విజయవంతమైన జీవితాన్ని ఎలా గడపాలో ఆలోచించేవాడిని. నేను కోరుకున్న జీవితాన్ని అందుకోలేనని భయపడే వాడిని. అశాంతిపాలయ్యాను.

1987వ సంవత్సరంలో నాకు నిరాశతో జీవితంపట్ల విరక్తి కలిగింది. ఆత్మహత్యా ప్రయత్నం చేశాను. నా ఇంట్లో టి.వి. ఉంది. బిల్లీ గ్రెహం గారి ప్రసంగం వస్తుంది. మీలో ఎవరైనా బాధల్లో, నిరాశలో ఉంటే క్రీస్తు ఆహ్వానాన్ని అందుకోండి. ప్రయాసపడి భారముతోనున్నవారిపట్ల ఆయనకు దయ ఉంది. ఆయనను చేరండి. మా అన్నయ్య నమ్మిన దేవుడగు క్రీస్తు నిజమైన విశ్రాంతినిస్తారని తెలిసింది. అది అర్థరాత్రి సమయం. దుఃఖభారంతో కన్నీరు కార్చాను. దీనంగా ప్రార్థించాను.

“నీవు నన్ను నీ దరికి పిలుస్తున్నావు. నేను నీ చెంతకు వస్తాను. నా పాపస్థితికై సిగ్గుపడి పశ్చాత్తాపపడుచున్నాను. నా జీవితంలోకి రండి. నాలో గణనీయమైన మార్పు తెండి. నీ బిడ్డగా చేర్చుకోండి. నీవే నా దిక్కు, ఆదారం, ఆమెన్ అన్నాను. ఆ ప్రార్థన పూర్తి చేసిన వెంటనే గొప్ప శాంతి నిండింది. నిద్రలేని నాకు మంచి నిద్ర పట్టింది.

ఉదయాన్నే ప్రశాంతంగా పడక నుండి లేచాను. జూదమాడాలన్న ఆశ నశించింది. ప్రతి అనుభవం క్రొత్తగా ఉంది. క్రొత్త ఉత్సాహం నాలో పెల్లుబికింది. దేవుడే మంచి మార్గం చూపిస్తారనే నిరీక్షణ కల్గింది. దగ్గరలోనున్న మంచి క్రైస్తవ సంఘం వెదికాను. మంచి బైబిలు పాఠాలు నేర్పించే సమాజాన్ని కనుగొని వారితో కలిసి ఆరాధించదలిచాను. రక్షణ స్థిరత పొందాలంటే పశ్చాత్తాపంతో దేవుని ఆశ్రయించాను. మంచి విశ్వ విద్యాలయంలో చేరాను. రక్షణ స్థిరత పొందాక జీవితంలో సాధించే గమ్యం తెలిసింది. చదువుపై శ్రద్ధ కల్గింది. మార్కెటింగ్‌లో పట్టభద్రుడనయ్యాను. బైబిలు పరంగా సెమెనిరీలో చేరి డిప్లమో పొందాను. నా క్రొత్త విశ్వాసం గూర్చి మా తల్లితో సంప్రదించాను.

నేను ఆనందంగా ఉన్నానని తెలిపాను. నా కొరకు అమ్మ పెట్టి ఖర్చంతా అమ్మకు చెల్లిస్తానని వాగ్దానం చేశాను. అమ్మ నన్ను రమ్మని ఆహ్వానించగా 1992వ సంవత్సరంలో థాయిలాండ్ చేరాను. రబ్బరు కంపెనీలో ఉద్యోగం ఆరంభించాను. నా అన్న నాకు అధికారిగానున్నాడు. ఆదివారాలు భక్తిగా ఉంటూ మిగిలిన రోజులు వ్యాపారంలో నుండుటవల్ల వ్యాపారస్తులలో లోకానుసారంగా మెలుగుట నాకు అసభ్యంగా తోచింది. 2003వ సంవత్సరంలో నా జీవితమును పూర్తిగా సేవ చేయుటకు అంకితం చేసుకున్నాను. కౌన్సిలింగ్ కోర్సులకు వెళ్ళాను. వేషధారణ జీవితానికి పూర్తిగా స్వస్థి చెప్పాను. నా విశ్వాస జీవితంలో మంచి తోడుగా దేవుడు మరొక మంచి విశ్వాసితో నన్ను కలిపాడు. నాన్ అనే అమ్మాయితో వివాహము జరిగింది. నాకిద్దరు పిల్లలు కలిగారు. జేమ్స్, ప్రిస్కిల్లా. ఇటీవల నిరీక్షణా ప్రపంచం అనే సంస్థలో చేరాను. నాకు సమీపంలో 17 ఫ్యాక్టరీలలో పనిచేయువారికి టి.వి.ద్వారా సువార్త ప్రచారం చేస్తున్నాను. నా సాక్ష్యం కూడా ఇతరుల కందిస్తున్నాను. ఈ మధ్య అమ్మ కూడా కాన్సర్‌తో మరణించింది. మరణ సమయంలో ఆమెతో క్రీస్తు సువార్త తెలిపాను. “అమ్మా, నీ స్వంత శక్తితో జీవించి అలసిపోయావు. మంచి కార్యాలు చేయుటతో పరలోకం చేరలేవు. క్రీస్తును నీ స్వంత రక్షకునిగా స్వీకరించి ప్రశాంతంగా పరలోకం చేరాలని నా కోరిక అమ్మా” అని చెప్పగా, నా మతాన్ని మధ్యలో మార్చుకోలేనయ్యా అంది.



ప్రాణాపాయంలోనున్న అమ్మ ఐ.సి.యులో చేరింది. మాట్లాడే అవకాశాన్ని కోల్పోయింది. మిషన్లతో ఒళ్ళంతా నింపేశారు. క్రీస్తు అద్భుత ప్రేమను కృప గూర్చి వివరింప సాగాను. ఆమె చెవిలో క్రీస్తు సువార్త బోధించసాగాను. ఆమెను ప్రభు పాద సన్నిధికి తీసుకోమని వినయంగా ప్రార్థించాను. ఆమె నోరు మాట్లాడే స్థితిలో లేదు. అమ్మా, నీవు మాట్లాడలేకపోయినా క్రీస్తును నమ్మితే నీ కళ్ళు మూసి తెరుస్తూ గుర్తుగా చూపించ గలవా? నా ప్రార్థనా ఫలితంగా అమ్మలో మార్పు కలిగింది. క్రీస్తును నమ్మింది. కళ్ళు తెరచి మూస్తూ ఆమె క్రీస్తును నమ్మినట్లు సూచించింది.

“అమ్మా, నీ చేయి పైకెత్తి చూపించు అని అడిగిన వెంటనే, సమ్మతి చూపింది. నేను ఎలుగెత్తి దేవుని స్తుతించి కృతజ్ఞత తెలిపాను. నా తల్లి ఆ తర్వాత ప్రశాంతంగా ప్రభువు నందు నిద్రించింది. నా తల్లిని రక్షించుకోగలిగాను. హల్లెలూయ. నా తల్లి జ్ఞాపకార్థ కూటమి జరిపాను. నా అమ్మ తెలియని వారు లేదు. అనేకులు అమ్మ క్రీస్తును నమ్ముట చూచి ఆశ్చర్యపడ్డారు. నా బాల్యంలో నా బౌద్ధమత సిద్ధాంతాలు నాకివ్వలేని శాంతి క్రీస్తు నాకిచ్చారు. గొప్ప విద్యార్హతలనిచ్చారు. జ్ఞానంతో సాక్ష్యం చెప్పు ధన్యతనిచ్చారు. క్రీస్తును అనుసరించే నమ్మకమైన సేవకునిగా మార్చారు. ఎంత పాపినైనను క్రీస్తు ప్రేమిస్తారని గుర్తించావా చదువరీ, మనమంతా ఈ తరంలో క్రీస్తు సాక్ష్యులము కావాలని గ్రహించు. ప్రభువు కృప మీలో ఉండాలి. ప్రేమ గల క్రీస్తును స్వీకరించు.

ఇంత ప్రేమకు కారణం ఎరుగనైతిని నా ప్రభువా

ఎన్నతరమా నీ ప్రేమా సన్నుతించుచు సాగెదను. ఆమెన్. హల్లెలూయ.ు.

## 2. ఆటల్లో గెలపుకన్న ఆదరించే క్రీస్తుమిన్న

**- కాకా**

ఫిలిప్పీ 3 14. "క్రీస్తు యేసునందు దేవుని వున్నత పిలుపున కలుగు బహుమానము పొందవలె నని గురి యొద్ద పరుగెత్తుచున్నాను.

బాల్యము–ప్రమాదము :

నా పేరు కాకా. బ్రెజిల్ పట్టణంలో ఫుట్‌బాల్ ఆటగాడిగా ప్రముఖ స్థానములో విజేతగా విజయవంత జీవితాన్ని గడిపేస్తున్నాను. నేను ఈ స్థితిలో నుండుటకు కారణము నేను నమ్మిన నా క్రీస్తు ఆయన సంపూర్ణ చిత్తములో ప్రతి అడుగువేస్తూ నడుస్తున్నాను. నా జీవితంలో ఎన్నో ఆటలపోటీలలో పాల్గొన్నాను. చాలా గెలిచాను. కొన్ని ఓడిపోయాను. కానీ వీటన్నింటిలో దేవుని నా జీవితము పట్ల ప్రత్యేక ప్రణాళిక ఉందని నేనెరుగుదును. ఆప్రభుని సన్నిధి ప్రసన్నత నాలో నిర్మలమైన శాంతిని, ఆనందాన్ని నిలిపి నా ఒత్తుడులన్నీ మాయం చేయగలవు.

నా బాల్యము చాల వింతగా గడిచింది. బ్రిబిల్‌లో ఒక దూరప్రాంతం నుండి ప్రత్యేక ప్రాంతమగు సాయోపాలో (Sao Paulo) మా కుటుంబముతో స్థిరపడ్డాము. అదే ప్రాంతం నేను ఫుట్‌బాల్ ఆట (Socler) ఆడుటకు ఆరంభించాను. నాకాఆట చాలా ఇష్టము. 2000వ సంవత్సరంలో జీనియర్స్ జట్టులో ఈ ఆటకై ఎన్నిక చేయబడ్డాను. అనుకోని రీతిగా నాకు పసుపు కార్డు ఇచ్చారు. నేను ఆట నుండి తొలగించబడ్డాను. ఆట ఆడుట లేనందున మాతాతగారింటికి వెళ్ళాను. నా సోదరుడు, తల్లి దండ్రులు, నేను అంతాకలిసి సరదాగా పార్కులో నున్న పాండ్‌లో ఈతకై వెళ్ళాము.



స్విమ్మింగు సమయంలో ప్రమాదవశాత్తూ నా తల పాండ్ అడుగు భాగము రాతిని తగిలి గాయమైంది. రక్తం కారసాగింది. నాకేమి జరిగిందే అర్ధం కాలేదు తలంతా తీవ్రమైన భారం నొప్పి కల్గింది. నా సోదరుడు గమనించి "అరె, తమ్ముడు, నీకేమి జరిగింది?" అని పరిస్థితి గమనించి ప్రధమ చికిత్సాలయానికి నన్ను తరలించాడు. ఎక్స్‌రే తీసారు. ఏమీ స్పష్టంగా లోపము కన్పించలేదు. తలపై కుట్లువేసి రక్తస్రావాన్ని ఆపారు. ఆతర్వాత సోమవారము నా ఆట ప్రాక్టీసు చేయాలని నా గాయపడిన మెడతోనే వెళ్ళాను. నాకోచ్ నన్ను చూచాడు. నాకు ఆటకు తర్ఫీదునిచ్చే కోచ్ ముందు నాకు చాలా నొప్పిగా వుందని తెల్పాను. అది సహించ తనంత ఉధృతంగా మారింది. ఆయన వెంటనే పెద్ద డాక్టరు వద్ద వైద్యానికి తీసికొనివెళ్ళగా అక్కడి నా మెడక్రింద వెన్నెముక విరిగినట్లు గమనించి మరెన్నో క్రొత్త పరిక్షలు చేయసాగారు. డాక్టరుతో సహా తోటి ఆటగాళ్ళంతా ఆశ్చర్యపడ్డారు. నా జీవితమంతా పడక పరమయ్యే దుస్తితి తప్పిందని ఆనంద పడ్డాను. ప్రమాదం నుండి దేవుడే అద్భుతంగా రక్షించి తిరిగి నడుస్తూ ఆడే యోగ్యత కల్గిందని దేవుని మనస్సారా స్తుతించి కృతజ్ఞత తెల్పాను. నన్ను కాపాడు దేవుడు కునకడు, నిద్రపోడనియు కనుపాపవలె కాపాడి సంరక్షించి నడిపించువాడని సాక్షమిచ్చుట. గమనించిన నా సన్నిహితులంతా నా విశ్వాసాన్ని నేను పొందినది కేవలము ప్రమాదములో రక్షణవల్ల కల్గిందనుకున్నారు. అది నిజముకాదు. నాకీ భక్తిభావాలు బాల్యం నుండి కల్గినవే నాతల్లిదండ్రులు చాలా దైవప్రీతి గలవారు. బైబిలు విలువలను పాటించేవారు. అవే మాకు బాగా నేర్పించేవారు.

నాకు ప్రమాదము జరిగింది 2000వ సంవత్సరములో డిసెంబరు నెలలో గనుక ఆ తర్వాత డిసెంబరు వరకు విశ్రాంతిలో మెడకట్టుతోనే ఉన్నాను. 2001 నుండి ఆట ప్రాక్టీసు ఆరంభించాను. 15 రోజుల ప్రాక్టీసు తర్వాత నేర్పరులైన ఆటగాళ్ళతో పాటు నన్ను ఎన్నిక చేయుట దేవుని ప్రత్యేక సంకల్పమని చాలా స్తుతించాను. నా ప్రమాదములో కాపాడి విశ్రాంతి కాలంలో నాదిన ప్రార్థనల ఫలితంగా నన్ను ఉన్నత స్థితిలో నిలబెట్టిన నా ప్రభువు గొప్పదేవుడు

**కీర్తనలు 119:71**

"నీ కట్టడాలను నేర్చుకొనుటకు శ్రమనొందుట మేలాయెను" దావీదు మాటలు

నాపట్ల నెరవేరాయి. యోబు చెప్పిన మాటను బట్టి, నాదేవుడు సజీవుడు. విమోచకుడు అగ్నిలో పుటమువేసి శుద్ధిచేయువాడు. నేడు నేను మాదేశాన్ని, దానిగౌరవం పెంపొందించుటకు ఆటలాడు జట్టులో నుండుటకు నన్ను ఎన్నికచేసిన నా ప్రభువే నన్ను ఆర్థికంగా, ఆత్మీయంగా బలపర్చుచున్నారు. అనుక్షణం దేవుని చిత్తము ఆధారముగా జీవించుట నేర్పించుచున్నారు. అదే నిజమైన విజయమని గ్రహించాను.

నా తల్లిదండ్రులు నాకిచ్చిన విశ్వాసము, దైవభక్తి అనే పునాదిపై నా జీవితాన్ని కట్టుకొనుచున్నాను. మారుమనస్సు అనే ప్రత్యేక అనుభవంగా నేను స్పష్టంగా చెప్పలేనుగానీ, తల్లిదండ్రులు, దైవబోధకులు, సండేస్కూలు ఉపాధ్యాయాలు నేర్పిన పాఠాలు నా హృదయంలో భద్రంగా ఉంచుకున్నాను. నాకు నేనుగా క్రీస్తుతో బాల్యంతోనే వ్యక్తిగత అనుబంధాలు ఏర్పరచుకొని నా ఇష్టతతో 12వ ఏట బాప్తిస్మము ముంచుట ద్వారా తీసికొని క్రీస్తు సహవాసంలో భాగమయ్యాను. ఆరక్షణానుభవముమే నాకాధారంగా ఆనాటి నుండి నేటివరకు సంతోషం ఉప్పొంగే రీతిగా క్రీస్తు ప్రేమలో సాగిపోవుచున్నానని సాక్షమివ్వగలను హానోకు నడచినట్లు నేను ఆయనతో నడచి పరలోకం చేరగలను. అదే నా నిరీక్షణ నా ప్రస్తుత అంతస్తు, ఆస్తి సమస్తము దేవుని దానమే అనిర్వచితమైన శాంతి ఆనందం కేవలము క్రీస్తుతోనే పొందగలము.

నీవెల్లపుడు ప్రశాంతంగా సంతోషంగా ఉంటావు. నీ జీవిత రహస్యమేమని అనేకులు నన్ను ప్రశ్నించగా సందేశాలు అని ధైర్యంగా చెప్పగా అంతేకాదు మనము షాపులో ఒక యంత్రము, పరికరాన్ని కొన్నపుడు వారొక పుస్తకాన్నిస్తారు. () ఆపుస్తకంలో వివిధ భాగాలన్నీ ఒక్కొక్క స్థాయిలో అమర్చు పద్ధతి వివరంగా బోధిస్తారు. మనము క్రీస్తు స్వారూప్యములోనకి రావాలంటే ఈ మెళకువలన్నీ అవలంబించాలి. పాలు జీవితములో గురిచూచి జీవించాలి, ఇక జీవించునది నేను కాదు. లోకానికి మరణించి క్రీస్తులోనే జీవించాలన్నది జీవిత సత్యము. అప్పుడే విజేతలముగా నిలుస్తాము. నేనెన్నడూ వెనుదిరిగి చూడాలని లేదు. ఈ విశ్వాసయాత్రలో యేసే నాగురి, యేసే నా గమ్మము, యేసే నా నాయకుడు, యేసే నా కాపరి, యేసే నాస్నేహితుడు. బైబిలులో కొందరి జీవితాలు నాకు మార్గదర్శకంగా నిలిచాయి. దేవుని చిత్తము గ్రహించినప్పుడు చిత్తంతో జీవించినప్పుడు కల్గే లాభాలు, నష్టాలు గూర్చి దావీదు జీవితంలో విలువైన పాఠాలు



నేను నేర్చుకో గల్గాను.

దేవుని సమయం కొరకు వేచియుండుట మరొక గొప్ప నియమముగా గ్రహించాను.

2సమూయేలు 5:17–25

దావీదు గొప్పరాజు యుద్ధ సూరుడు రెండు యుద్ధాలలో సంపూర్ణ విజేతగుటకు కారణము కేవలము దేవునితో సంప్రతించి మెళుకువలన్నీ గ్రహించి పోరాడి గెలిచాడు. పద్ధతులన్నీ మార్చి వివేకం దేవుడే నేర్పాడు. కొన్నిసార్లు స్వచిత్తంతో చేసిన కార్యాలను బట్టి చాలా సష్టపడ్డాడు. శ్రమలపాలయ్యాడు.

2 సమూయేలు 3 అధ్యా : 1. దావీదు బహు భార్యత్వము

2 సమూయేలు : 2. బెత్షెబాతో చేసిన పాపము

2 సమూయేలు : 3. దావీదు సైన్యము లెక్కించుట దేవుడు చెప్పని పనులు స్వయంగాచేసాడు. సన్నిధిని శ్రద్ధగా వెదికాడు. కన్నీరుకార్చా దేవుని కృపను పొందాడు. కీర్తించాడు. ఇది విశ్వాసులకు గొప్ప పాఠముగా గ్రహించాలి. రెండవ అనుభవముగా దావీదు ఓర్పుతో తన సమయమును బట్టికాదుగానీ దేవుడు నిర్ణయించిన సమయముకై వేచి గొప్ప దీవెనకు అర్హుడయ్యాడు. చిరస్మరణీయుడయ్యాడు.

2 సమూయేలు 5:3–5 :

ప్రప్రథమంగా యూదా రాజ్యానికి రాజయ్యాడు. ఆ తర్వాత ఇశ్రాయేలు ---- రాజయ్యాడు. దావీదు రాజుకు నాటికి 30సంవత్సరముల వయ్యస్సు గలవాడు. ఆ తర్వాత 7 1/2 సంవత్సరాలు కనిపెట్టి ఆ తర్వాత 20 సంవత్సరాలు వేచియున్నాడు. దావీదు చూపిన ఓర్పును బట్టి అబ్రహాము కూడా వాగ్దానము పొందిన తర్వాత కనిపెట్టి ఆశీర్వాదము పొందుట గమనిస్తాము. దేవుని నిజ ఆశీర్వాదాలు అందుకోవాలి. లాక్కొని పొందలేము. లాక్కొనుట కాదు పసిపిల్లలు పుట్టినపుడు గుప్పిలి పెద్దయిన తర్వాత చేయి చాపగా చెయ్యి లాక్కుంటారు. అందించే ఆట వస్తువులు లాక్కుంటారు. అది మానవనైజము. పెద్దలలోకూడా పదవి, డబ్బు, ఆస్తి అంతస్తు లాక్కొనే ప్రయత్నంలో జీవితం ముగిస్తారు. క్రీస్తు నిరంతరము ఇచ్చేవాడిగానున్నారు. జీవజలాలను

ఇస్తానన్నారు. ప్రాణమిస్తానని చివరకు సిలువలో చేతులు చాచి మేకులకప్పగించారు. పెండ్లి సమయాల్లో నిర్ణయించుకున్న వరుడు లేక వధువు చేజారిపోతారన్న తొందర, భయం కల్గివుంటారు. కాని దేవుడు పేరు చెప్పి నిర్ణయించిన వివాహాలు చేసికున్న విశ్వాసులున్నారు. దేవుని సంపూర్ణ చిత్తము సమయము వేచియుండుటలో గొప్ప దీవెన దాగియుంటుంది. ఇదే విశ్వాసి గురిఅయివుండాలి.

దేవుడు తన గుప్పిలి విప్పి సమస్త జీవులకును తీర్చువాడు ఆయన సమయంలోనే చేస్తారు. ముందుగా గానీ, ఆలస్యంగా గానీ పనులు జరుగవు సమస్త సృష్టిని తన మాటచేత సృష్టించి, నియంత్రించగల సార్వభౌముడు. ప్రతి నక్షత్రాలకు పేరు పెట్టగల మేధావి. ఆయన ప్రేమ సముద్రమంత లోతైనది. ఆకాశమంత ఎతైనది విశ్వమంత విశాలమయినది.

**సామెతలు 37:5**. "నీమార్గమును యెహోవాకు అప్పగించుము నీవు ఆయనను నమ్ముకొనుము. అప్పుడు నీమార్గములను నెరవేర్చేవాడు ఆదేవుడే. ఈ వాగ్దానమును నమ్మిన రోజుల్లో మా ఆంటీ ద్వారా CNA కోర్సులో ప్రవేశముకై ధరకాస్తు పెట్టమనే అవకాశం కల్గింది. (Certified Nursing Assistant) అంకుల్‌గారి సహకారంతో తీవ్ర ప్రయత్నాలు జరిగి ప్రవేశ అవకాశం పొందాను. నా ట్రయినింగ్ కాలంలో శరీర స్థితి బైబిలు గ్రంథంలో 139వ కీర్తనలో అంశాలు నాకో అర్థమయ్యాయి. నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును, ఆశ్చర్యమును పుట్టుచున్నవి. అందుకే నీకు కృతజ్ఞత చెల్లిస్తానని దావీదు మహారాజు తెల్పాడు.

మన శరీరంలో అవయవాల పొందికను గ్రహించు కొలదీ, కృతజ్ఞతకల్గి స్తుతించాను. క్రీస్తు శిరస్సుగా సంఘమనే శరీర భావాలు ఎంత క్రమంగా అమరి మహిమ పర్చాలని క్రీస్తు ఆదేశించారో అర్థం చేసికొని ఆరాధించాను. క్లినికల్ కోర్సు సమయంలో రోగులను దర్శించాను. దుఃఖితులకు ఓదార్పుగా బాధలో వారికి ఆదరణ గా నుండు అవకాశము ప్రభువే నాకిచ్చి, నాహృదయవాంఛను తీర్చు నిర్ణయము చేసారు. ఎందరో భక్తి గల విశ్వాసుల సహకారంతో నాకు నర్సింగ్ కోర్సులో విద్యాభ్యాసం కొనసాగించు ధన్యతనిచ్చారు. అది బ్యాచిలర్స్ ఆఫ్. నర్సింగు కోర్సు గనుక విద్యావకాశాలు ఎక్కువగా ఉండుటయే కాదు గానీ రోగులమధ్య క్రీస్తు అందించిన అమూల్య సేవావకాశంగా భావించి స్తుతించుచున్నాను. నేను ప్రస్తుతం 2010వ సంవత్సరములో ఈ కోర్సు నేర్చుకొను ధన్యతను ప్రభువు ప్రసాదించారు. నా జీవితం దేవుని చేతిలో పెట్టి నిర్ణయంగా జీవిస్తున్నాను.

ముగింపు :

నా జీవితము నేడు దేవుని చేతిలో ఉంది. నేనెక్కడికైనా ఆయన చేయి విడువకుండగా వెళ్ళగలను నాకన్ని సమకూర్చగల దేవుడు నాగూర్చి చింతించే దేవుడు నాకున్నాడు.

సంఖ్య 23:10

"దేవుడు వాగ్దానమిచ్చి నెరవేర్చువాడు. దేవుడు అబద్ధమాడుటకు ఆయన మానవుడుకాదు. పశ్చాత్తాపపడుటకు ఆయన మానవ మాత్రుడు కాదు. ఆయన చెప్పచేయకుండునా ఆయన మాటఇచ్చి స్థాపించకుండునా? నా బాల్యం నుండి నేటి వరకు అద్భుతంగా అనుక్షణము నడిపించు నన్ను తన బిడ్డగా కనురెప్పలా కాపాడుచున్నారు. నన్ను ఉజ్జీవంలో సేవించి ఆరాధించు రీతిగా ధన్య జీవితాన్ని ప్రసాదించారు. ఆ ప్రేమకు నేనే సాక్షిని. క్రీస్తు వంటి హితుడింకెవరుండగలరు. తల్లిదండ్రులకన్నా, బంధుమిత్రులకన్నా, గొప్ప ఐశ్వర్యంకన్నా, పదవికన్నా ముందుగా గొప్ప దేవుడని యేసుగా నాకు క్రీస్తే తోడని ఈ సాక్షాన్ని నిర్ణయంతో మీతో పంచుకోగల కృప ప్రభునిచ్చారు. ----- క్రీస్తు అనుచరురాలిగా ఆ ప్రభు రక్షకునిగా స్వీకరించాలని నాప్రార్థన మనమంతా పరలోక వారసులమై నిత్యజీవితాన్ని అర్జుంపగా స్తుతించు ధన్యత ప్రభువిచ్చుగాక ఆమెన్.

జీవితాయాత్రలో నాదు గురి నీకు సాటి ఎవ్వరు యేసూ...

## 3. నా పరుగు క్రీస్తు కొరకే - మెబ్




**నా పరుగు కడ ముట్టించితిని విశ్వాసము కాపాడుకొంటిని. (2 తిమోతి 4 : 7)**

పరిచయము :నా బాల్యమంతా అమెరికాలో కాలిఫోర్నియాలో గడిపాను. సాంటియాగో నివాసిని. అసలు జన్మస్థానము ఆఫ్రికాలో చాలా పేద పల్లెటూరు. నా పూర్తిపేరు మెబ్ కెఫెలెజిఘీ. నా పన్నెండవ యేట నా పరుగుపందాన్ని ఆరంభించాను. ఆతర్వాత ఇరవై రెండు పూర్తి సంవత్సరాలతో న్యూయార్క్ పట్టణంలో పరుగుపందెం పోటీలలో మారతన్‌లో విజేతగా నిలిచాను. ఎన్నో సుదీర్ఘ సంవత్సరాలు నా ప్రాక్టీసులో ఎన్నో ఒడిదుడికులనెదు ర్కొన్నాను. నేను నమ్మిన నా ప్రభువు క్రీస్తు నాకు తోడుగానుండి నడిపించారని ధైర్యంగా సాక్ష్యమివ్వగలను. గతంలో ఏథెన్సులో సిల్వర్‌మెడల్ పొందాను. 2008లో బీజింగ్‌లో విజేత కావాలని చాలా శ్రమించాను. ఆ ప్రయాసలో అకస్మాత్తుగా నా కాళ్ళలో నొప్పి ఆరంభమయింది. కాలి కుడి తుంటి భాగంలో విపరీతమైన నొప్పి ఆరంభం కాగా చాలా బాధపడ్డాను. కొంచెం నిర్లక్ష్యము చేశాను. అందువల్ల చాలా ఎక్కువమంది సరిగ్గా ప్రాక్టీసు సమయంలో కాక అసలు పందెం 12 మైళ్ళు పరుగెత్తగానే ఓడిపోతానని భయపడ్డాను. రెండవ స్థానం లభిస్తుందని ఆశించాను. నాకున్న నొప్పిలో మార్పేమీ లేదు. అంతలో నా స్నేహితుడు దూసుకొని నాకు దగ్గరగా నిలిచి నన్ను పరామర్శించాడు. నాగూర్చి చాలా బాధపడినట్లు వ్యక్తం చేశాడు. “చూడు మెబ్, నీవు రాయన్ గూర్చి విన్నావా? అతను నాకు చాలా మంచి స్నేహితుడు. నాకు నా ఆటలో తర్ఫీదునిచ్చే ప్రముఖులలో ముఖ్యుడు. మేమంతా ఆటల కేంద్రానికి ప్రయాణించే బస్సు ప్రయాణంలో మా ప్రక్కనే కూర్చున్నాడు. ఆ ప్రయాణ సమయంలో అకస్మాత్తుగా తీవ్రమైన గుండెపోటు వచ్చింది. ఆస్పత్రికి తరలించే సమయంలేదు. వెంటనే అక్కడే కుప్పకూలిపోయి మరణిం చాడు. మేమంతా దుఃఖసముద్రంలో మునిగిపోయాము. ఒక్క క్షణము కాలము స్థంభించిపోయింది. నమ్మలేని నిజం. ఇది అసంభవం అంటూ గట్టిగా అరిచి ఏడ్చేశాను. ఈ వార్త నాకు చేరుట ఎంత ఘోరమైన ఘట్టం.



మా ఇద్దరి స్నేహం చాలా అపురూపమైనది. ఒకే దగ్గర ట్రయినింగు పొందాము. వేడిగానున్న వేసవికాలంలోఓ, ఆకురాలు కాలంలో, చలికాలంలో మంచుపై ఆట లు ఇవన్నీ మరపురాని మధురక్షణాలు. రాయన్, ఎంతో ఆరోగ్యంగా ధృడంగా ఉండేవాడు. వివాహం జరుగుట నాకు తెలుసు. ఎంతో జీవితం తన ముందుందని తెలుసు. రాయన్ చనిపోయాడన్న నిజం జీర్ణించుకోలేకపోతున్నాను. అవిరామంగా కన్నీరు ప్రవహించ సాగింది. నా స్నేహితుడు కాలి నొప్పితో కృంగిన నన్ను లేవనెత్తి ట ాక్సీలో ప్రవేశపెట్టి నన్ను హోటలులో పెట్టువరకు ఏడుస్తూనే వున్నాను. నా కాలినొప్పి తీవ్రమయింది. మోకాళ్ళతో ప్రాకుచూ నా గదిని చేరాను. నా ప్రాణస్నేహితుని మరణ వార్త నన్ను మరింత కృంగ దీసింది. నా భార్య ఓదార్పు నాకు చాలలేదు. నేనిక ఆట లాడే స్థితికి రాలేను. నాకున్న కాలేజీ డిప్లమో చదువు సహాయంతో ఏదో చిన్న ఉద్యోగిగా జీవించవచ్చునని నా భార్య ధైర్యం చెప్పింది. బాల్యంలో నా అతి పేదరికంలో మా నాన్న మాలో దైవభక్తిని పెంచాడు. నాకిష్టమైన కీర్తన 139. అది కంఠతాగా నేర్పించి అందు భావాల్ని మా నాన్న వివరించేవారు.

“బాబూ, నీపట్ల దేవునికి ప్రత్యేక ఉద్దేశ్యం ఉంది. మన జీవితంగూర్చి పూర్తిగా దేవునికి తెలుసు. మనము గతంలో ఆఫ్రికాలో పేదరికంలో నుండి దేవుడి ప్రేమించిన అమెరికాలో మనలను నిలబెట్టారు. నీవు పరుగుపందెంలో అమెరికా దేశానికి గర్వ కారణంగా గొప్ప మారతాన్ పందాల్లో ప్రవేశించగల ప్రత్యేక ప్రతిభగల తలాంతులనిచ్చారు. నీకు లభించిన ప్రగతి, బహుమతి ద్వారా దేవునికి నీ పట్ల ప్రత్యేక ప్రణాళిక కల్గి ఉన్నారని ఆయనకు గల నమ్మకమును తప్పుగా భావించగలమా? ఆ సృష్టికర్త సర్వాంతర్యామియైన దేవుని అపార కృప లేనిచో అమెరికా దేశము కొరకు పరుగెత్తుటకు ఆడు ఆటల పందెంలో ప్రవేశింపగల్గేవాడివేనా? నా బాల్యంలో అతి పేద దేశంలో మారుమూలనున్న ఒక చిన్న అనామక గ్రామంలో జన్మించాను. నేను పనిచేసిన ప్రాంతంలో పొలంలో చెమటలు ధారపోస్తూ మురికిలో మగ్గిపోయేవాడినేగా? దేవుడు మనల్నీ స్థలం అద్భుతంగా చేర్చారు. గతం నీకు తెలియాలి. చిన్న పూరింట్లో నివసించేవారం. నీటివసతి సరిగ్గాలేని ప్రాంతంలో అష్టకష్టాలు పడ్డాము. కరంటు లేదు. టీ.వీ., ఫోనులు అంటే అసలే తెలియదు. మనకున్న వంతా కొన్ని ఆవులు,

గాడిదలు, గొర్రెలు, మేకలు మాత్రమే. మన కుటుంబమంతా ఆరుమంది ఉండేవారము. మనలో మిగిలింది కేవలము పూర్వీకులు మిగిల్చిన భక్తితో పాటు, సజీవుడైన క్రీస్తు నేర్పిన సువార్త మాత్రమే. ఈ క్రీస్తునెన్నడూ మర్చిపోరాదు అని చెప్పాడు మా నాన్న. గతంలో స్వతంత్ర పోరాటంలో ఇతియోపియాతో పోరాడిన వ్యక్తి మాది యిరిట్రియా నాకు 5 సంవత్సరాల వయస్సు, ఆ దేశం వదిలిపోవలసి పారి పోయాను. మా పెద్దన్నయ్య మా నాన్నను ప్రశ్నించాడు. "మనము మళ్ళీ నిన్ను ఎప్పుడు చూస్తాము" అని అడిగిన ప్రశ్నకు కండ్ల నిండా నీటితో జవాబు చెప్పుటకు నోరు మూగ బోయింది. ఏడ్పు దాచుకొని ముఖం త్రిప్పుకున్నాడు. తర్వాత సుదాన్‌లో రెండు సంవత్స రాలు గడిపాడు. ఆ తర్వాత ఇటలీ చేరాడని ఉత్తరాలు బహుమతుల ద్వారా తెలిసింది. 5 సంవత్సరాలు గడిచాయి. మాకు పంపిన చొక్కాలు, స్వెటర్లు, బూట్లు, ప్యాంట్లు ఉండేవి. మా వయస్సు ఊహించి పంపిన వస్తువులుగనుక సరియైన సజులుగా తీయ నందున పెద్దవిగా ఉండేవి. మేమంతా చదువుకొని అమెరికాలో బ్రతకాలని ఆశతో చాలా శ్రమపడి డబ్బు పంపించేవాడు. ఎంతో గొప్ప ఆశయాలు గల మా నాన్న కలలు ఫలించాయి. ఆయన దీన ప్రార్థనలు దేవుడు ఆలకించాడు. మా కుటుంబమును అమెరి కాలో స్థిరపరచునాటికి నాకు 12 సంవత్సరాల వయస్సుండేది. అది 1997వ సంవత్స రము అక్టోబరు 12వ తేదీ. ఆరోజు మరువలేము. నాకు ఇటలీలోనుండగా చెల్లి పుట్టింది. అంతా కలిసి తొమ్మిదిమందిగల కుటుంబంగా మారాము. చాలా చిన్న అపార్టుమెంటులో జీవించేవారం. అమెరికా చూసేకొలదీ ఆశ్చర్యపడేవారం. అన్నీ కారులే. ఎత్తైన బిల్డింగులు అందమైన ప్రకృతి. దేవునికి ఎన్నోసార్లు నిండు కృతజ్ఞతతో మోకరించి ప్రార్థించి స్తుతి ఆరాధన చేసుకొనేవారం. ఒకసారి మా అన్నయ్యతో బంతితో ఆడుచుండగా పార్కువద్ద అనేకమంది బాలురు చేరారు. అంతా పచ్చని అందమైన మైదానం ఎందుకిలా పిచ్చి పట్టినట్లు పరుగెత్తుచున్నారో గమనిస్తే జాతీయ హైస్కూలు క్రాస్ కంట్రీ చాంపియన్ల పోటీలో తర్ఫీదుకై ప్రయత్నిస్తున్నారని గ్రహించాను. పెద్ద చెట్ల నీడలో ఆడే ఆట వింతగా తోచింది. మా నాన్న ఎప్పుడూ చెప్పే మాట లు జ్ఞాపకమొచ్చాయి. మన జీవితంలో రాణిం చాలంటే కేవలం విద్యవల్లనే సాధ్యం బాబూ అనేవాడు.



మా నాన్న రెండు, మూడు జాబులు చేసేవాడు. రాత్రివేళ కూడా శ్రమించి మా అవసరాలు తీరుస్తూ క్లాస్‌లో 'ఎ' గ్రేడ్‌తో 80% పైగా మార్కులు రావాలని మానుండి ఆశించేవాడు. నాన్న తనవలె కష్టపడకుండా బిడ్డలు సుఖపడాలని నిరంతరం ఆశతో బ్రతికాడు. ప్రతి తండ్రికూడా అదే ఆశిస్తాడు కదా! నా 7వ తరగతిలో 'ఎ' గ్రేడు లభించు టకు ఆట ఆడాలని ప్రోత్సహించిన టీచర్లు నాకు ప్రీతిపాత్రులు. మొదటి ఆటలోనే బాగా పరుగెత్తి అందర్నీ ఆశ్చర్యపర్చాను. వెంటనే కోచ్ సహాయంతో ఒలింపిక్స్‌లో ప్రప్రథమ స్థానాన్ని పొందగల ప్రతిభతో రాణించగల తర్ఫీదు పొందాను. ఆ తర్వాత గొప్ప తలాంతు దేవుడిచ్చినదని మా నాన్నగారితో పాటు టీచర్లు కూడా గుర్తించగా స్కూలు గౌరవం కాపాడే రీతిగా ఆటల్లో గొప్ప ప్రతిభ చూపించుట ప్రభువు కృప.

బాబ్ లార్సన్‌గారు నాకు మంచి కోచ్‌గా నుండి స్కాలర్‌షిప్ అందించారు. NCAA Titles అందుకున్నాను. చదువులో కూడా ప్రథముడిగా నిలిచాను. 1998లో డిప్లమో పొందాను. అమెరికాలో సిటిజన్‌గా నిలిచాను. ఇదంతా నా గతానుభవం కాగా హోట లు రూములో కాలునొప్పితో నా జీవితం గూర్చి చింతించసాగాను. దీనంగా ప్రభు శిలువ చేరి ప్రార్థించాను.

"ప్రియమైన ప్రభువా, నాకు పరుగెత్తగల వరమిచ్చినందుకు వందనాలు. నేను ఆటల్లో, చదువుల్లో రాణించాను. ఇది కొనసాగే ధన్యత ఇవ్వండి" అంటూ ప్రార్థించగా ప్రభువు దయ పొందాను. నా స్నేహితుడైన రాయన్‌తో గడిపిన మంచి జ్ఞాపకాలు, బంగారు కాంతితో పచ్చని చెట్లు దాటుచూ పరుగెత్తిన క్షణాలు, బారుల్వున పర్వత శ్రేణి, అందాలన్నీ చూస్తూ గడిపిన రోజులు, దాటిన పార్కులు, అడవి ప్రాంతాలన్నీ దేవుడి చ్చిన గొప్ప అవకాశాలు. యాకోబు పట్టుదలగా ప్రార్థించిన రీతిగా ప్రార్థనలో పెనుగు లాడాను. (మత్తయి 7 : 7) అడిగితే ఇస్తానన్న దేవుని వాగ్దానాన్ని నమ్మాను. నాలో అద్భుత స్వస్థతను చూశాను. నా తుంటి ఎముక బలపడింది. న్యూయార్క్‌లో పరుగు పందానికి సిద్ధపడ్డాను. గతంలో రాయన్ అకస్మాత్తుగా చనిపోయిన స్థలం చేరాను. అది 1982లో జరిగిన పరుగుపందెం పోటీ. అమెరికా గౌరవం కాపాడు బాధ్యతగల పౌరునిగా పరుగు ఆరంభించాను. సరిగ్గా సెంటరు పార్కు వద్ద నా ప్రత్యర్థిని దాటు వేళలో నా స్నేహితుడు రాయన్ మరణించిన స్పాటువద్ద ఒక్క క్షణం ఆగాను. సిలువ

గుర్తుంచి చిన్న ప్రార్థన చేసుకున్నాను. నా పరుగు తిరిగి ఆరంభించి గమ్యం చేరాను. అమెరికా దేశానికి గర్వకారణంగా ప్రధముడిగా నిలిచాను. మరాతన్ విజేతగా నేను పరుగెత్తుచుండగా ప్రపంచం కన్నులు తెరిచి గమనిస్తుంది. గతంలో 12 సంవత్సరాల క్రితం ఆల్‌బెర్టోకి వ్రాసిన ఉత్తరంలో అమెరికాకు గొప్ప ఘనమైన అనుభవాన్ని అందించ గలనన్నాను. దేవుడు నా ఆదేశాన్ని నెరవేర్చారు. నేటి అమెరికా పౌరుడు, గొప్ప పరుగు పందెంలో విజేతగానున్న నేను గతంలో ఆఫ్రికాలో అతి పేదవాడిగా మారుమూల గ్రామంలో అనామకునిగా జన్మించి ప్రపంచంలో మరొక మూలనున్న అమెరికాకు వలసవచ్చి ప్రతిభతో నిలుచుట మా నాన్న ప్రార్థన, నా అకుంఠిత దీక్ష వెనుక ప్రభుని దీవెనయే. గొప్ప ఆశయాలు గల భక్తిగల తల్లిదండ్రుల ప్రార్థనాప్రభావమే దీనికి పునాది. వీరిలో విశ్వాస శక్తి విద్య విలువను నేర్పిన రీతి అభినందనీయాలు. నా ఉపధ్యాయులు, సహృదయంగల స్నేహితులు, ఆప్యాయతనిచ్చిన నా ప్రియమైన భార్య వీరంతా చూపిన అసమాన స్ఫూర్తి మాటలలో వర్ణించలేను. వీటిని మించి నా రక్షకుడైన క్రీస్తుకే నా జీవితంలో ప్రధమ స్థానాన్నిస్తాను. ఒలింపిక్స్‌లో రెండుసార్లు, 3 సార్లు జాతీయ ఛాంపి యన్‌గా, USA లో Gross Country Championship, 2001, 2002, 2009 లో సాధించాను. 2004లో వేసవిలో ఒలింపిక్స్ సమయంలో భార్యను పొందాను. నాకు ముగ్గురు అమ్మాయిలు కలిగారు. దేవుని దయతో ఆశీర్వాదాలు పొంది నా జీవితాన్ని జయకరంగా కొనసాగించాలని నా నిరంతర ప్రార్థన.

ఆయన నాతో వచ్చును. ఆయన నాకాధారము. ఆయన ప్రేమ కృపలనుండి, నేను తొలగనెన్నడు, ఎత్తైన కొండలపై, చీకటైన లోయలలో పరమ గృహము చేరువరకు నా ప్రభువు నాతో వస్తారు. అతి పేదవాడినైన నన్ను ప్రేమతో వెదకి రక్షించి అతి ఉన్నత స్థలంలో శక్తితో నిలిపి గొప్ప విజేతగా నిలిపిన క్రీస్తు అందరికీ ప్రభువు.

ప్రియ చదువరీ, నిన్ను నన్ను జగత్తు పునాది ముందే ఏర్పరచుకున్నారు. జీవితం విలువైనది. చేజారనీయకూడదు. తల్లిదండ్రుల ఆశయాలు గుర్తించి వృద్ధాప్యంలో వారికి గర్వకారణంగా జీవించుట మన కర్తవ్యం. క్రీస్తులో ఏదైనా సాధించగలం. ఆత్మ న్యూనతా భావాలెన్నడూ దరికి రానీయకు. జీవితాన్ని దాని విలువలను కాపాడుకోవాలని ప్రభుని ప్రార్థిస్తున్నాను. ఆమెన్. హల్లెలూయ.



# 4. నా దేహం
# దేవుని ఆలయమని గ్రహించాను

**- దయానా**

(1 కొరింధి 3 : 16) మీరు దేవుని ఆలయమైయున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నదని మీరెరుగరా?

పరిచయం :

నా పేరు దయానా. అమెరికాలో అట్లాంటా ప్రాంతంలో నా బాల్యాన్ని గడిపాను. నా జీవితం చాలా సుఖంగా, ఆహ్లాదంగా కొనసాగింది. ఒకరోజు వంట చేస్తున్న సమయంలో చాలా బలహీన స్థితికి చేరాను. ఒక స్పూన్ కూడా ఎత్తలేని నీరసం ఆవరించింది. అకస్మాత్తుగా గట్టిగా నా పెద్దమ్మాయిని రమ్మని అరచి పిలిచాను. “అమ్మా, నీకేమయింది? ఇంకా ముసలిదానివి కాలేదు కదా! అని నిర్లక్షంగా తన పనిలో మునిగి పోయింది. నా అనారోగ్యం అకస్మాత్తుగా కలిగింది కాదు. గతంలో ఎముకలన్నీ బలహీ నంగా ఉన్నాయని డాక్టర్లు చెప్పారు. దీనికి సరియైన మందులు లేవు. భోజనంలో మార్పు లేదు. వ్యాయామం లేదు. చాలా నిర్లక్షంగా గడిపేశాను. దానివల్ల నా ఎముకలన్నీ చాలా నీరస స్థితికి చేరాయి. నేను ఉపాధ్యాయునిగా 200 మంది విద్యార్థులకు అధికారిని, ముగ్గురు పిల్లల తల్లిని. నాకు కేవలము 40 సంవత్సరాల వయస్సులో ఎముకలవ్యాధి చాలా అసాధారణ అనుభవమే. నాకొకసారి కాలి ఎముకలు విరిగాయి. డాక్టర్లు కట్లు వేసి మంచం దిగవద్దన్నారు. బాగుకొరకు చాలాకాలము పట్టింది. మరొక సారి కాలు విరుగుటవల్ల కాల్షియం లోపమున్నదని డాక్టర్లు గుర్తించారు. నా బలహీన స్థితిలో కూడా నా విద్యార్థుల తల్లిదండ్రుల సమస్యలలో మంచి సలహాలిస్తూ సమర్ధ వంతంగా జీవిస్తున్న నాకీ నీరస పరిస్థితివల్ల మానసికంగా కృంగిపోయాను. నా భర్త బిడ్డలు వంట పనులన్నీ ఇంటి పనులన్నీ చూసుకోసాగారు. నేను క్రీస్తును నమ్మిన విశ్వాసిని గనుక నా ప్రార్థనలన్నిటికీ క్రీస్తు జవాబిస్తూ ఆదరిస్తూనే వున్నారు. ఎందరో అవసరాలకు ప్రార్థిస్తూ జవాబులు పొందిన నేను నా కొరకు చేసే ప్రార్థనలకు జవాబు పొందలేని

దీనస్థితి వస్తుందా?

నా శరీరము దేవుని ఆలయమని ఎరిగియుండి నిర్లక్ష్యము చేసినందుకై పశ్చాత్తాపంతో కన్నీటితో క్షమాపణ వేడుకున్నాను. ప్రభువు కృపతో నాకు అనుదిన ద్యానంతో వాక్యము ద్వారా జవాబిచ్చారు.

(నిర్గ 8 : 26) మీ దేవుడైన యెహోవా వాక్కును శ్రద్ధగా విని ఆయన దృష్టికి న్యాయమైనది చేసి ఆయన ఆజ్ఞలకు విధేయులై ఆయన కట్టడాలన్నిటిని అనుసరించి నడిచినయెడల ఐగుప్తీయులకు కలుగజేసిన రోగములో ఏదియు రానీయను. నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే

ఎంత గొప్పవాగ్ధానము! క్రీస్తే స్వయంగా నాతో సూటిగా మాట్లాడారని నమ్మాను. నాలో క్రొత్త ఉత్సాహం కలిగింది. దేవుని ఆత్మ నాలో నివసిస్తుందని గ్రహించాను. పాపం నాకు అంటరాని రీతిగా జీవించదలిచాను. నిండు యవ్వనంలో శక్తితో లేచి పనులు చేసుకోగల్గుచూ కుటుంబ ప్రార్ధనలపట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాను. మా పాటలు అర్థవంతమై ఆదరణ కల్గిస్తున్నాయి.

ఓ ప్రార్థనా, సుప్రార్థనా, నీ ప్రభావంబన్ మరతునా? ప్రార్ధన పరిస్థితులను మార్చ గలదు. నా రచనాభ్యాసాన్ని కొనసాగించాను. క్రీస్తు మెల్లని స్వరాన్ని రోజూ వింటున్నాను. దినదినంబా యేసుకు దగ్గరగా చేరుతా అనుక్షణంబు యేసునే నా మదిలో కోరుకుం టాను అని పాడుకుంటున్నాను. వ్యాయామం చేస్తూ తాజా కూరగాయలు తింటూ నన్ను నేను సంపూర్ణంగా దేవుని చిత్తముకు సమర్పించుకుంటున్నాను. ప్రియ చదువరీ, నా జీవిత సందేశమిదే – ఆయన ఆలయమైన దేహంలో దురభ్యాసములైన సిగరెట్లు, త్రాగుడు, అతిగా భుజించు అలవాట్లు, అజాగ్రత్తగా మలిన పదార్థాలు భుజించు అలవాట్లకు దూరంగా ఉండాలి. మంచి తలంపులను కల్గి దేవుని ప్రేమిస్తూ సృష్టినిబట్టి దేవుని స్తుతిస్తూ మనష్యులను ప్రేమిస్తూ అందరిలో సద్భావం కల్గి, నీకిచ్చిన నీ కుటుంబాన్ని బంధువులతో సత్సంబంధాలతో గౌరవిస్తూ జీవించు. నీ తలాంతులు, సమయము, సంపద దేవునికొరకై వాడు. ఏది నీ సమర్పణ. నీ హృదయము దేవునికిచ్చావా? నన్ను బలపరచ్చువానియందే సమస్తము చేయగలనని చెప్పు ధన్యతకై ప్రార్థిస్తున్నాను. ఆమెన్..



# 5. మందుల మనిషి, మంచి సేవ

**- డాక్టరు విలియమ్**



తమ దేవుని ఎరుగువారు బలము కల్గి శక్తితో గొప్ప కార్యాలు తలపెడతారు. నా బాల్యమంతా మంచి భక్తిగల తల్లిదండ్రుల పెంపకములో క్రైస్తవ విలువలు కలిగి క్రైస్తవ సహవాసము గల అనుభవాలతో గణనీయమైన వైద్యసేవలు చేసేవాడిని. ఎందరికో ఆత్మీయంగా, శారీరకంగా నెమ్మది ప్రసాదించేవాడిని. నా భార్య నేన్సీ కూడా మంచి విశ్వాసి. మంచి సహకారాన్నందించేది. ఆమె స్వస్థలము అమెరికాలో ఫ్లోరిడా. నిజ క్రైస్తవులముగా వాక్యము ప్రార్థన కన్నీరు పరిశుద్ధాత్మ సహవాసంతో మంచి జీవితం జీవించి పదవీ విరమణ తర్వాత ఏ రీతిగా క్రీస్తును సేవించాలో ప్రార్థించేవారం. నా సేవలు చర్మవైద్య నిపుణునిగా 40 సంవత్సరాలు కొనసాగించాను. చాలా తృప్తిగా జీవించాను. నా భార్యతో ప్రతి విషయాన్నీ ఆప్యాయంగా సంప్రదించేవాడిని. రిటైర్ అయ్యాక ఏం చెయ్యాలి, గల్ఫ్ ఆట ఆడాలి, ఎక్కువ నిద్ర పోవాలి, విరామంగా గడపాలి. విహార యాత్రలకు దూరంగా ప్రయాణించాలి అనే ఆలోచనలకు వ్యతిరేకంగా, రోగుల సేవలో నిమగ్నం కావాలి, పేదలను ఆదరించాలి అని ఆలోచించేవాడిని. నాకు తెలిసిన వ్యక్తులు హోటల్లో దేక్షాలు కడిగేవారు. చేతులు పుండ్లయ్యేలా పనిచేసేవారు. జీతము చాలేది కాదు. అతిగా శ్రమించుటచేత అలసట ఉండేది. వైద్య సదుపాయాలు లేనివారిగా బాధపడేవారు. అట్టివారికి నేను నా భార్య ఆలంబనగానుంటూ ఆదరించేవారము. చాలామంది రోడ్డు ఊడ్చేవారు, ఇళ్ళలో పాచి పనిచేసేవారు. జీతం తక్కువగానున్న వారంతా వైద్య సహాయం కోరగానే అందించేవారము. వైద్యులుగా దేవుడు ఆయన పరిచర్యకై ఎన్నుకున్నారని నా నమ్మకం.

నేను, నా భార్య మా వృద్ధాప్యంలో చేయు సేవకై ఎవరి సహాయకులు కావాలో, ఏ వస్తువులు కావాలో లిస్టు వ్రాసుకున్నాము. వాలంటీర్లు కావాలి, రోగులను ఎంతో ఆదరంగా చూడాలి. కొంత ఖర్చుపెట్టి వైద్యం చేయాలి. ఉచితంగా మందులివ్వాలి. ఈ ప్రత్యేక క్లినిక్ రోజూ సాయంత్ర సమయాలు, శనివారాలు నిర్ణయించితే, రోజువారీ కూలి పనులు చేసేవారికి సహాయపడవచ్చునని భావించాము. ఒక గంట పని చేస్తే వచ్చు ఆదాయము డాక్టరు ఫీజుగా చెల్లిస్తే చాలునని నిర్ణయించాము. మేము వ్రాసిన పేపరుపై ఇద్దరము చేతులుంచి దీనంగా ప్రార్థించాము. ఇది ప్రభువు అందించిన తలంపు గనుక, దీవెనకరంగా మార్చుమని ప్రార్థించాము. ప్రతి దినం క్షణం దైవశక్తిని ఆశ్రయించాము. మా ప్రార్థనలన్నీ ఫలించాయి. ఈ కలలన్నీ నెరవేరాలంటే ఎంతో కృషి కావాలి. అతి సన్నిహితులైన స్నేహితులను 14 మందిని సమకూర్చాము. డాక్టర్లు, నర్సులు, సోషల్ పనివారు మరికొందరు వాలంటీర్లు నాతో సహకరించుటకు ముందుకు వచ్చారు. వారందరికీ అల్పాహారాన్నందించాము. కొన్ని విరాళాలు, ప్రేమ కానుకలు అత్యవసరము. వీటితోపాటు ఉచితసేవ చేయు వాలంటీర్లు కావాలి. ఎంతో ఆదర్శంగా బీదలకు సేవ చేయుట దేవునికి సంతోషాన్ని కల్గించుచున్నాము. నెహెమ్యా వలె మంచి పనికి కట్టుదము రండని ప్రోత్సహించుకొనుట అవసరం. పనులన్నీ ఎలా చేయాలో నిర్ణయించుకున్నాము. పై అధికారుల సమ్మతి న్యాయబద్ధంగా కాగిత రూపంలో పేర్లు నమోదు చేసికున్నారు. ఫార్మసీ పనిచేసిన వాలంటీర్లు మందులు పంపిణీ కొరకు ప్రముఖులతో సంప్రదించుట డొనేషన్లు అర్థించుట మొదలగు పనులన్నీ టెకీ ప్రణాళికలనేర్పరచాము.

నాలో క్రీస్తు మనస్సునిచ్చి క్రొత్త ప్రేరణతో పట్టుదలతో ఇచ్చిన తపనను బట్టి ఎందరో మంచి పనికై ముందుకొచ్చారు. ఒక వపాతబడిన షాపింగు సెంటరును క్రొత్త క్లినిక్కై ఎన్నుకున్నారు. కొందరు డాక్టర్లు వారి అధికారుల సహకారంతో సేవ చేయదలిచారు. స్వల్పంగా అద్దెతో ఆ బిల్డింగు క్లినిక్కై ఉపయోగించుట జరిగింది. ప్రతి పనిలో ప్రార్థనతో ఆరంభించసాగాము.

ఆ క్రొత్త క్లినిక్ ఆవరణమంతా చెత్తతో నిండి ఉంది. గోడలన్నీ రంధ్రాలే. చాలా శ్రమతో సరిచేయు అవసరత ఏర్పడింది. నమిలేదానికన్నా మ్రింగవలసినదే ఎక్కువగా ఉంది. శక్తికి మించిన పనులున్నాయి. మాతోపాటు వాలంటీర్లు అందరికంటే ఇమ్మాను యేలుగా ప్రభువే తోడున్నారు. చీపుర్లు, చెత్త తీయు క్యానులతో సంసిద్ధమయ్యాము. ప్రాంతీయ పత్రికలో ప్రకటన వేశాము "కావలెను" కొందరు డాక్టర్లు, నర్సులు, సోషల్ పనివారు స్వచ్ఛంద సేవలకై కావాలని అడ్రస్ ఇస్తూ. ప్రకటన చూసి కొందరు ముందుకు వచ్చారు. ఆ పాత క్లినిక్ స్థలం నీచువాసనతోనుండగా అకస్మాత్తుగా ఒక వ్యక్తి తలుపు తట్టి ప్రవేశించారు. ప్రకటన చూచి వచ్చానండీ అంటూ సూటు బూటుతో ప్రవేశించారు.



"నేనొక డాక్టరును, డాక్టర్ బిల్ అనికూడా అంటారు". వెంటనే కోటు ప్రక్కన పెట్టారు. చీపురు పట్టారు. ఒక మూలనుండి శుభ్రం చేయుటనారంభించారు. ప్రతి ఒక్కరూ శుభ్రము చేయుటనారంభించగా, ఒకరు మంచి పాట ఆరంభించారు.

కలిసి పనిచేద్దాం, క్రీస్తును కీర్తిద్దాం, పేదల సేవయే దేవుని సేవ, శ్రమలో ఆనంద ముంది అనే భావంతో గొంతెత్తి తీయగా పాడుతూ ఆడుతూ పాడుతూ పనిచేయగా అలసట మరిచారు. అది 1999 ఏప్రిల్ నెలలో అమెరికా ఫ్లోరిడాలో 9 మంది వాలంటీర్లు, ముగ్గురు డాక్టర్లు, ముగ్గురు నర్సులు, ముగ్గురు ఆఫీసు పనివారితో క్లినిక్ ఆరంభమయింది. నా పేరున పేదవారికి చేస్తే దేవునికే చేసినట్లు చేయగల్గాము. వాక్యం నెరవేరింది.

(మత్తయి 25 : 44) ప్రభువా నీవు ఆకలిగొనియుండుటయైనను దప్పిగొనియుం డుటయైనను, పరదేశినైయుండుటయైనను, దిగంబరినైయుండుటయైనను రోగినై యుండుటయైనను, చెరసాలలోనుండుటయైనను చూచి నీకు ఉపచారము చేయక పోతిమనగా అల్పులలో వీరికి చేసినట్లే నాకు చేసినట్లుగా నిత్య జీవమునకు పోదురన్నారు.

మొదటి రోజునే 8మంది రోగులు వచ్చారు. ఒకరికి కాళ్ళకు తొడుగులు కావలసి వచ్చాయి. నేనే అందించాను. ఎగిరి గంతులు వేసి ధన్యవాదాలు తెలిపాడు. ఆ రోగి కళ్ళలో కృతజ్ఞతతో కూడిన ఆనందం చూశాక నన్ను డాక్టరుగా నిలిపి ఇంతటి గొప్ప ఆనందం ఇచ్చినందుకు దేవుని స్తుతించాను. నేడు ఎందరో వాలంటీర్లతో స్వచ్ఛంద సేవలందు ధన్యత ఎందరో పేదలు పొందగల్గుట ప్రభువు కృప. 10 సంవత్సరాల

వ్యవధిలో 40 వేలమంది పేదలకు వైద్యం చేయగలిగాము. 20 మిలియన్ల డాలర్లు డొనేషన్లు అందాయి. క్రొత్త వసతులేర్పడ్డాయి. ఇవన్నీ నేను నా భార్య ప్రభువు పేర ఆరంభించిన సేవాధారమే. డాక్టర్ బిల్ గారు చీపురుపెట్టిన ధన్యత ఈ క్లినిక్ శాఖోపశాఖలై వృద్ధియై అనేక పేదలకు చేయూతనిచ్చుట, ఆర్థికంగా మానసికంగా సహాయసహకారాలందుటను బట్టి దేవుని స్తుతిస్తున్నాను. ఎందరో వృద్ధాప్యంలో వ్యర్థంగా తిని త్రాగుతూ, గాసిప్‌తో, నిరాశతో, న్యూనతా భావాలతో ఒంటరిగా గడిపేస్తున్నారు. ప్రభువు నాకు నా భార్యకిచ్చిన స్ఫూర్తి వృద్ధులకు రావలనే నా సాక్ష్యాన్ని మీకు పంచుకుంటున్నాను. ప్రభువు ఆయన పనికి పూనుకున్నవారికి ప్రోత్సాహాన్నిస్తూ చాలా నమ్మకమైన మంచి దాసుడా అనే ప్రశంస లిచ్చు ఆనందాన్నిస్తారు. అట్టి ధన్యత ప్రతి చదువరీ పొందాలనేది నా ఆకాంక్ష.

దుష్ట సాంగత్యము మంచి నడవడిని చెడుపుతుందని తెలుసుకోలేక మూగ వారై, చెవిటివారై మందమతులైన యువకులు తల్లిదండ్రుల ఆశయాలను గౌరవించి చేయూతనియ్యాలని నా విజ్ఞప్తి. కోతెంతో విస్తారం. కోయుటకు నీవు నేను లేవాలి, రావాలి. అదే నా దీన ప్రార్థన. ఆమెన్.. హల్లెలూయ.



## 6. మరణించేవారి మధ్య చేయు సేవ మహత్తరమైన దైవకృపయే

**- ట్రూడీ హారీస్**



(లూకా 10 : 27) "నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించవలెను"

నేను వృత్తిపరంగా ఒక నర్సును. నా పేరు ట్రూడీ. నా నివాసము ఫ్లోరిడా. నేను క్రీస్తును వెంబడించే విశ్వాసిని. అమెరికాలో ఆస్పత్రులలో మరణించుటకు సిద్ధమయిన రోగులను ప్రత్యేకించరి హాస్‌పీస్ అనే ప్రత్యేక ఆస్పత్రిలో నుంచుట పరిపాటి. అందులో పనిచేయుటకు ప్రత్యేక తర్ఫీదు పొందిన నర్సులలో నేను ఒకరిగానున్నాను. ఎందరో మరణించే సమయాల్లో వారి మనోభావాలు, దర్శనాలు, భావాలు గమనించి చేయూత నిచ్చుటలో ప్రత్యేక ఆనందం, తృప్తి పొందుతాను. నాకుకూడా జీతం కోసం పనిచేసే అనుభవంకన్నా, ఆత్మసంతృప్తి అధికంగా లభించేది ఈ ప్రాంతమేనని నా నమ్మకం. నేను పరిచర్య చేస్తున్న రోగులలో ఒకామె పేరు లెనోరా. ఆమె వయస్సు 54 సంవత్సరాలు. స్వస్థతకు నోచుకోని కేన్సర్ వ్యాధి కల్గింది. ఆమె పరుపు ప్రక్క అందమైన పూలు సువాసన వెదజల్లుట ఆహ్లాదాన్నిస్తుంది. నేను ఆమెతో ఒంటరిగానున్నప్పుడు "నర్సుగారూ, ఒక పెద్ద దేవదూత నా ప్రక్కనే నిలిచింది. ఇదిగో, ఇక్కడే ఉంది. నవ్వుతూ చూస్తుంది. నీకు కన్పిం-చిందా? అని ప్రశ్నించింది. నాకు జవాబు లేదు. నాకయితే ఎన్ని రోజులు బ్రతుకుతారు? ఏ చికిత్స చేయాలో తెలుసుగానీ నిత్యత్వముగూర్చిన ఆలోచన, దూతల ఉనికి గూర్చి నాకాలోచన లేదు. మరణముంటుంది, నిత్యత్వంలో దేవదూతల సాన్నిధ్యంలో నుంటామనే నిత్య సత్యం నెమ్మదిగా నాకు అర్థం కాసాగింది. వెంటనే "నిజమె లెనోరా, నేను దూతను చూశాను అని జవాబిచ్చాను. నా ఉద్యోగము 1950వ సంవత్సరంలో ఆరంభించాను. ఆ రోజుల్లో ప్రత్యేక ఆస్పత్రులు చనిపోవువారికై లేవు. నా పనిలో అభాగ్యులు ఆదరణ పొందాలనే ఆశయం ఉండేది.

నా ఉద్యోగం గూర్చి తెలిసినవారి ప్రశ్న ఒక్కటే, నీకు చిరాగ్గా, భయంగా ఉండదా? నా జవాబు ఒక్కటే, నాకెలాంటి నిరాశ లేదు. రాదు. నా అనుభవం నాకెన్నో విలువైన

పాఠాలు నేర్పిస్తుంది. క్రీస్తు కోరిన సేవ ఇదే అంటాను. దేవుని సన్నిధి నాతో వుంటుంది. నా పరిచర్య పరమానందాన్నిస్తుంది. మరణంపట్ల భయం పోయింది. మనలను రక్షించిన క్రీస్తు అమృత హస్తాలలో ఒదిగిపోవుటకు రాజమార్గమే పరలోక యాత్ర. గతంలో నా పరిచర్యకు పిలుపుకు కొంత అనుభవం దాగివుంది.

నా పరిచర్య పిలుపు :- నేను ఒక ప్రముఖ డాక్టరు దగ్గర పనిచేసేదాన్ని. ఆరోజుల్లో వివాహమయింది. సంతానం కలిగేవరకూ అక్కడే పనిచేశాను. తర్వాత విరామము తీసుకున్నాను. మా మామగార్ని తాతయ్య అని పిలిచేవారము. ఒకరోజు నన్ను ఆప్యాయంగా పలుకరించారు. ఆయనకు అనుకోని రీతిగా పేంక్రియాస్ కేన్సర్ వ్యాధి సోకింది. వారి బాధలో నన్ను పరిచయం చేయమని కోరారు. దగ్గరలోనున్న హాస్పీస్ ఆస్పత్రిలో చేర్చగా అక్కడున్న నర్సులు డోరియన్, బ్రెన్నర్ ప్రేమతో నన్ను ఆహ్వానించారు. వారంతా చాలా అంకిత భావంతో బాధ్యతతో పనిచేసే నర్సులు. వారి భక్తి జీవితం నాకు నచ్చింది. నా ప్రేమ గల సేవలందుకొని మా తాతయ్య తృప్తిగా మరణించారు. నా పరిచర్యలో గల ఆత్మీయత, దీక్ష, బాధ్యతను గుర్తించిన అధికారులంతా "అమ్మా, నీవు మరణావస్థలోనున్నవారికి చేరువై నీ తలాంతులతో మంచి సేవలు చేసే, ఆదరించే నేర్పు ప్రభువు నీకిచ్చారు. నిన్ను మేమంతా గమనించాము. నీవు మాతోనే ఉండు అన్నారు. ఆరోజుల్లో మా నాన్నగార్కి, మా ఇంటి ప్రక్క మేరీగార్కి వృద్ధాప్యంలో నేనే పరిచర్య చేశాను. ఇంతలో నా పిల్లలు పెద్దవారయ్యారు. నా భర్తకు మంచి ఉద్యోగ ముంది. నేను నా పరిచర్యలో కొనసాగాను. ఇది దేవుడిచ్చిన నా పని, నమ్మకంగా చేసుకోగల్గుతున్నాను. నా పరిచర్య కాలములో ఫ్రాంక్ అనే రోగి ఊపిరితిత్తుల వ్యాధిలో నుండగా, నన్ను పిలిచి "అమ్మా, చూడు, జాన్ అనే వ్యక్తి నా దగ్గర నిలబడ్డాడు. ఇక్కడే కుర్చీలో వున్నాడు జాన్. ఆ వృద్ధుని కుమారుడు. వియత్నాం యుద్ధంలో చనిపోయాడు. అయితే మీ అబ్బాయి ఎలా వుంటాడండీ? అన్నాను. మిలటరీ యూనిఫాంలో ఉంటాడు. ఎంతో అందంగా, ఠీవిగా ఉంటాడు. ఆ తర్వాత ఎంతో ప్రశాంతంగా చనిపోయాడు. ఎందరో ప్రార్థనలు ఫలితంగా మరణ సమయంలో వృద్ధులు యువకుల మరణాలు ప్రశాంతత చేరుట గమనిచేదాన్ని.

మరొక రోగి ఫిలిప్ తన కుమారుడు ….. తెలిపాడు. ఫిలిప్ తన అంతిమ దినాల్లో తనలో తాను మాట్లాడుకునేవాడు. "బాబూ, నిన్ను పూర్తిగా క్షమించేశానురా" అన్నాడు. ఆతర్వాత మరణించాడు. నాకెందుకో వాళ్ళ అబ్బాయి అడ్రసు తెలుసుకొని వెళ్ళాను. వాళ్ళ నాన్న మరణించాడనియు, అతని నేరాన్ని క్షమించాడని తెలిపాను. కన్నీటితో ఆనందించాడు. ఇతరులను క్షమించుట ద్వారా వారి కళ్ళల్లో మెదిలే చిరుకాంతి నాకెంతో ఆహ్లాదాన్నిచ్చేది. మరణఛాయల్లో ఆఖరి ఘడియల్లో దేవునికొరకైన తపనను చూసేదాన్ని. వారంతా నా ఆప్యాయత గుర్తించి నాకోసం ప్రార్థించేవారు. నా విశ్వాసాన్ని గూర్చి ప్రశ్నించేవారు. నేను దేవుని స్తుతించేదాన్ని. రాబిన్ అనే వ్యక్తి నాతో మాట్లాడుతూ మరణించే సమయంలో దేవుని ప్రేమ అంటే ఇదేనా? చాలా బాగుంది అన్నాడు. ఆశ్చర్య పడ్డాను. అతని వయస్సు కేవలము 34 సంవత్సరాలు. బంధువులంతా చుట్టూ చేరి దుఃఖంలో ఉన్నారు. క్రీస్తు పట్ల నిరీక్షణను గ్రహించాను. వీరందరి ప్రేమను గమనిస్తూ వీరి ప్రేమ క్రీస్తు ప్రేమ ప్రతిబింబమే అన్నాడు. నా కొరకు శాశ్వత ప్రేమ నాకు వేచియుంది. అతని ఆత్మీయ నేత్రాలు వెలిగాయి. నాకీ అనుభవాలన్నీ కనువిప్పు కల్గించాయి. మా తాతగారు నాకు మొదటిగా ఆరోజు మొదటి రోగిగా పరిచయమయ్యారు. ఆయన మరణ సమయంలో నన్ను పిలిచి, చూడమ్మా, కిటికి గుండా చూస్తే ఆప్రాంతంలో నీకేమి కన్పిస్తుంది? ఎవరో నిలబడి చూస్తున్నారు గమనించావా? చెట్టుంది ప్రక్క సరస్సుంది. "నేనీ సంగతి మా బాబుతో చెప్పగా "అమ్మా, ఆయన తప్పక యేసు అయివుంటారు. యేసు కన్పించారని చెప్పు"అన్నాడు. నిజంగానే క్రీస్తు ఆహ్వానించియుండవచ్చు అనుకున్నాను. అదేమాట నేను తాతయ్యతో తెలిపాను. నా జవాబుకు చాలా ఆనందించారు. నా మనమరాలివి, బాగా గుర్తించావు అన్నారు. ఆ తర్వాత ప్రశాంతంగా ప్రభుని చేరారు. నేను నిజంగానే క్రీస్తును కిటికీగుండా చేసే ధన్యత పొందాను. మనము జీవించేది పరలోకాన్ని చేరుటకేనని ప్రతి వ్యక్తి నమ్మాలి. నా ఉద్యోగము ద్వారా దేవుని తెలుసుకోగలిగాను. అట్టి భాగ్యం అందరూ పొందాలని నా ప్రార్థన.

ప్రభు యేసు రాజునే చూచిన చాలు, మహిలో ఆయనతో నుండిన చాలు, నిత్యమైన మోక్ష గృహమునందు చేరి భక్తుల గుంపులో హర్షించిన చాలు, ఆమెన్.

# 7. క్రీస్తుని మెల్లని స్వరం మరణం నుండి తప్పించింది

**- పాట్రిక్ బృందం, అమెరికా**

ఒకని మరణము తప్పించుట యెహోవా వశం. కీర్తనలు 20 : 1

"ఆపత్కాలమందు యెహోవా నీకుత్తరమిచ్చును గాక. యాకోబు దేవుని నామము నిన్ను ఉద్ధరించునుగాక"

నా పేరు పాట్రిక్. అది ఆగస్టు నెల. అమెరికాలో నివసిస్తూ విద్యాభ్యాసం చేయు కాలంలో వేసవి సెలవుల్లో ఆస్పత్రిలో వాలంటీర్లుగా సేవలందించే విశ్వాసిగా నున్నాను. అమెరికా విద్యార్థులకు ఈ పనులన్నీ అలవాటే. నా స్నేహితులు ఐదుమందిగల టీమ్‌గా క్రొత్త ప్రాంతాలు సందర్శించాలనే కోరికతో బయలు దేరాము. కీత్ మిల్లర్, విన్టన్, రే, కార్టరు అంతా కలిసి సాహస యాత్ర చేసే సమయంలో ఉత్తర అలబామాకు 70 మైళ్ళ దూరంలో నిర్మానుష్యమైన స్థలంలో దారి సరిలేని స్థలాల్లో సెల్‌ఫోన్ అందని ప్రాంతానికి అంతా చేరాము. మాలో కొందరికి ఈ ప్రాంతం భయానకంగా భావించినా, నాకు మాత్రం ఆహ్లాదకరంగా ఉండేది. ఎందుకనగా నేను విశ్వాసిగా నుండగా నా బృందంతో తరచూ పాడే పాట ఆ ప్రాంతంలో పాడాలని పించేది.

"నిను నామ కీర్తన పాడని నాలుక నా కెందుకయ్యా, దేవా, నీ మహిమను స్తుతించని అధరాలు నాకెందుకయ్యా, ఈ జీవితమెందుకు? నిన్ను స్తుతించుటకే నా ప్రాణనాథా! వేకువ రామున ఆకాశ పక్షులతో ఆనందంగా సాగెదను. చల్లని గాలిలో తెల్లని మంచుతో ఆహ్లాదంగా నేను గీతాలు పాడుతా తీయగా చల్లగా హాయిగా స్తుతిస్తాను. ఆ దట్టమైన అడవి ప్రాంతంలో జలపాతాలు, పచ్చని అందాలు, పక్షుల కిలకిలరావాలు ఇవన్నీ బిజీ జీవితాలకు ప్రాశాంతతనిస్తాయని నాకిష్టము. మేమంతా డేరాలు నిర్మించాము. చక్కని చలిమంటల్ని వేసుకున్నాము. వేడి చేసుకున్న పానీయాలు సేవిస్తూ పాటలు పాడుతూ గడుపుట ఆ సంవత్సరానికున్న తీయని మధుర క్షణాలని భావించాము. మేమంతా బాల్యంనుండి భక్తిగల వాతావరణంలోనే పెరిగాము. సండే స్కూల్లో నేర్చుకున్న కంఠత వాక్యాలు, కుటుంబ ప్రార్థనా ధ్యానాలు కథలు ఇవన్నీ మననం చేసుకునేవారం.



"ఊరకుండి నా రక్షణను చూడండి"

ఆపత్కాలంలో మొరపెట్టండి. ఉత్తరమిస్తాను. దుష్టుల ఆలోచన చొప్పున నడువక దివారాత్రం వాక్యాన్ని ధ్యానించాలని నేర్చుకున్నాను. యెహోవా కాపరిగా ఉంటే కృపా క్షేమాలు వెంట వస్తాయి కదా! అని నమ్మాను. రెండు పెద్ద చెట్లు ఎన్నుకుని బలమైన త్రాడు కట్టాము. ఆ త్రాడు సహాయంతో వ్రేలాడుతూ నీటిలో మునుగుతూ తేలుతూ సాహసమైన ఆటగా ఆనందించుట ఆరంభించాము. అప్పటికే నీరు చాలా చల్లగా ఉంది. ఆ ఉదయకాలమంతా ఆట ఆడుతూనే ఉన్నాము. మధ్యాహ్న కాలంలో ఆకలి ఆరంభమయింది. అందరము టెంటు చేరాము. కలపను చేర్చి మంట తయారుచేసి చేపల్ని కాల్చి కారం, ఉప్పు చేర్చి తినుటనారంభించాము. మా స్నేహితుల్లో విన్టన్ గిటారు వాయించసాగాడు. చీకటిపడే వరకు సరదాగా గడిపే సమయాల్లో అకస్మాత్తుగా పెద్దగా కేకలు వినిపించాయి. "కార్టరు కనబడుటలేదు. త్రాడుతో వ్రేలాడుతూ నీటిలో మునిగి పోయినట్లున్నాడు. అయ్యో, ఏం చేద్దాం? అంటూ ఏడుపుతో అరుస్తూ అల్లరి చేయడంతో మిగిలినవారమంతా తీవ్రంగా కలతచెంది హడావుడిగా అటూ ఇటూ పరుగెత్తాము. అందరి గుండెల్లో అలజడి ఆరంభమయింది. అంతా నిశ్చేష్టులమై వుండగా దేవుని ప్రార్థించు సమయమిదే, ఆపత్కాలమని గ్రహించి ఎలుగెత్తి మొరపెట్టాము.

"ప్రభువా, మా స్నేహితుడు కార్టరు మరణించకూడదు. బ్రతకాలి మీరే సహాయ పడాలి" అన్నాము. ఆ క్షణంలో అమెరికాలో 911 ఫోనుకు ఫోన్‌చేసే పోలీసు సహాయము లభిస్తుంది. ఫోను అందని స్థలంలోనున్నామని తెలుసుకొని కొంతదూరము కారులో ప్రయాణించి, సెల్‌ఫోన్ పనిచేయగా పోలీసువారిని పిలిచి సహాయము కోరదలిచాము. కొందరు వెంటనే బయలుదేరారు. ఎందుకో కార్టరు నదిలోనికి అడుగుభాగం చేరివుంటాడనిపించింది. నేను మౌనంగా ప్రార్థిస్తూ టెంటు చేరాను. ఫ్లాష్‌లైటు, చిన్న దీపం చేతిలో ఉంచుకొని పరుగెత్తాను. నాతోపాటు కీత్, విన్టన్ వున్నాడు. అంతా కరిక చీకటిగా ఉంది.

### కార్టరు పరిస్థితి :

కార్టరు ఆడుతూ జారిపోయి నీటి అడుగున చేరాడు. ఆక్సిజన్ అందలేదు. సరిగ్గా 8 నిమిషాలు గడిస్తే మెదడు పనిచేయకుండాపోగల ప్రమాదముంది. ఏదైనా, కార్టరును

బ్రతికించాలని నిర్ణయించుకున్నాను. లైటు వెలిగించి నీటిగుండా చూడాలని ప్రయత్నించాను. 20 అడుగుల వెడల్పు గల చిన్న నదీభాగంలో ఎక్కడో పడివుంటాడు. ఆ క్షణంలో నేను మౌనంగా ప్రార్థిస్తూ ఎడతెగక ప్రార్థనా భావాలతోనుండగా మెల్లని స్వరం స్పష్టంగా వినిపించింది "దూకుము" ఆ స్వరం స్పష్టంగా విన్పించింది. వెంటనే ఆ స్వరానికి విధేయుడనై దీపాన్ని నోట కరచుకొని మెల్లగా నీటిలోకి దూకేశాను. ఎంత గాలించినా కార్టరు జాడ తెలియలేదు. ఒక్కసారి ఊపిరి పీల్చుకోవాలని నీటిపైకి చేరాను. రెండవ పర్యాయము దిశను మార్చి నీటిలో వెదకాలని మునిగాను. నాలుగు అడుగుల లోతులో నుండి ఈదుతూ వెదుకుటనారంభించాను. అకస్మాత్తుగా నా కాలికి స్పర్శ తగిలింది. అద్భుతంగా కార్టరు శరీరము కనిపించింది. ఒక్కసారిగా పిడికిలితో అతని చేతిలోనికి చేయి పోనిచ్చి బిగించి పట్టుకుని ఉపరితలానికి ఈడ్చుకొనివచ్చాను. తర్వాత ఒడ్డున క్షేమకరమైన స్థలానికి బరువైన శరీరాన్ని ఈడ్చుతూ లైటును ప్రయోగించి ముఖంపై వెలుగుపడనిచ్చాను. అతని కళ్ళు కాంతి విహీనమయ్యాయి. కళ్ళు శూన్యంగా ఉండి నోరు తెరుచుకొని ఉంది. మిగిలిన మిత్రులంతా పరుగున మమ్ములను చేరుకు న్నారు. మరొకసారి వింతగా అదే స్వరం విన్నాను. "కార్టరు శరీరమంతా నీటిలోనే ఉంచాలి, మెడ మాత్రమే నీటిపై వుంచండి. పూర్తిగా బయటకు తేరాదు"

వెంటనే మెడ బ్యాలన్సుగా పట్టుకొని శరీరాన్ని నీటిలోనే ఉంచాము. అతని గుండె చప్పుడు వినదలచి చెవిపెట్టి పరీక్షించాము. గుండెనుండి ఏ చప్పుడూ వినపడలేదు. అది ఆగిపోయి 10 నిమిషాలు దాటిందా? అని ఆలోచించాను. నేను వైద్యపరంగా ప్రథమచికిత్సగా నేర్చుకున్న విద్యలన్నీ ప్రయోగించదలిచాను. నోటిలో నోరు పెట్టి ఊపిరి అందించాను. అప్పటికి 12 నిమిషాలు దాటివుండవచ్చునని స్పష్టంగా గ్రహించాను. మరొకసారి గుండెల్లో చలనము రావాలని ఊపిరి అందిస్తూ వుండగా క్షణంలో కండరాల్లో గుసగుసలు ఒక్కసారిగా చలించిన భావం కలిగింది. కత్ అభిప్రాయంలో బ్రతుకుతాడని భావించగా, నా అభిప్రాయంలో చనిపోయిన వ్యక్తికి లోపలి గాలిని బట్టి ఆ శబ్దాలు రావచ్చని తెలిసింది. ఒక్కసారిగా కరెంటు షాకు కొట్టినట్లు కీత్ అరిచాడు. కార్టరు గుండె చప్పుడు వినిపిస్తుంది. అద్భుతము! అన్నాడు. అదే సమయంలో దేవుని అద్భుత హస్తం అద్భుతాల్ని చేయగలదని నిరూపణగా పోలీసు బృందం సంరక్షణ దళంతో గొప్ప వెలుగుతో వ్యానులలో వచ్చి పడ్డారు. హెలీకాప్టర్లు తరలివచ్చాయి. డాక్టరు చికిత్సలో వుండగా విశ్వాసులమంతా కారులోనుండి ప్రార్థించసాగాము.



ఈ జీవిత యాత్రలో ప్రభువా నీ పాదమే శరణ్యం. ఈ లోకమునందు నీవు తప్ప వేరే ఆశ్రయము లేదు. కనీసము మేము చేసిన చిన్న ప్రార్థనలకు అద్భుతంగా గుండె చప్పుడు విన్పింపజేసి డాక్టర్లను పంపిన గొప్ప దేవుని స్తుతించుటనారంభించాము. ఊరకుండి రక్షణ చూడాలి అనే మాటమీద నిరీక్షించాము. బైబిలు వాగ్దానాలన్నీ సజీవంగా మాపట్ల నెరవేరుట ఆశ్చర్యంగా వుంది. మేమంతా కార్టరును ఆస్పత్రిలో చేర్పించి, చికిత్స చేస్తూవుండగా మరలా దేవుని ప్రార్థించాము. డాక్టరుగారు "మీరు నిజమైన స్నేహితులు. నీ స్నేహితుని సమయోచితంగా సహాయపడి కాపాడారు. కార్టరును నీటిలోనే ఉంచాలని మీకెవరు సలహా ఇచ్చారో గానీ సరియైన పద్ధతిలో చేయుటనుబట్టి మాత్రమే కార్టరు బ్రతికాడు. నీటి చల్లదనంవల్లనే సజీవంగా మిగిలాడు"

మేము మరొక్కసారి అవాక్కయ్యాము. నాకు వినిపించిన స్వరం రెండుసార్లు హెచ్చరించిన స్వరం కేవలము ఆపత్కాలంలో సహాయపడిన క్రీస్తు స్వరమే కదా! కార్టరు తల్లిదండ్రులు విశ్వాసులేగునక వారి ప్రార్థనలు ఫలించాయని దేవుని స్తుతించారు. జలములలో పడి దాటునపుడు దేవుని హస్తంతోడుగా వుందని నమ్మిన వాగ్దానం ఫలించింది. ఎడతెగని ప్రార్థనలు, సహవాస ప్రార్థనలు, ఉపవాస ప్రార్థనలో బలాన్ని అందరమూ చవిచూశాము. అసాధ్యాలన్నీ సుసాధ్యం చేయు దేవుని కల్గినవారమైన మనము ధన్యులమే. వైద్యసంబంధమైన జ్ఞానమునకు ట్రయినింగునకు మించిన అతీత శక్తి దైవశక్తియేనని నిరూపణ కార్టరు సజీవునిగా వుండి మాతో స్తుతించుటయే.

దేవుని మెల్లని స్వరము సజీవంగా మాపై నిలిచి సమయోచితంగా వ్యవహరించుటలో మేలు పొందాము. ఆ దివ్య బలము విశ్వాసిని ప్రతిక్షణం నడిపిస్తుదని మనమంతా నమ్మాలని మేమంతా మీకు తెలియజేయు సాక్షమిదే.

యెహోవామీద క్రొత్త గీతము పాడుడి
అనుదినము రక్షణ సువార్తను ప్రకటించుడి.
యెహోవా మీద క్రొత్త గీతాన్ని గొంతెత్తి పాడండి.
మీరంతా అట్టి పాట పాడాలని నా ప్రార్థన... ఆమెన్.

# 8. శత్రువుల ముందు ఆహారము సిద్ధపర్చువాడు నా రక్షకుడు

**- డెశ్చికో స్విలెనస్**



1పేతురు 2:9. మీరు చీకటిలో నుండి ఆశ్చరక్యకరమైన తన వెలుగులోనికి మమ్ములను పిలిచిన వాని గుణాతిశయములను ప్రచారము చేయు నిమిత్తము ఏర్పరచబడిన వంశమును, పరిశుద్ధ జనమును దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు”

నేను బల్గేరియా దేశస్తుడను. ప్రభువును ఎరిగిన విశ్వాసిని. జర్మనీ దర్శించుటకు 1982వ సంవత్సరములో ఒక ఆహ్లాదకరమైన రోజు ఉద్యోగ రీత్యా వెళ్ళుట తటస్థించింది. ఒక వీధిలో గుండా ప్రయాణిస్తూ వుండగా ఒక వృద్ధురాలైన స్త్రీ నన్ను ఆప్యాయంగా పలుకరించింది.

క్రీస్తు ప్రేమతో నింపబడిన విశ్వాసులలో ప్రేమ బలవంతం చేయగా అపరిచితులతో సంభాషించు సాహసము గల వారై క్రీస్తు సాక్షులుగా నిలుస్తారు.

అయ్యా, మీరు యేసుక్రీస్తును ప్రేమిస్తున్నారా? మీరు ఆయనను ఎరుగుదురా? వెంటనే ఉలుక్కుపడి, “అమ్మా, నేను బల్గేరియా దేశస్తుడను. ఉద్యోగ రీత్యా ఈ దేశము వచ్చాను. మనమీరీతిగా దేవుని గూర్చి మాట్లాడే స్వేచ్ఛతగల వారం జాగ్రత్తగా ఉందాము” అని అన్నాను.

“సరేనండి, రేపు మా దగ్గర క్రీస్తును గూర్చి ముచ్చటించు ప్రార్ధనా సమావేశానికి రాగలరా” అని అడిగింది. సరేనండి అన్నాను. గానీ రాలేనని చెప్పలేక పోయాను. నేను నా ఉన్నత విద్యా డాక్టరేటు పూర్తి చేసి బల్గేరియా అకాడమీలో సైన్సు విభాగంలో పనిచేస్తున్నాను. నా డాక్టరేటు డిగ్రీ చదువుకై జపాను రావలసి వచ్చింది. నా భార్య కూడా నా వలె డాక్టరేటు డిగ్రీ పొందింది. నాకిద్దరు కుమారులున్నారు. వారికి విద్యాభ్యాసం



రీత్యా జర్మనీలో అనుమతి లేనందున నేను నా సమయాన్నంతా చదువుపై కేంద్రీకరించి ఒంటరిగా జర్మనీలోనే ఉంటున్నాను.

మైక్రో పెథాలజీ విభాగంలో పరిశోధన చేయుటలో నా రీసర్చి పని చాల ఆకర్షణీయంగా ఉండేది. ఎలక్ట్రానిక్ మైక్రో స్కోపు వాడుచూ పరిశోధన చేసే సమయంలో దేవుని అనంత అద్భుత సృష్టిని గూర్చి ఆలోచించి ఆశ్చర్యపడుచూ స్తుతించి దేవుని మహిమను గూర్చి తలస్తూ ఆరాధించేవాడిని.

నా బాల్యంలో సాంప్రదాయ బద్ధమైన సనాతన స్కూల్లో చదివాను. ఆచారాలు మంచి పనుల ద్వారా దేవుని చేరగలనని భ్రమలో నుండేవాడిని.

నిజ దేవునితో అనుసంధానము జరుగుటకు దేవుని ప్రత్యేక ప్రణాళికలు ఆశ్చర్యాలని గ్రహించాను. ఏదో ఒక కరపత్రం గానీ, స్నేహితుడి సలహాలు సండే స్కూలు ఉపాధ్యాయులు సుబోధలు సువార్త బోధకుల మంచి సలహాలు లేదా మంచి పుస్తక సందేశాలు, పొందిన స్వస్థతలు, సాక్షాలు, ఏదో రీతిగా దేవుడు వ్యక్తులను సంధిస్తాడు. యీ రీతిగా వ్యక్తిగతంగా దేవుడు వ్యక్తులను భక్తి గల విశ్వాసిగా మార్చగల సమర్ధుడు.

నా స్నేహితుడు క్రీస్తు విశ్వాసి. క్రీస్తుతో తన వ్యక్తిగత అనుభవాలన్నీ చెప్పుట ద్వారా నాకు క్రీస్తుతో పరిచయం కల్గింది. నా మూఢ నమ్మకాలన్నీ సడలిపోయాయి. దేవునితో సమాధానము అనే పుస్తకం, బిల్లీ గ్రెహెంగారు రచించిన విలువైన భావాలను గ్రహించి చాలా ప్రోత్సాహాన్ని పొందాను. ఈ భక్తి భావాలతో ప్రభావితమైన నాకు ఆ వృద్ధురాలి అభ్యర్ధన ఆనందాన్నిచ్చింది.

ఆ ప్రార్ధనా సమావేశానికి వెళ్ళగా కెనడా నుండి విచ్చేసిన ఒక దైవజనుడు మిషనరీ గారి ప్రసంగము నన్ను ఆత్మీయంగా బలపర్చింది. వేదికకు పిలిచిన ఆహ్వానాన్ని అందుకొని నా పాత అనుభవాలన్నీ వదులుకొని వినయంతో మోకరిల్లాను. గొప్ప ఉజ్జీవం నన్ను తాకింది. నేనొక మంచి విశ్వాసిగా సాక్షము చెప్పు స్థాయికి ప్రభువు నన్ను నిలిపారు.

నా జీవితంలో ఉద్యోగంతో దేవుడు గొప్ప మార్పును చూపించారు. పెద్ద ఉద్యోముకై అవకాశమిచ్చారు. వినయంతో దేవుని చిత్తము అడిగాను “ప్రభువా, నేనీ పరిస్థితులలో

ఏ స్థలములో ఉద్యోగము చేయాలో నిర్ణయించు సమర్ధత నీయండి. ఆమెన్. ప్రభువు సూటిగా జవాబిచ్చారు." నీవు తిరిగి నీ స్వదేశమైన బల్గేరియా వెళ్ళిపో" వెంటనే ప్రభువు చిత్తానికి లోబడి తిరిగి నా భార్య బిడ్డలను చేరాను. నా అనుభవాలన్నీ విన్న తర్వాత నా విశ్వాసాన్ని పూర్తిగా అంగీకరించింది. మా ఉద్యోగ ధర్మాల్ని నిర్వహిస్తూ రహస్య ప్రార్ధనలను నిర్వహిస్తూ ఆరాధించుటలో నిమగ్నులమయ్యాము. క్రైస్తవ సమాచారము గల వీడియోలు, పుస్తకాలు, బైబిళ్ళు పడమర బల్గేరియా నుండి స్మగిల్ చేసేవారము. యీ రీతిగా అనేక విశ్వాసులను ఆత్మీయంగా బలపర్చాము. ఈ రహస్య ప్రార్ధనలన్నీ మా గృహ కూడికల్లోనే జరిగేవి. అంకిత భావంతో ఆరాధించే వారి సంఖ్య అధికముగా సాగింది. రహస్యంగా దేవుని సేవించుట భయంతో కూడిన చర్య గనుక ఒక మధ్యాహ్నం వేళలో యింటి తలుపు తట్టిన శబ్దం వినగానే ఉలిక్కిపడ్డాము. శబ్దం ఆగలేదు. ఏడుగురు వ్యక్తులు 6 అడుగులు మించి ఉన్నారు. ఠీవిగా నిలిచి వున్నారు.

"మీ యిల్లు, సోదా చేయాలన్నారు. మా యిద్దరి పిల్లలు పారిపోయారు. వారి వయస్సు 12 సం॥లు 10 సం॥రాలు. వారు భయంతో పరుగెత్తారు. 5 గంటలువరకు యిల్లంతా వెదికారు. ఈ భీభత్సమంతా నేను నా భార్య గమనిస్తూ నిలబడిపోయాము. "మా నుండి మీకేమి కావలండీ" అని అడుగగా, మా కేమి కామేమి కావాలో మాకు తెలుసు, నోరు ముయ్యి అని గద్దించారు. మా యింట్లో క్రైస్తవ మత సంబంధ గ్రంధాలు బైబిళ్ళు, వీడియోలు, పుస్తకాలన్నీ నాలుగు సంచులలో సర్దుకొని తీసికొని వెళ్ళిపోయారు. నా పాస్‌పోర్టు నా వద్ద వుంది. ఏ దేశంలో ప్రవేశించలేవు. గుర్తుందా? అన్నారు.

ఈ క్రైస్తవ మత బోధలు ఆ దేశ పద్ధతులకు వ్యతిరేకమని తెలిసినను క్రీస్తు ప్రేమలో సేవ చేయుట వల్ల యేమీ ప్రమాదంలో పడిపోయాము. మా పిల్లలు యిల్లు చేరారు. కేవలము క్రీస్తును ప్రేమించుటను బట్టి శ్రమలను ఎదుర్కొనుట భాగ్యంగా తలంచాను. ప్రభువు ప్రేమ నా ఆఫీసరులో నుంచగా రెండు వారాలలో నాకు క్రొత్త పాస్‌పోర్టు నిచ్చి ఆదరించుట నన్ను ఆశ్చర్యపరచింది. ఆ రోజుల్లో స్పెయిన్ వెళ్ళాను. ఒక వ్యక్తి నన్ను పాస్ పోర్టు చూపమని అడిగారు. భయంతో చూడవలసి వచ్చింది. అరె, యిది నీవేనా? నీ పాస్‌పోర్టు అధికారులు తీసికెళ్ళారు కదా! యిది ఎలా సాధ్యమయింది? అడి అడుగగా, నాకేమీ తెలియదు అన్నాను. నాపై గట్టిగా కేకలు వేస్తూ నేనే నిన్ను దాడి చేసిన పోలీసు వారిలో ఒకడ్ని. మీ యింట్లో క్రైస్తవ మత పుస్తకాలతో పాటు తీసికెళ్ళాము. గుర్తుందా? అన్నాడు.

నా జీవితంలో నన్ను ప్రభావితము చేసిన బైబీలు ధ్యానాలలో అతి ప్రాముఖ్యమైన వాక్యభాగాలను మీతో పంచుకోవాలని ఆశిస్తున్నాను. తమ దేవుని ఎరుగువారు బలము కల్గి గొప్ప కార్యాలు చేయగలరు. గొప్ప అనుభవాలను పొందుకోగలరు. హింసలతో, యిరుకులతో బాధలతో శ్రమలతో దేవుడు నేర్పే విలువైన పాఠాలు చాలా ప్రత్యేకతగలవని మేము మా విశ్వాసులంతా స్పష్టంగా గ్రహించాము. శ్రమలేని క్రైస్తవులుంటారా? ఎంతటి శ్రమలున్నను క్రీస్తు ప్రేమ ఆయన నుండి వేరు చేయలేదని గ్రహించగలవా? ఆ క్రీస్తు సిలువ శక్తి, వాక్య బలము, రక్త బలము, ఆత్మ బలము, పునరుద్ధాన బలము దేవునిలో ఆనందించు బలము, క్రీస్తును ఎరుగుటలో బలము, యెహోవా కొరకు ఎదురు చూచూటలో బలము నీకు తెలుసా? లేనిచో త్వరలో గ్రహించు చదువరీ, నా జీవితమంతా క్రీస్తు ప్రేమలో నిర్వహించిన అద్భుతాలే. నా విశ్వాసం మరింతగా శ్రమలలో బలపడింది. మేమంతా ఐక్యతతో బలంతో సాగిపోతున్నాము. మాకు కల్గిన హింసలు, మాపై జరిగే దాడుల వల్ల మాలో క్రీస్తు నందు విశ్వాసము అధికమై, శ్రేష్టమైన భక్తి గల క్రైస్తవులుగా నిలబెట్టాయి. మేము నమ్మిన ప్రభువే మాలో అట్టి ధైర్యాన్ని నిబ్బరాన్ని ఆ అభయాన్ని మాకందించారు. నిజమే, మానవుడు శ్రమలు పొందకపోతే దైవ మానవు డిగా ఎట్లు రూపొందగలడు?

ఆ తర్వాత కాలంలో 1980 సంవత్సరములో పరిస్థితులన్నీ మాకు సమకూడి జరిగాయి. జర్మనీ దేశం నుండి తిరిగి ఆహ్వానము వచ్చింది. నన్ను ఆహ్వానించిన వారు నాతో పాటు మరొక ఆఫీసరును ఆహ్వానించారు.

నాతో నున్న వ్యక్తి క్రీస్తు నెరుగని కమ్యూనిస్టు వ్యక్తి గనుక నాకు క్రీస్తును గూర్చి ప్రకటించే అవకాశం లభించింది. అతను నాతో మాట్లాడుచూ, "అయ్యా, నిన్ను హింసించాలని ప్రయత్నించిన ఆఫీసర్లలో నేను ఒకడ్ని. నిన్ను, నీ విశ్వాసాన్ని మా క్రీస్తు నుండి తొలగించాలని విశ్వ ప్రయత్నాలు చేసామండీ. మిమ్ములను సర్వనాశనం చేసి మట్టి కరపించాలని ప్రయత్నంచే అన్ని ప్రయత్నాల్లో ఏదో అతీతమైన గొప్ప శక్తి నిన్ను ఆదుకొని, నీకు అండగా నిలుస్తుందని స్పష్టంగా గ్రహించాను. నీపై ఆధిపత్యము

వహించు అతీతమైన శక్తి ఏమై యుంటుందో నాకు అవగాహన లేదు.

మా ప్రతి వ్యతిరేక ప్రయత్నాలన్నీ విఫలమవుతున్నాయి. కేవలము అది దైవిక శక్తియేనా? ఆఫీసరు గారు మనస్సు విప్పి నా పై ఆవరించిన క్రీస్తు ప్రేమను, సంరక్షించు క్రీస్తు కృపను గూర్చి బహిరంగంగా సాక్షమిచ్చు ధన్యత లభించినందున నేను నోరు తెరచి క్రీస్తు సువార్తను చెప్పే అవకాశం పొందాను. ఎంత గొప్ప అవకాశము లభించింది. కద! అని ఆనందించాను. ఆ రాత్రంగా క్రీస్తును గూర్చిన అద్భుత గాధలన్నీ వివరించాను. నాతో ప్రయాణించే అన్యుడు నా అనుభవాలన్నీ విని, నాలో నున్న అచంచలమైన క్రీస్తు పట్ల విశ్వాసానికి లోబడి క్రీస్తును తన స్వంత రక్షకునిగా అంగీకరించాడు. ఒక ఆత్మను క్రీస్తు చెంతకు నడిపించే భాగ్యమును ప్రభువే యిచ్చారు. నేడు సోఫియా ప్రాంతంలో ఒక సంఘంలో గొప్ప విశ్వాసిగా నిలిచాడు. పాటలు పాడు బృందంలో ప్రముఖునిగా నిలిచాడు. 1993వ సంవత్సరంలో నేను నా భార్య, ఆమెరికా దర్శించాము. అంతర్జాతీయంగా జరిగే సభలకు ఆహ్వానించబడ్డాము. మేము కలసి కొన్న ప్రముఖులు బిల్లీ గ్రహించారు. వారి భార్య రూత్‌గారు కావున గతంలో వారి పుస్తకము దేవునిలో సమాధానంతో సమాధానం నింపింది. వారిని కలిసే గొప్ప భాగ్యం లభించింది.

నేడు నేను మా దేశమైన బల్గేరియాలో సాంస్కృతిక దైవ సేవలో ప్రముఖ సలహాదారునిగా ఆదేశ ప్రగతికి పాటు పడు ముఖ్య వ్యక్తిగా వ్యవహరిస్తూ ప్రముఖ పాత్ర చేపట్టాను. సోఫియా ప్రాంతంలో ప్రొఫెసర్‌గా సువార్తికునిగా విశ్వ విద్యాలయంలో పని చేస్తున్నాను. ఈ నా సాక్షాన్ని జర్మనీలో నున్న బిల్లీ గ్రెహెమ్ గారి డెసిషన్ మ్యాగజైన్ వారు ముద్రించగా మీరంతా చదివే అవకాశాన్ని ప్రభువిచ్చారు. నేనీ పాట పాడగలను. దారుణ హింసలతో దేవుని దాసులముగా నీవు నేను సాగాలి.

నింద దూషణ యిరుకులలో నన్ను సుగంధముగా మార్చెను. కన్నీటి లోయలో కష్టాల నిషిలో కీర్తించి పాడెదన్ యేసు చాలును. యేస్థితికైనా, ఏ సమయమైనా, ఏ దేశములోనైనా, ఏ శత్రువు ముందైనా ఆహారాన్ని అందించే నా ప్రభువు కీర్తనీయుడు. ఆమెన్. హల్లెలూయా..



# 9. భూకంపాలు రాకడ సూచనలా?

**- డాక్టరు సిల్వియా**

కీర్తన 150 : 1, 2 : "అక్కడక్కడ కరువులు భూకంపములు కల్గును. ఇవి వేదనలకు ప్రారంభము. యివి యుగ సమాప్తికి సూచనలు."

నా జీవితంలో డాక్టరుగా దైవసేవ చేయాలని బాధితులకు అండగా వుండాలని నా ఆశ. గతంలో హేటీ ప్రాంతంలో జరిగిన భయంకర భూకంపంలో ఎందరో ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు నివాసాలు లేనివారై అంగవైకల్యంతో బ్రతుకు శూన్యమైన వారున్నారు. అట్టి విశాదాన్ని తాకి చూచిన వైద్యురాలిగా నిలిచాను. ఒక్కొక్కసారి ఆపరేషన్ థియేటర్లో నిలిచి ఆకస్మిక బాధలు పడే రోగులను చూస్తూ బాధతో నున్నవారిని ఆదరించి సేవలు చేయుట క్రీస్తు ప్రేమను కనపర్చుట అని నమ్మాను.

పరిచయము : నేను టాంపా ఫ్లోరిడా ప్రాంతానికి చెందాను. గతంలో జరిగిన భూకంపంలో బాధితుల పరిచర్యకై ఉన్నపాటున ఆస్పత్రి చేరాను. క్షణం వ్యక లేకుండా అది పగలో రాత్రో తెలియని స్థితిలో గడిపేసాను. అది కింగ్స్ ఆస్పత్రి గది. చిన్న పరుపున్న స్థలంలో నడుము వాల్చాను. అది జనవరి 20వ తేదీ. భూకంప భయం ఎదుర్కొన్న మూడవరోజు. 20 సంవత్సరాలుగా సర్జరీ అనుభవము నాకు వైద్యాన్నిచ్చింది. దేవుడు నాకిచ్చిన తలాంతులను, యిష్టంగా దేవునికి వాడాలనీ, బాధ మిళితమైన విశాదాన్ని, నిరాశ నిస్పృహల్ని కృంగిన భావాన్ని నివారించడం ద్వారా డాక్టర్లు మంచి సేవ చేయగలరని నమ్మకము.

నేను ఎమర్జన్సీలో పనిచేసే వేళ్ళల్లో నా ముందున్న తలుపు వెనుకనుండి భయంకర హాహాకారాలు, గుండె బాదుకొని రోదిస్తున్న రోదనలు, అంగ వైకల్యంతో వైద్యసేవలకై వేచియున్న బాధితుల రోదన నా చెవుల్ని తాకి బాధించేది. "కదలండి. జరగండి. డాక్టర్లను పిలిపించండి. బాధ భరించలేకపోతున్నామని గోల విన్పిస్తుంది. రక్తధారల నాపలేము. ఘోరమైన బాధలు మా జీవితాలింతేనా? హృదయ విదారకమైన అరుపులు మా గుండెల్ని పిండేస్తున్నాయి. నా జీవితంలో క్రీస్తును రక్షకునిగా స్వీకరించాను. వైద్యవృత్తిలో క్రీస్తును సేవిస్తూ విరామము లేకుండా సేవ చేస్తున్నాను. దెబ్బయి

పరుపులు గల ఆస్పత్రిలో సేవ ఎంతో అవిరామంగా నున్ననూ మూల్గులతో బాధతోనున్న కాళ్ళూచేతులు విరిగిన వారి అసహాయులు, సెప్టిక్ అయి విషపూరితమైన గ్యాంగ్రిన్ వల్ల ఆపరేషన్‌కు కనిపెట్టువారు బాధపడుట చూడగా హృదయం ద్రవించేది. గద్దించి వారి అరుపులన్నీ ఆపకపోతే ప్రశాంతత రాదు. దేవుడు ప్రేమామయుడే కానీ యీ శ్రమలన్నీ అనుమతించుటెందుకు? ఏ పాఠం నేర్పాలని దేవునికిష్టమైంది? యీ రీతిగా ఆలోచిస్తున్న నాకెదురుగా ఒక విద్యార్థి యింజనీరింగు చదువుచుండగా పరీక్ష సమయంలో భూకంపం సంభవించింది. కుడిచేయి పూర్తిగా చితికిపోయింది. చాలా దీనంగా ఏడుస్తూ, నేను ఇంజనీరు అవ్వాలని ఎన్నో కలలు కన్నాను అంటూ ఏదోరీతిగా నన్ను బాగుచేయండి అన్న అభ్యర్థన నా గుండెల్ని పిండేస్తుంది. ఆయన ఆశావాదం ఎంతో ముచ్చటగా ఉంది గానీ సాధ్యమేనా? మౌనంగా ప్రార్థించాను. "ప్రభూ, వాస్తవాన్ని గ్రహించే అవగాహనిచ్చి ఆదరించి ఆ విద్యార్థికి ఊరటనియ్యండి." అన్నాను. "బాబూ, రేపు నీకు వివరంగా చికిత్స గూర్చి చెప్తాను. నెమ్మదిగా పండుకో." అన్నాను.

అంతలో నా స్నేహితుడైన ఒక విశ్వాసి డాక్టరుగా చికిత్సకై విచ్చేసి, అక్కడ భీభత్సంగా నున్న పరిస్థితి చూచి గట్టిగా అరుస్తూ హెచ్చరించాడు. "అందరూ శ్రద్ధగా వినండి. ఈ భయంకర ఆందోళనతో నిండిన యీ ప్రాంతంలో బాధలో నుండేవారికి మన వైద్య సహాయంతో పాటు దేవుని అపారశక్తి ధైర్యం, నిబ్బరము చాలా అవసరము. మనకు దేవుని సన్నిధి అవసరము. ప్రార్థనా సహాయం కావాలి. దేవుడే తగిన వైద్య సహాయమిస్తారని నమ్మి ప్రార్థించుదామని బిగ్గరగా ప్రార్థించాడు. ఎంత డాక్టరునైనా ప్రార్థనను ఆశ్రయించుట నేర్చాను.

ప్రియమైన యేసూ, పరమ వైద్యుడా, నీవీ లోకంలో జీవించినపుడెందరినో స్వస్థపరచావు. చనిపోయిన లాజరును, యాయిరు కుమార్తెను నాయీను విధవరాలి కుమార్తెను బ్రతికించావు. బాధితులకు ఓదార్పు నిచ్చావు. పాపులను రక్షించావు. మా బృందాన్ని జ్ఞాపకముంచుకొనండి. ఆకస్మిక మరణాల నెదుర్కొని, భూకంప భయంతో కొనప్రాణాలతో ఎన్నో అవయవాలు కోల్పోయిన అభాగ్యులను ధైర్యపర్చండి. కనీసం ప్రాణము మాతో నున్నపుడే నిన్ను స్తుతించగలము. ధైర్యమివ్వండి. అంగవైకల్యంతో నిన్ను ప్రేమించి నీకు సాక్షులుగా జీవిస్తూ, ప్రియులతో కలిసి జీవించే ధన్యతనీయండి.



మా వైద్య పరిచర్యలో మా చేతులకు స్వస్థతా వరమిచ్చి సమయోచిత సహాయము చేయు కృపనివ్వండి. మా వైద్యంతో పాటు మనోవ్యధలను గుణపరిచే శక్తిని మాకు ప్రసాదించండి. తగిన మానసిక స్థైర్యాన్ని ఊరటనిచ్చి నిరీక్షణతో వీరిని నిలబెట్టండి. యేసు నామంతో ప్రార్థిస్తున్నాను. ఆమెన్. మూడు వైద్యబృందాలు అవిరామంగా ఆపరేషన్లు చేస్తూనే వున్నాయి. రాత్రి పగలు తెలియని స్థితిలో రోగుల పరిచర్యతో లీనమవుతుండగా మరొక యింజనీరింగు చదివే గాయపడిన కుర్రాడిని చేరాను. మరొక కుర్రాడు ప్రమాదంలో గాయపడి, రెండుసార్లు ప్రాధేయపడి అడిగాడు. నన్ను దయతో చూడండి అనగానే చిదికిన కాలు పూర్తిగా తీసివేయుటకు నిర్ణయించామని ఎలా చెప్పాలి? భయంతో నా కళ్ళల్లోకి చూస్తున్న చూపుల్ని ఎదుర్కొనుటెట్లు? వెన్ను ఎముకలో సూదిమందివ్వాలి. నెమ్మదిగా ఉండు. నొప్పి తెలియకుండా చికిత్స చేస్తామని అన్నాను. డాక్టర్లమంతా అంచెలంచెలుగా సహాయపడుతూ కాలును తొలగించేసాము. మొండికాలు చూచుకొన్న తర్వాత ఆ కుర్రాడి మానసిక స్థితి ఏమి? నిందిస్తూ దేవుని దూషిస్తాడా? ఎలా యీ బాధను ఎదుర్కొంటాడు? ప్రభువా, నీవే యీ కుర్రవాడిని ధైర్యపరచి బ్రతుకుపై ఆశను కల్గించాలని మౌనంగా ప్రార్థించాను. రెండవ రోగిని చూడాలని త్వరపడగా ఒక యువతి రోదిస్తూ నిలిచింది. ఆ యువతిని మోసి బల్లపై పరుండబెట్టారు. ముఖం సగం కాలిపోయింది. ఆమె తల్లి భూకంప భీభత్సంతో చనిపోయింది. వీరిలో యింజనీరింగు కుర్రాడి చెయ్యి పోయింది అనే అనుభవమెలా ఎదుర్కొంటున్నాడోనని చూడదలచి అతని గదిలో ప్రవేశించాను. చేతిని పోగొట్టుకొని బాధలో వున్ననూ, పేలవంగా నవ్వుతూ "డాక్టరు గారూ, నా చేయి కాస్త నయమయిందండి." అన్నాడు. మౌనంగా కట్లు విప్పాను. బాబూ నీవు సరిగా బ్రతకాలంటే నీ చేయి తీసివేయుట తప్పదు. ధైర్యం తెచ్చుకో అనగానే అతని కండ్లలో నీరు నిండగా నేను తప్పక యింజనీరుగా ఉండాలనే నా కోరిక అందుకోలేని నిస్సహాయుడనయ్యానని ఏడ్చాడు. అధైర్యపడకు. ఎన్నో ఆదునిక పరికరాలతో చేతిని అమర్చి ఎన్నో పనులు చేయ సాహసిస్తున్నారు కదా! నీవు తప్పక సాధనలో ఇంజనీరువు కాగలవు. నాకా నమ్మకం ఉంది. నేను క్రీస్తును నీ కొరకు విజ్ఞాపన చేస్తూ ప్రార్థిస్తాను. నా మాట నమ్మాలి అని ధైర్యం చెప్పాను. తర్వాత మరొక రోగి

ఎదురయ్యింది. యీ రీతిగా వైద్యసేవకు విరామము ఉండదు. ఒకసారి గది తలుపు తీస్తే కిక్కిరిసిన జనాలు ఎదురయ్యారు. వీరందరకూ ఎంతో చికిత్స అవసరము. నా పరిచర్య ప్రభువు పేర చేయాలి కదా? ఒక్క క్షణము జారెడు కుర్చీలో కూర్చుని కనిపెటగానే ఇంజనీరు కుర్రాడి ముఖం కన్పించసగింది. ఎందుకో గతంలో 20 సంవత్సరాల వైద్యసేవలో ఎప్పుడో మానసిక క్షోభ నెదుర్కొలేదు. యీ సారి భూకంప బాధితుల బాధలు బాధించసాగాయి. కంటినిండా నీరు నిండాయి. కాస్త మనస్సు తేలికయింది. ప్రభువు వాక్యం జ్ఞాపకమొచ్చింది. రోగినై యుంటిని. నన్ను చూడవచ్చావా తల్లీ. భళా నమ్మకమైన మంచి దాసురాలా అనే స్వరం విన్పించిన భావం కల్గి ప్రశాంతత ఆవరించే సమయంలో కేకలు విన్పించాయి. అది ఎమర్జన్సీ పిలుపు. నాతోపాటు యిద్దరు డాక్టర్లము లేచాము. ఒక యువకుడు తన నిండు గర్భిణితో నున్న భార్యను చేతుల్లో మోస్తూ డాక్టరు గారూ సహాయం చేయండి అంటూ బాధతో అరిచాడు. మెల్లగా బెంచీపై ఆమెను పరుండబెట్టారు. అతనితో పాటు అనేకమంది గాయాలతో బారులు వ నిల్చున్నారు. "నా భార్యకు గతంలో నాలుగు గర్భఫలాలు పురిటిలోనే మరణించారు. యీ ఐదవసారి కాన్పులో బిడ్డ బ్రతికేలా సహాయపడగలరా? అని ప్రాధేయపడ్డాడు. వెంటనే ఆమెను సమీపించి చికిత్స ఆరంభించాను. "అమ్మా, ఊపిరి తీసుకో. పురిటి నెప్పుల అరుపులు అంతా విన్పిస్తున్నాయి. నీ భార్యను ధైర్యపరచాలి. నిరుత్సాహపడకు. అని తెల్పుచూ దేవుని ప్రార్థించి ఆమెను తాకి ధైర్యం తెల్పాను. వారికి కూడా దేవునిపై భారం పెట్టి ప్రార్థించుకోమని హెచ్చరించి చికిత్స కొనసాగించాను. ఆ గర్భముతో నున్న స్త్రీ అరుపులతో పాటు నా చేతికి పసిబాబు తల మెత్తగా తాకింది. దేవునికే స్తుతి అంటూ మెల్లగా చేతుల్లోకి జారిన పసిపాపను చేతుల్లోకి తీసుకున్నాను. నా చేతుల్లో సన్నని వణుకు ఆరంభమైంది. తడి శరీరంతో బంగారురంగులో ముద్దుగానున్న మోముతో పసిబిడ్డను చేతుల్లోకి తీసుకొని దేవుని మనసారా స్తుతించాను. యింతటి నూతనసృష్టి నందించిన సృష్టికర్తకు ఏకరీతిగా కృతజ్ఞత తెల్పగలము? పసిబిడ్డను స్నానం చేయించి, దేవుని కీర్తించి ఆరాధించుటకు పసిబాబు కుటుంబంలో చేరాను. నీవు చేసిన ఉపకారములకు నేనేమి చెల్లింతును? రక్షణపాత్రను చేబూని నిరతము నిన్ను వెంబడిస్తాను. ప్రభూ నిరాశలో నున్న కుటుంబానికి గొప్పతనం దాన్ని అందించే



వైద్యవృత్తిలో ఒక సమర్థురాలైన డాక్టరుగా నీ కొరకు సాక్షిగా నన్నుంచావు. వందనాలు ప్రభో అని స్తుతించాను. పసిబాబు కేరింతలలో చేరిన ప్రజల ఆనంద ధ్వనులలో వాతావరణమంతా ఆనందమయమయింది. దేవుడు ఘనత మహిమ అందుకోగల ఘనుడు ఆనందించారు. నేను వైద్యవృత్తికై చేరిన అనుభవాల్లో పసిపాప పుట్టిన రీతి ఆహ్లాదపరిచింది. విశాష పరిస్థితుల్లో నిరీక్షణనిచ్చారు. పసిబాబు ఉనికి చీకటి ఛాయల్ని తొలగించింది. యీ హట్టాయ్ ప్రాంతంలో ఎదుర్కొన్న భూకంపము వల్ల కల్గిన చేదు అనుభవాలు మధురంగా మార్చగల్గేది ఆ క్రీస్తు సన్నిధి మాత్రమేనని ప్రార్థన సత్ఫలితాలనిస్తుందని నమ్మాను. ఏ సమయమైనా ఏ స్థితికైనా యేసు చాలును. యేసు చాలును. హల్లెలూయా అని స్తుతి గానాలు చేసాము. హల్లెలూయా.

# 10. ఆత్మీయ స్వస్థత జీవితంలో కాంతిని నింపుతుంది

**- మారిసన్, జెర్మి**



(యెషయా 58 : 11) "యెహోవా నిత్యము నిన్ను నడిపించును"

అమెరికాలో అట్లాంటానే నివసించే నేను జెర్మి అనే కుమారునితో జీవిస్తూ అతని దురలవాట్లకై దుఃఖపడుచూ ప్రార్థిస్తూ వుండేదాన్ని. నా పేరు మారిసన్. నేను, నా భర్త చాలా దుఃఖపడేవారము. జెర్మి కళ్ళెత్తి మమ్ములను ధైర్యంగా చూడలేకపోయేవాడు. చివరకు తన జీవితం తనకు దిగజార్చింది. జైలుపాలయ్యారు. ఆతర్వాత విడుదలై ఇల్లు చేరినను పునరావాస స్థానానికి చేర్పించు ప్రయత్నంలో సమావేశాలను ఏర్పరచాను. ఈ స్థితిలోనున్నవారికి ఆదరణనివ్వడానికి ముందుకు వచ్చినవారిలో బ్లెండా అనే వినితయే. మంచి కౌన్సిలర్. ఎంతో దారుణంగా ప్రవర్తించే జెర్మిపట్ల దీర్ఘ శాంతంలో సంప్రదించేది. అది క్రీస్తు అందించిన ప్రేమ. ఒకరోజు నేను నా కుమారుని దర్శించుటకు భర్తతో వెళ్ళగా, మంచి వస్త్రాలతో కాస్త మార్పుతో కన్పించాడు. అమెరికాలో విడాకులవంటి బాధలు సామాన్యంగనుక నేను నా భర్తను విడిచిపెట్టిన తర్వాత జేమ్స్‌ను పెండ్లాడాను. నా రెండవ భర్తను నా కుమారుడు తండ్రిగా స్వీకరించలేకపోయేవాడు. కానీ తన తండ్రి పనిని స్వీకరించి ఇంటి చుట్టూ గడ్డి కోసేవాడు. 30 సంవత్సరాల వయస్సులో లోపలి బాధంతా అగ్నిపర్వతంవలె బ్రద్ధలయింది.

అతని కారు, అపార్ట్‌మెంట్, వ్యాపారాలు, తన ఉద్యోగం ఇవన్నీ చెల్లాచెదరు చేసుకు న్నాడు. 41 సంవత్సరాలలో సర్వం కోల్పో యాడు. అసలైన జెర్మిగా లేడు. జైలు జీవితంలో బందీగా మిగిలాడు. పేపర్లలో పేరుపడేది. ఈ చేదు అనుభవం చాలా దుఃఖం కల్గించేది. మందులద్వారా నా బిడ్డను సరిచేసుకోవాలని తపన ఉండేది. జెర్మి చాలా ఎదురు తిరిగే మొండివాడిగా మరి అందరినీ బాధించేవాడు.

నా కుమారుడు జెర్మికి ఒక కారు ప్రమాదంలో తుంటి ఎముక విరిగింది. కాలు కుంటిగా నడిచేవాడు. నన్నంతా అన్యాంగా నేరం చేసినవాడిగా హింసిస్తూ వున్నాడనే వాడు. బట్టలు మాసి ఉండేవి. చేతుల నిండా మురికి వుంది. గతంలో ఎంతో మర్యాదగా వుండే జెర్మి స్థితిని బట్టి ఏడ్చేదాన్ని. బ్లెండా అనే సంరక్షకురాలు నాకు నా కుమారుని అప్పగిస్తూ, 30 రోజులు మీ ఇంటిలో అతనిని ఉంచి పరివర్తనతో మార్పు స్థిరమైనదాకా గమనించదలచాము. కొన్ని నియమాలు పాటించాలి అని హెచ్చరించింది. నా రెండవ భర్త జేమ్స్ నేను శ్రద్ధ వహిస్తానన్నాడు. అందరమూ ఇల్లు చేరాము. మా అతిథి గదిలో నుంచాము. ఎక్కువ ప్రార్థనలో ఉంటూ నా బిడ్డను సంరక్షించుకున్నాను. మాదక ద్రవ్యాలు వాడేవారి జీవితాన్ని సరిచేయు ప్రయత్నాలు ఉదయం 7 గంటలకు ఆరంభిస్తారు. జెర్మి కారు డ్రయివ్ చేయలేడు. అది పాడయింది. పైగా లైసెన్స్ పోయింది.

ఎవరో మంచివారు జెర్మికి లిఫ్ట్ ఇచ్చేవారు. 6 రోజులు కోర్సులో ఉండి 7వ రోజు బైబిలు పాఠాలు నేర్పేవారు. ట్రయినింగు ఇచ్చే విశ్వాసులంతా అతి ప్రేమతో ఉండేవారు. ఆదివారం కాస్త మనస్సు విప్పి చెప్పుకోవాలని హెచ్చరించి ప్రోత్సహించారు. అనుకోని రీతిగా జెర్మిలో గణనీయమైన మార్పు కల్గింది. ప్రవర్తనలో సున్నితత్వం కనిపించింది. జెర్మి కాలు కుంటుట ఆగలేదు. నా ప్రార్థన తీవ్రత అధికమైంది. జెర్మి తన టీముకు విధేయత చూపేవాడు. చాలాసార్లు జెర్మి ప్రవర్తన దిగజారుట, సరియగుట వంటి ఆటూ పోటూల మధ్య ఊగుట వల్ల సరిగ్గా నమ్ముటకు అసాధ్యమైంది. ఈ రీతిగా 6 నెలలు గడిచాయి. ట్రయినింగునిచ్చు అధికారులైతే నాకు మంచి అభయాన్నిస్తూ మంచి ప్రవర్తన జెర్మిలో నిజంగా జరిగిన మార్పుని తెలిపారు. నేను నిరీక్షణతో కనిపెట్టసాగాను. జెర్మికి మందులు ఉచితంగా కొందరిచ్చి సహాయపడేవారు. జెర్మి కోలుకున్న మానసిక స్థితినిబట్టి ఒక ఇల్లు అద్దెకు తీసుకున్నాడు. కాలు విరిగిన బాగం వైద్యం చేయు వైద్యుల సహకారం లభించింది. తల్లి కన్నీటి ప్రార్థనా ఫలితమేనని నన్ను ప్రశంసిం చేవారు. క్రిస్మస్‌నాటికల్లా చక్కగా నడిచాడు. ఆదివారం కూడికలలో క్రీస్తు సువార్తను విని పశ్చాత్తాపంతో రక్షణ అనుభవానికి చేరుకున్న జెర్మిని బట్టి ఆనందించాను. ఒక ఆదివారం చాలా గొప్పగా సాక్ష్యమిచ్చాడు. క్రొత్త ఆనందంతో ఉత్సాహంతో క్రొత్త ఉద్యోగాన్ని

స్వీకరించాడు. నేనొకరోజు జెర్మి నివసిస్తున్న ఇల్లు చేరాను. తలుపు తీసే ఉంది. చక్కని సువాసన గల గదిలో ప్రవేశించాను. చాలా శుభ్రంగా అమర్చిన వస్తువులతో ఇల్లు చూడముచ్చటగా ఉంది. దేవుని స్తుతిస్తూ ఇల్లంతా కలయచూశాను.

జెర్మి నన్ను చూసి "అమ్మా, నీ చెప్పులతో లోనికి రాకు. అక్కడ వదలాలి" అన్నాడు. అతని చేతిలో బైబిలు వుంది. "అమ్మా ప్రభువు నన్ను, నా జీవితాన్ని పూర్తిగా మార్చారు. ఇంతకాలము ఇంత గొప్ప ప్రేమగలదేవుని గుర్తించలేదు. రుచి చేసి ఎరిగితిని, ప్రభువు ఉత్తముడనియు అని పాట పాడుట నేను గ్రహించగలిగాను.

(రోమా 5 : 5) "ఈ నిరీక్షణ సిగ్గు పర్చేది కాదు. నిరుత్సాహం కల్గించదు" నా జెర్మి ముఖంలో పసిపిల్లల్లోగల అమాయకత్వాన్ని చూశాను. చిరునవ్వుతో నిలిచాడు. ఆ గదంతా వెలుగు వ్యాపించింది. నా దీన ప్రార్థన ఆలకించి వ్యసనాలనుండి రక్షించిన నా క్రీస్తు ప్రేమ ఎంత ప్రేమయో కొలువలేనిదని గ్రహించవచ్చు. చదువరీ నీ వినికిడిలో నా జెర్మి వంటివారుంటే ఆసక్తితో సాక్ష్యమిచ్చి ఆదరించి సరియైన జీవితాన్ని జీవించే ధన్యతకై పాటుపడి ప్రార్థించగలవా. అట్టి స్థితిలో నావంటి తల్లులకు ధైర్యాన్నివ్వ గలవా? అట్టి ధన్యత ప్రభువివ్వాలని నా ప్రార్థన. ఎంత పాపినైనను యేసు చేర్చుకొనునని ప్రకటించగలను. ఆమెన్.

## 11. దారుణ హింసలలో క్షమించిన క్రీస్తుదాసులు

**- జాన్ (బెర్గన్), యిలోసి**

మత్తయి 5 : "నీతి నిమిత్తము హింసించబడు వారు ధన్యులు." నాపేరు ఫ్రాంక్. హింసలో క్షమ చూపిన యిద్దరు మిషనరీ దంపతుల వివరణ వివరించే భాగ్యము దేవుడు నాకిచ్చారు. జాన్, యిలోసి బర్గెన్ జీవితాల్లో మరువలేని రోజు జూలై 9వ తేదీ 2008. కెన్యా ప్రాంతంలో ఒక పల్లెటూరికి దైవసేవ చేయాలని వీరు కాల్గరీ అల్బర్టా నుండి కొన్ని నెలల క్రితమే కిటాలీ ప్రాంతం చేరి నివసిస్తున్నారు. వారి స్వంత బిడ్డలను పెంచుట ముగించి అనాధలకు సేవ చేయాలని ఆశించారు. జాన్‌గారు, ఒక రాత్రివేళ 8.30 కాలంలో వారు అద్దెకు తీసుకొన్న యింటినుండి బయలుదేరి చీకటిలో వారిని సంరక్షించే వ్యక్తి దగ్గరకు చేరాడు. అంతలో దొంగలతనిని చుట్టుముట్టి హానికరమైన ఆయుధాలతో ఆయనపై దండెత్తి మరణపు అంచులు చేరువరకు చావబాదేశారు. బలహీనస్థితిలో "యేసయ్యా, సహాయము చేయండి" అని దీనంగా ప్రార్థించ సమరయ్యుని కథలో ప్రయాణీకుని బాధించిన దొంగలు కొట్టగా నేలమీద పడినట్లుగా జాన్ నేల కొరిగిపోయి చేసిన ప్రార్థనను దేవుడాలకించాడు. ఆయన వయస్సు అప్పటికి 72 సంవత్సరాలు. ఆ దొంగలు యిల్లు చేరి జాన్ భార్యను ఎదుర్కొన్నారు. యేసయ్యా అని ఆమె కూడ అరిచింది. ఆయన మాత్రమే ఆపత్కాలములో సహాయము చేయగల శక్తిమంతుడని విశ్వాసిగా ఆమెకు బాగా తెలుసు. ఆమె చేతులను వెనక్కు విరిచి కట్టుచుండగా ఆమె దీనప్రార్థన విని ప్రభుసన్నిధి తనతోనున్నట్లు గ్రహించింది. వారింటిలో నున్న ప్రతి విలువైన వస్తువును తీసికొని వెళ్ళారు. వారింట్లో వాహనాన్ని పట్టుకొని వెళ్ళిపోయారు.

జాన్ గారి భార్య నెమ్మదిగా కదులుచూ డ్రస్సింగు బల్లపై నున్న కత్తెరను అందుకున్నది. ఆ చీకట్లో త్రాడు కోసుకొని తన భర్తకోసం వెదికింది. జాన్‌గారు వారి యింటి సమీపంలో గల తుప్పలలో స్పృహతప్పి పడిపోయి కన్పించాడు. వారి వాహనాన్ని చెట్టుకు ఢీకొను ప్రమాదమెదుర్కొన్నందున తాళంతో సహా వదలి పారిపోయారు. ఆమె వెంటనే ఆ కారు తాళం తీసుకొని శ్రమతో జాన్ గార్ని కారులో ఎక్కించుకొని దగ్గరలోనున్న ఆస్పత్రికి తరలించింది. టాలి ప్రాంతము పల్లెటూరైనందున వైద్యము

కష్టమగుటే వారి స్నేహితుడైన రాయన్ పట్టనణమునకు తీసుకొని వెళ్ళారు. అద్భుతంగా అందరి ప్రార్ధనల ఫలితంగా జాన్‌గారు మూడు రోజుల్లో స్వస్థత పొందారు. నైరోబీలో మంచి వైద్యాన్నం దించారు. జాన్ తుంటిభాగం నుండి కాళ్లవరకు 15 కొరడాదెబ్బలచే పెద్ద గాయాలు ఏర్పడగా అద్భుతంగా నరాలేమీ తెగిపోలేదు.

అంతలో రెండు ప్రాముఖ్యమైన సంఘటనలు సంభవించాయి. పత్రికా విలేఖరులు గమనించి సమాచారము తెలిసికొన్నారు. పోలీసులకు తెలియజేశారు.దొంగలైన తొమ్మిది మందిని చెరపట్టి జైలులో నుంచారు. కెనడాలో యీ వార్త అగ్నివలె వ్యాపించగా క్రీస్తు అనుచరులెందరో వీరి ఆరోగ్యము కొరకై సొమ్ము సేకరించి పంపారు. (30 వేల డాలర్లు) 15 లక్షల రూపాయలు సమకూరాయి. వారి బంధువర్గాల నుండి, అమెరికా నుండి సంపూర్ణ స్వస్థతకై ప్రార్ధించి విమానంలో ప్రయాణించి చేరి ఆదరించారు. ఆ తర్వాత 3 వారాలలో వారి ప్రాంతాన్ని తిరిగి చేరుకున్నారు. వార్తాపత్రికాల వారు వెంటపడి వీరి శ్రమను ప్రజలకు తెలియజేశారు. దేవుడు వృద్ధులైన వారిని సంరక్షించిన విధము బట్టి స్తుతించారు. రెండు దేశాలలో జాన్ దంపతులపై దొంగలు చేసిన దాడిని బట్టి ఆశ్చర్య పడిన విషయమేమనగా వారు శత్రువులను క్షమించుటయే. క్రీస్తు సిలువలలో చేసిన గొప్ప కార్యమేమనగా వీరేమి చేయుచున్నారో వీరికి తెలియదు. వీరిని క్షమించాలి. వారి బాధను మరిచి వెంటనే క్షమించే గొప్ప హృదయము వారికెట్లు కల్గింది? క్రీస్తు ప్రేమవారిని బలవంతం చేసి వారికి క్రీస్తును పూర్తిగా అనుకరించ దగ్గ అనుచరులైనం దునే ప్రతి విశ్వాసి నుండి క్రీస్తు కోరే గొప్ప లక్షణమే క్షమ.

వారి జీవితాలలో జరిగిన గొప్ప అనుభవాలే క్షమించే విలువైన పాఠాల్ని నేర్పించాయి. వీరికి బిడ్డలు లేనందున ఒకమ్మాయిని పెంచుకొని ప్రేమతో చూచిననూ, ఆమె 14వ యేట మీ ప్రేమ నాకు వద్దని యింట్లో నుండి పారిపోయింది. యీ సంఘటన వల్ల ఆమె వృద్ధులను చేరి క్షమించమని అడిగి వారిని ప్రేమించుట మరొక అద్భుతమని అనుకొని జాన్ దంపతులు దేవుని ఘనపరచి స్తుతించారు. జాన్ గారి భార్య ఏ రీతిగా యితరులను క్షమించగల మానసిక గాయలనుండి విడుదల పొందుట ఎట్లో ఆఫ్రికా వెళ్ళకముందే తెల్సుకోగలిగింది. ఆమె నేడు 67 సంవత్సరాల వృద్ధురాలు. క్షమించుట నా జీవితంలో అతి ప్రాముఖ్యత సంతరించుకొని ప్రశాంతతని ప్రసాదించింది అని ఆనందంగా తెల్పింది.



క్షమించక పోవడం యితరుల కన్నా ఆ భావం మనకే హాని చేస్తుంది. మానని గాయంగా బాధిస్తుంది. పదే పదే మన గుండెలో అలజడిని రేపుతుంది. జాన్‌గారి భావాల్లో చెప్పిన సత్యము అక్షరాల పాటించగల సత్యము.

“జాన్‌గారి మాటల్లో” దొంగలు నన్ను తీవ్రంగా బాధించగా ఆ తర్వాత నా భార్య నన్ను ఆస్పత్రిలో చేర్పించింది. నేను స్పృహను పొందగానే నైరోబీ ఆస్పత్రిలో నేను హాయిగా నవ్వుకున్నాను. దేవుని సన్నిధిని సమృద్ధిగా అనుభవించాను. పగతీర్చుకోవాలన్న చేయ భావాలేమీ నాలో లేవు.” జాన్‌గారి దైవసందేశంలో ప్రతివిశ్వాసి తెలుసుకోగల ముఖ్యమైన నాలుగు అంశాలున్నాయి. వాటిని ఆఫ్రికా వెళ్ళకముందే అలవరచుకొని వారి జీవితాల్లో జీర్ణించుకోగల్గారు. మంచి మాదిరిగా జీవించే క్రీస్తు నమ్మకమైన శిష్యులు వీరే. యితరులలో ఐక్యతతో జీవించడము ప్రతి పరిస్తితుల్లో ఆశాభావంతో జీవిస్తూ వుండాలి. దేవుని యందలి ఆనందంతో ఎల్లప్పుడూ ఆనందించాలి. మరలా చెప్పుకుని ఆనందించండి అన్నట్లు జీవించాలి.

అనుదినం క్షణం దేవుని శక్తి నాకు కావాలి అని కోరికతో అతి సన్నిహితంగా దేవునితో గడుపుట కష్టపడుట.

వీరి జీవితాలలో అత్యవసరమైన జీవితమార్గమై యున్నది అని అన్నారు. వారు కెనడా నుండి కోర్టు తీర్పు నిర్ణయాల సమయంలో ఆఫ్రికా వెళ్ళారు. దుండగులు జైల్లో అతి క్రూరమైన పగతోనే ఉండుట చూచారు. వారిద్దరి క్షమము కొరకు వారు పొందిన బహుమతిగా లభించిన సొమ్ముతో చర్చి కట్టించుటకు

ఆఫ్రికాలో స్థలము కొన్నారు. అనాధ శరణాలయము స్థాపించదలచారు. ఒక పాఠశాల, పొలాలు కొనుట వల్ల పోషణ సులభము. యీ విధమైన సంక్షేమ కార్యక్రమాలకై వారి స్వంత డబ్బు వెచ్చించి, కెన్యా చర్చి వారు దానిని అభివృద్ధి కార్యక్రమాల్లో సక్రమంగా నిర్వహించుటకు వారికి అప్పగించి తగిన ప్రోత్సాహం, సలహా సంప్రతింపులు అందజేస్తూ దేవుని సేవ చేస్తున్నారు. అంతేకాదు. కెన్యాకి తరచుగా వచ్చి వారిని బాధించిన దొంగ లను దర్శించేవారు. జాన్‌గారు చెప్పినదేమనగా “నేను జైలులో నన్ను బంధించినవారిని చూచుటకు వెళ్ళాను. వారిలో 5 మందిని కలిసాను. వారి

ఉనికి, వారి కళ్ళల్లో క్రూర త్వాన్ని చూడగనే నా తలవెంట్రుకలు అసహనంతో ఒక్క క్షణంపైకి లేచాయి. 20 నిమి షాల సమయంలో ఆ అసహనానుభవాన్ని ఎదుర్కొనుటకు, ప్రశాంతతతో క్షమాభావాలు నాతో రావాలంటే ఎంతో తగ్గింపు కావాలి. ఓర్పుకొరకు ప్రార్ధనానుభవం కావాలని తెలిసింది. పట్టుదలతో చేసిన ప్రార్ధనాఫలితంగా ఆదినాన నన్న బాధించినవారితో ప్రసన్నతతో మెలిగే ధన్యత ప్రభువే యిచ్చారు. ఆ ప్రాంతంలో స్వచ్ఛందంగా సేవలు చేస్తున్న మరొక పాస్టరుగారి సహకారంతో జాన్ గారి సందేశాలు అనుభవాలన్నీ (Swahili) స్వహిలీ భాషలో తర్జుమా చేసి ముద్రించారు. కోర్టు తీర్పు కొరకు అన్యాయమునకు తగిన ప్రతీకారం తీర్చుకొనుటకు రాలేదు గాని జాన్ దంపతులు జీవితంలో నమ్మి ఆచరించగల క్రీస్తు ప్రేమ సిద్ధాంతాలను ప్రేమించుట క్షమించుట క్రీస్తు శిలువలో క్షమను వివరించుటకే వచ్చానని స్పష్టంగా తెలిసి ఆశ్చర్యపరచారు. ప్రార్ధన గొప్ప కార్యాలు చేస్తుంది. జాన్ దంపతుల నమ్మకమైన ప్రార్ధనల ఫలితంగా దొంగలలో ఒకరు క్రీస్తు బాధలు జైలు వారి కందించిన విశ్వాసవీరుల సేవాఫలితంగా రక్షణానుభవం పొందాడు. ఒక్క దొంగలో మార్పు గల జీవితాన్ని బట్టి నేను చేయరాని నేరాన్ని చేసి శిక్షను పొందుచున్నాను. క్రీస్తు నా పాపాల్ని క్షమించాడు. నేను బాధించిన జాన్‌గారు కన్పించగల్గితే క్షమాపణ అడగాలి అని మనస్సులో తలంచి ప్రార్ధించసాగాడు. ఒకరోజు సువార్త బోధించు జాన్ గార్ని చూడగానే ఆయన ప్రార్ధించిన ప్రార్ధనకు దేవుడు జాన్‌గార్ని రప్పించారని తలచి చాల ఆనందించి స్తుతించాడు. దేవుని క్షమకు మార్గం దొరికింది. మిగిలిన ఐదుమంది క్రీస్తును నమ్మి జీవితాలు మార్చుకున్నారు. జాన్‌గారు భార్యకీ విషయాన్ని దూరప్రాంతంలో నన్నపుడు తెలపగా భార్య యిలోసీ కన్నీరు కార్చారు. భయానక దృశ్యం అనుభవించిన జాన్ దంపతులు కోర్టు కేసు పూర్తిగా సమసిపోలేదు. గాని వారి మనస్సు ప్రశాంతతో నిండింది. వారికిట్టి గొప్ప క్రీస్తు మనస్సుతో క్షమించగల అవకాశం యీ దేశంలో కల్గినందుకు దేవుని స్తుతించి ఆనందించుట విశేషమే. "వీరలను క్షమించు తండ్రీ... అనాలి. క్షమయును, స్నేహము ప్రభుకడ నేర్చిన శత్రువులకు భువి లేరన్నా అని పాడు కృప కల్గు గాక. ఆమెన్.



# 12. కుమ్మరి చేతిలో మట్టిని.

**- డోరత్తి, అమెరికా**

యెషయ 64 : 8 : "మేము జిగటమన్ను. నీవు మాకు కుమ్మరివాడవు. మేమందరము నీ చేతిపనియై యున్నాము."

బాల్యము - పరిచయము : నా బాల్యము చైనా దేశంలోనే గడిచింది. మూడు తరాలుగా అంకితభావంతో దేవుని సేవించే కుటుంబంలో పెరిగాను. క్రైస్తవుల హింసలను గమనించి, హింసలలో నిలచి, శ్రమ, బాధ, జైలు జీవితము, ఆకలి బాధలు, అపజయాలు, విజయాలన్నీ చవిచూచాను. చాలా దారుణ హింసలో క్రీస్తుని దాసులముగ సేవిస్తున్నాము. క్రైస్తవ విశ్వాసులను ఉద్యోగాలు తొలగించుట స్కూల్లో చదివేవారిని బంధించుట యిళ్లు తగులబెట్టుట అవమానాలుండేవి. స్వంతవారే వెలివేసేవారు. 14 సంవత్సరాలుగా లేబరు క్యాంపులో ఫ్యాక్టరీ పనిమనిషిగా హింసలపాలు చేసి మతద్రోహిగా ఒప్పుకోమనేవారు. డోరతి ఎదుర్కున్న శ్రమలన్నీ ఆమెను కుమ్మరి చేతిలో మెత్తని సున్నితమైన మట్టిగా మలిచి మంచిపాత్రగా మార్చాయని అంటారు. నా దృష్టిలో గొప్పసాక్షిగా జీవించాలంటే అతి కఠినమైన గొప్పశ్రమల మార్గంలో దేవుడు ఎన్నుకొని తర్ఫీదు చేస్తాడు. నేడు ఎన్నో దేశాలలో క్రీస్తు ప్రేమను ప్రకటించే ధన్యతనిచ్చారు. శ్రమతో ఆత్మీయనేత్రాలు తెరువబడి క్రీస్తు దర్శనాన్ని గ్రహించేదాన్ని. శ్రమతో రక్తం కన్నీరుగా కాలిన క్షణాలతో పాటు ఆనందబాష్పాలు చవి చూచాను. నేడు వర్జీనియాలో స్థావరము ఏర్పరచుకొని క్రిష్టియన్ ఎయిడ్ మిషన్ చైనా విభాగం సేవార్ధము బైబిలు సంస్థలు, సంఘ పరిచర్య ద్వారా చైనాలో బైబిళ్లు అందుకొనే కృప పొందుతున్నారు. భక్తుల జీవితాలు విశ్వాసికి మూలబలం వివిధ హింసానుభవంలో స్వనీతిని త్యజించి గొప్ప పాపిననే గ్రహింపు పొందాను. కలల ద్వారా కొన్ని సత్యాలు తెలుసుకున్నాను. "వినికిడి చేత నిన్ను గూర్చిన వార్తను వింటిని. అయితే యిపుడు నేను కన్నులారా నిన్ను చూచుచున్నాను. ఆవగింజంత విశ్వాసాన్ని ప్రభువు నాలో నుంచారు. గొప్ప వృక్షంగా పెంచారు. నేనైతే దేవుని కృపవల్ల నేడు సేవలో సాగిపోతున్నాను. గతంలో 1966 నుండి 1976 వరకు రెడ్ గార్డులచే కల్చరల్ రివల్యూషన్ రోజుల్లో శ్రమల్లో దేవుడే మాకు తోడుగానున్నారు. అంకింతభావం గల భక్తితో నా తల్లిదండ్రులు అల్లారుముద్దుగా నన్ను పెంచారు. మా నాన్నగారి పేరు

డేవిడ్ చాంగ్. అతి పేదరికం అనుభవించారు. క్షయ వ్యాధిగ్రస్తుల య్యారు. సరియైన పాఠశాలలు లేవు. బౌద్ధుల పాఠశాలలో నేర్పే చదువు అందుకున్నారు. చైనా మాంక్స్ వద్ద చూనా సంస్కృతి, ఫిలాసఫీ వైద్యం తెలుసుకోగల్గారు. మేధావిగా 14వ యేట అమెరికా మిషనరీ స్కూల్లో ప్రవేశం సంపాదించారు. క్రీస్తు బోధలు 1807 సంవత్సరంలో ఆరంభం అయ్యాయి. టోక్యోతో పారిస్‌లో లా పూర్తి చేసారు. ఎన్నో డైరీలు, పుస్తకాలు రచించారు. కానీ అవన్నీ శ్రమల కాలంలో కాల్చబడ్డాయి. మా తాతకు మా నాన్న ఏకైక పుత్రుడగుటచే 16వ యేట అందమైన అమ్మాయి ధనవంతురాలిలో వివాహం చేయగా 19 సంవత్సరాల్లో 5 మంది సంతానము కల్గారు. నాన్న భార్య మరణించింది. ఆ తర్వాత చైనా చేరి, జడ్జి పదవి చేపట్టారు. 1937లో జపానువారు దండెత్తగా శ్రమలు ఆరంభమయ్యాయి. మా నాన్న అమెరికా నుండి చైనా చేరిన విద్యావంతురాలును రెండవ వివాహం చేసుకొన్నారు. ఆమె చెల్లి డాక్టరుగా అవివాహితగా ఎంతో సేవచేసి సువార్త సేవ వల్ల అనేకులు విశ్వాసులుగా మార్చింది. మా నాన్న రెండవ భార్య మిరియాంకు డోరతి పేరుతో నేను పుట్టాను. ఆమెకు డేవిడ్ అనే పేరు గల భర్త కావాలని ప్రార్థించగా 1931లో నాన్నగారితో పరిచయం దైవ సంకల్పం. ఆస్థి లేకపోయినా ప్రేమిస్తానని మాట యిచ్చిన నాన్నతో సుఖజీవనం సాగింది. చాలా ఆస్థి తెచ్చింది. నా తర్వాత ఇద్దరు చెల్లెళ్ళు పుట ్టారు. నాకన్నా మారుటి పిల్లలను ప్రేమలో చూచింది. నాన్న జైలుపాలయియ్యారు. అమ్మ ఆస్థి అంతా ఖర్చుపెట్టి ప్రేమతో చూచింది. అమ్మతో నేను చేసిన సేవను బట్టి ఆసక్తి గల చిన్నారి సహా పరిచారకురాలనే వారు.

విద్యాభ్యాసం : 1947లో టియాంజిన్‌లో హైస్కూలు విద్య ముగించి మెధడిస్టు వారి ద్వారా తర్ఫీదు పొందాను. జపానుల పెత్తనం సాగేది. కమ్యూనిష్టు సిద్ధాంతాలను వ్యతిరేకించినందుకు మా నాన్న జైలు పాలయ్యారు. సంఘాలన్నీ చెదరిపోయాయి. మా నాన్న దూరమయ్యారు. ఎక్కువ ప్రార్థన వాక్యధ్యానంలో గడిపేవారము. హింసా కాలంలో బైబిలు సత్యాలు బాగా అర్థం అయ్యేవి. రహస్య ప్రార్థనలు కూడికలు ఆరంభమయ్యాయి. 1953-55 కాలంలో డాక్టరు కోర్సులో చేరాను. బీజింగు ప్రాంతంలో చర్చికి వెళ్ళి పరిశుద్ధాత్మతో నడిపించబడిన సంఘంలో అందువల్ల ప్రభువని ధ్వజంగా నిలిపిన సంఘం నేటికీ స్థిరంగా ఉంది. ఎందరో మిషనరీలు తండ్రి జైలుపాల య్యారని క్రీస్తుని బట్టి మమ్ములను ప్రేమించేవారు. మా నాన్న విశ్వాసాన్ని అనుకరించేదాన్ని. అదే ఆత్మీయంగా ఎదుగుటకు సహకరించింది. దేవుని సాహచర్యమనే తీయని అనుభవంతో దేవుని ద్రాక్షతోటలో వనవారమని గ్రహించాను. కానీ తోడేళ్ళు గొర్రె చర్మాన్ని ధరించి మోసగిస్తారని తెలుసుకోలేదు. నా తలాంతులనుపయోగించి దైవాశీర్వాదంతో తల్లిని మించి సేవ చేయాలని ఆశించేదాన్ని. ఆ మనస్సును నేడు దీవించి వేలాది అనాథలకు ఆశ్రయమయ్యాను. నా భర్తను గూర్చి చాలా నియమాలు పెట్టుకున్నాను. దేవుని చిత్తంకై ప్రార్థించాను. మా నాన్న జైలు పాలయ్యారని ఆయన బిడ్డగా నన్ను కూడా జైలు పాలు చేశారు. మా నాన్న గుండె జబ్బుతో బాధపడేవారు. జైలులో ప్రార్థించేవారు. చాలా బలహీనమయ్యారు. అవిశ్వాసులతో విజ్జోడుగా వుండరాదని నమ్మాను. శోధనలు జయించాను. ఒక ఇంజనీరు నన్ను పెండ్లాడాలని ఆశించాడు. నేను నా విశ్వాసమును బట్టి జైలుపాలయ్యాయని తెలిసి దూరంగా పారిపోయాడు. మా నాన్నను విడుదల చేసిన తర్వాత తిరిగి 1995 డిసెంబరు 20వ తేదీ 6 మంది సైనికులు బంధించి సంకెళ్ళతో తీసుకొని వెళ్ళుట అమ్మకు పక్షవాతం వచ్చింది. అమెరికా పక్షంగా గూఢచారి అనే నింద వేసారు జనులు మమ్ములను హింసించి చెడ్డమాటలు పల్కినపుడు ధన్యులని క్రీస్తు తెల్పారు. మా నాన్న నిజాయితీ గల విశ్వాసి అని అరిచినా వినలేదు. నన్ను స్కూలు నుండి వెలివేసారు. దుఃఖంతో యిల్లు చేరి నాన్న లేని యింట్లో ఆర్థికపరిస్థితి కొరకై చిన్నపనిలో చేరాను.



ఇస్లాముల యింట్లో పనిమనిషిగా పిల్లల పోషణ చేస్తూ వారి పాటలతో క్రీస్తు పాట లు కలిపి పాడేదాన్ని. యేసేబు వలెనమ్మకంతో ఉండగా జీతం పెంచారు. ఒకరోజు నన్ను కూడా మానాన్న మతద్రోహి అని నన్ను కూడా 917 నంబరు ఖైదీగా చేసారు.

జైలు జీవితం : గొప్ప నేరాలు చేసిన ఖైదీల మధ్య నన్నుంచారు. 20 సంవత్సరాల జైలు జీవితంలో మొదటి రాత్రి ఎలుగెత్తి ఏడ్చి ప్రార్థించాను. నా దుఃఖ దినాలు ఆరంభమయ్యాయి. నీచాతి నీచంగా కష్టాలపాలు చేశారు. బాల్యంలో నేర్చుకున్న పాటలు పాడుకున్నాను. నా జీవితంలో తుఫాను చెలరేగింది. గాఢ చీకటిలో సముద్రయాత్రలో భయంకర అలల తాకిడిచే భీతురాలనై యుండగా నేనాయన వస్త్రపు చెంగును గట్టిగా పట్టుకున్నాను. ప్రభుని చేతుల్లో దిక్సూచి ఉంది. దారిచూపే జి.పి.యస్. పటములు నన్ను

ఓర్పులో ఒడ్డు చేర్చు క్రీస్తు నా నావికుడు. దైవచిత్తంతో ఆదుకోమని ఏడ్చాను.

మొదటి దర్శనము : నా జైలు సెల్ గదిలో చల్లని నేలపై ఒరిగి నిద్రించగా కాలం తెలియరాలేదు. ప్రభువు నన్ను దర్శించారు. చీకటిగది కాంతివంతంగా వెలుగుతో నింపబడింది. ఆ వెలుగులో గోడపై పట్టి కన్పించింది. సినిమా స్క్రీను వలె గెత్సెమని వనంలో మోకరించి రక్తము చెమటగా కారుచున్నట్లుగా చూచాను. నీచిత్తమే సిద్ధించుగాక అని ప్రార్థించిన దృశ్యాన్ని చూచాను. గొప్ప వెలుగు నా ముఖంపై పడింది. నా వెనుక చీకటి వున్న అరణ్యాన్ని చూచాను. క్రీస్తు కాళ్ల వద్ద శిష్యులు నిద్రపోతున్నట్లు చూచాను. నా దర్శనంలో సినిమా వలె మనుష్యులు కదలుట చూచాను. క్రీస్తు తండ్రితో సంభాషించుటను చూచాను. వెంటనే ప్రార్థనలో క్రీస్తును ప్రశ్నించాను. "ఈ దర్శనం నాకెందుకు చూపుచున్నారు? "నా ప్రియబిడ్డా, నాకు ఆరోజు గెత్సెమెనెలో ప్రార్థించగా నాకు తోడెవరూ లేరు. నేను నీకు తోడుగా యిపుడు నీకున్నాను." ఈ మాటలు నాకు ఎంతో ధైర్యం ఆదరణనిచ్చాయి. ఆ స్పర్శతో ఊరట పొందాను. కానీ మరలా ప్రశ్నించాను. నేను చాలా చిన్నదాన్ని. ఒంటరిదాన్ని. ఎలా భరించాలీ శ్రమల్ని? ఆత్మీయంగా బాల్యదశలోనే ఉన్నానయ్యా. అని ప్రార్థించాను. క్రీస్తు పెదవుల కదలికను స్పష్టంగా చూచాను. "నీవెన్నడూ మరువరాదు. నేను నీతోనే వున్నాను." చాలాసేపు ఏడ్చాను. ఆ తర్వాత నిద్రించాను. జైలులో వుండగా ప్రక్కనున్న 150 నంబరు వృద్ధ స్త్రీ సలహా యిచ్చింది." అమ్మా, చిన్న చీటిమీద 917 నంబరులో నున్న నేను క్రీస్తును నమ్మను. అని వ్రాసి కిటికీ గుండా పడవెయ్యి అని సలహా యిస్తారు. ఏదో ఒకటి తినమ్మా, బ్రతకాలిగా అంది. నేను కాథలిక్ విశ్వాసిని. సైతాను ద్వారా మన విశ్వాసానికి పరీక్ష పెట్టి గమనిస్తారు. జాగ్రత్త అని తెల్పింది. మా నాన్న పై నేరాలన్నీ నన్ను ఒప్పుకోమని బలవంతపెట్టారు. బంగారుపళ్ళున్న స్త్రీ గుర్రం ముఖంగల స్త్రీలిద్దరూ నన్ను చాలా బాధించేవారు. భయంకర వ్యాధులు గలవారు, హంతకులు, వ్యభిచారుల వద్ద ఉన్నాను. అందరమూ ఒకే నీరు వాడాలి. అంటువ్యాధుల భయం వెంటాడేది. జాతీయ కరువుకాలంలో 30 మిలియన్ల చైనా ప్రజలు మరణించగా మా భోజనం కోటా తగ్గింది. క్యాబేజీ వ్రేళ్ల సూపు గుర్రాలకు పెట్టే ఆహారంలో మిగిలినది పెట్టేవారు. నల్ల రొట్టె యిచ్చేవారు. మా పనంతా పొలంలో పంట కోయాలి. ఎండలో శ్రమ పడుట భారమైనది. దయ చూపు ప్రభూ అని ఏడుస్తూ ప్రార్థించగా "మోకరించు." అనే స్వరం వినబడింది. క్రొత్త శక్తి ఆవరించగా సకాలానికి కోయగల్గాను. కొందరు స్త్రీలు వ్యభిచార వృత్తి నుపయోగించి జైలు శ్రమలను తగ్గించుకొనేవారు. యోసేబు నిజాయితీ జైలు జీవితం నాకు స్ఫూర్తి నిచ్చింది.

మత్తయి 10 : 32 : నా తిండిని లాక్కొనేవారు. విశ్వాసం వదలాలని బెదిరించగా మనుష్యుల ముందు ఒప్పుకోకపోతే పరలోకంలో దేవుడు నన్నెలా స్వీకరించగలడని నా నాన్న వాక్యం నన్ను బలపర్చేది. ఒకరోజు కొందరు ఆకలితో నుండి పచ్చి మాంసం తినుట చూచి నేను కూడా కొంచెం తిన్నాను. దొంగతనమని తలంచలేదు. వెంటనే సరిగ్గా ప్రార్థించలేకపోయాను. క్షమాపణ అడిగాను. నా దేవుడు సజీవుడు గనుక ఉదయాన్ని ధైర్యంగా ఎదుర్కొనగలను.

రెండవ దర్శనము : నా జైలు సెల్‌లో తోటివారిని సహించుట చాల బాధించేది. నాకు చర్మవ్యాధి సోకింది. మావో దేవుడని పొగడమని నిర్బంధించేవారు. మీ అంతం మరణము అని అరిచేవారు. సిగరెట్టు వాసనలు బాధించేవి. నాకు ఆత్మహత్య చేసుకోవాలనే ఆశ సైతాను కల్గించగా నిద్రమాత్రలు సేకరించాను. నాబిపి 80/46 చేరింది. గ్లూకోజు వాడాలన్నారు. సెల్‌లో మాట వినబడేది ఒక్కటే. చావే అంతం. చావే అంతం. వెంటనే ప్రభువుదర్శనమిచ్చారు. పెద్దచెట్టు కన్పించింది. క్రింద రాతిచట్రం వున్న బావి వుంది. ధవళ వస్త్రాలు ధరించి కాంతితో క్రీస్తు కూర్చుని ఉన్నారు. స్త్రీ ఉంది. ఆమె సమరయ స్త్రీగా గుర్తించాను. తల్లక్రిందులుగా కుండ పడి ఉంది. నీరు ఒలుకుతుంది. కర్తవ్యం గ్రహించి పాపి సాక్షిగా మారింది. నేను మరనించుట పాపమని సాక్షిగా ఉండుట నా కర్తవ్యమని క్రీస్తు బోధించారు. అంతము వరకు ప్రేమించే నా స్తుతిపాత్రుడు అని పాట పాడుకుని నా సెల్ వారిని తిట్టుకుంటున్నాను. ప్రేమించుట లేదు, కనీసం సాక్ష్యమిచ్చుట లేదని ప్రోత్సహించబడి మంచి నిర్ణయంతో సాగిపోయాను. నీర్సస్థితిలో నిద్రమాత్రలు ప్రక్కనుండగా నన్ను ఆస్పత్రికి పంపారు. ఆ తర్వాత ఎరువు సేకరించే చిన్నపని అప్పగించారు. నాకు విద్య ఉన్నదని తోటివారి తప్పులు వ్రాయుటకు నన్ను నియమించారు. వారి జీవిత గాధలన్నీ దుఃఖపర్చేవి. శ్రమలలో రాటుదేరి తేలిగ్గా చెప్పుకొనేవారు. నా బాల్యం దైవ భయంగల తల్లిదండ్రుల పెంకము బట్టి దేవుని స్తుతించేదాన్ని. మారుటి తల్లిదండ్రులు, అన్నలు అత్యాచారాలకు బలైన వారున్న

ఖైదీల దీనగాధలు ఆత్మాభిమానం, ఆత్మసంరక్షణ గూర్చి తెలియని వారు, శరీరాన్ని అమ్ముకుంటే డబ్బు వస్తుందనే పేదలు, విద్యావిహీనులున్నారు. దుష్ట సహవాసంలో దొంగతనం నేర్చుకున్నారు. రోడ్డుపై రొట్టె దొంగిలించి జైలు పాలయ్యారు. భర్తల బాధల్ని తట్టుకోలేక భర్తలను హత్య చేసినవరున్నారు. కమ్యూనిస్టులు పట్నాలలో సుఖానికి అలవాటుపడి భార్యలను వదలివేసిన ఒంటరి భార్యలు ఎదురు తిరిగి జైలు చేరారు. వారి హృదయ విదారక గాధలు గుండెల్ని పిండే బాధ కల్గించేవి. క్రీస్తు యేసు దివ్యప్రేమ తెలియని వారెందరో అభాగ్యులున్నారు. అనేకులము గ్రుడ్డివారుగా తోటివారి బాధల్ని చూడలేనివారిగా నున్నాము. నా ఆత్మీయ పొరలు క్రీస్తు తొలగించారు. క్రీస్తు ఏసుకు గల ఈ మనస్సుతో తోటి వారి బాధల్ని గ్రహించే పెద్ద మనస్సు నాకు జైలులో ప్రసాదించారు. హల్లెలూయ ఒకప్పుడు అసహ్యించుకొన్న వారంతా ప్రేమకు అర్హులుగా గ్రహించాను. జైలు జీవితంలో మార్పు లేదు గానీ నా మనస్సులో మార్పునిచ్చారు. స్వనీతి పగ, కోపం, ద్వేషం నాలో తొలగించారు. నాలో మార్పు చూచి 917 నంబరుకు పిచ్చి పట్టిందన్నారు. నాకు పేడ సేకరించే పనిలోనుండగా అమ్మ బాల్యంలోనే నేర్పిన పాటలు ఆహ్లాదపర్చేవి.

"ప్రభూ, నా చేయి పట్టి నడిపించండి. నీవెంతో మహనీయమైన, కమ్మని ప్రేమనిచ్చు దయామయుడవయ్యా. అని ఆరాధించేదాన్ని. తగిన గుర్రంపెంట, గేదెపేడ ఎక్కువుగా సేకరించుట చాలకపోతే బాధించేవారు. రోడ్డుపై మోకరించ ఏడ్చేదాన్ని. ఒకరోజు సైకిల్‌పై వెళ్ళే వ్యక్తి కన్పించి "నీవు చాలా చిన్నపిల్లవు. ఏ నేరం చేసి జైలు పాలయ్యావు పాపం." అన్నారు. క్రీస్తును నమ్ముట వల్లనని తెల్పాను. సైకిల్ మీద వ్యక్తి నన్ను చూచి నీకు ఎరువిస్తాను. తప్పు చేయకమ్మా అన్నాడు. ఆయన్ను ఎరువునిచ్చే దేవదూత అని పేరు పెట్టుకున్నాను. వారింట్లో చాలా ఎరువిచ్చాడు. అధికారులు నన్ను అభినందించారు. దేవుని పరిశుద్ధాత్మ శక్తి నాకు తాకింది. గులాబితోటగా సెల్ మారింది. దేవుడు పిచ్చుకనైన నాపై దృష్టి నుంచారు. అంతలో నా ఊపిరి తిత్తులలో కణితి ఏర్పడగా ఆపరేషన్ జరిగింది. మంచి వైద్యం పొందాను. నా రిపోర్టు బాగున్నాయని అభినందించారు. కానీ మా నాన్న దోషిగా ఎంచుట సహించలేకపోయాను. క్రీస్తుకు విధేయత చూపుట నాకు నా తండ్రికి కర్తవ్యము అని ధైర్యంగా తెల్పాను.

ఫాక్టరీలు 14 సంవత్సరాలు జైలు జీవితం : నన్ను (శ్రీలిగీ ఉరితీలి ఇరిదీఖిళిగీ) ఒక ఫ్యాక్టరీలో పనికత్తెగా నియమించారు. నన్ను వదలి పెట్టమని ప్రాధేయపడ్డాను. ఈ ప్రాంతం వదలరాదని శాసించారు. ప్రతి ఉదయము 5 గంటలకు లేచి 4 బస్సులు మారి ఫ్యాక్టరీ చేరాలి. రాత్రి 9 గంటలకు యిల్లు చేరాను. శ్రమ జీవనము నాకు దేవుడే నిర్దేశించారు. అవి 14 సుదీర్ఘ సంవత్సరాల బాధ గల జీవితమే నాకుంది. నా తల్లిదండ్రులతో నా యింట్లో రాత్రివేళ గడిపే ధన్యతకై దేవుని స్తుతిస్తూ అమ్మానాన్న అతి బలహీనస్థితిలో వారిని కౌగలించుకొని రోదించాను. ఎంతో వృద్ధులుగా కన్పించారు. నవ్వులపాలు కబుర్లు చెప్పుకున్నావు. ప్రభువుని నిరాకరించలేదు కదా! అని అడిగారు. ఆదివారాల్లో దైవారాధన ఆనందాన్నిచ్చేది. మా నాన్న జైలు వారి అధీనంలో చెత్త పారవేసే పనులుచేస్తూ రిపోర్టు వ్రాయాలి. ఎవరైనా యిల్లు దర్శిస్తే పోలీసు రిపోర్టు వ్రాయాలి.

నాకు ఫ్యాక్టరీలో బరువైన ఇనుపసామాన్లు మోయాలి. రెయిన్‌కోట్లు కత్తిరించాలి. పొరపాటు రారాదు. హింస తప్పేది కాదు.

రోమా 5 : 34 : శ్రమ, ఓర్పు, నిరీక్షణనిస్తాయి. అనే పౌలు మాట ఓదార్పునిస్తాయి. అంతము వరకు శ్రమలు సహించదలచాను. నా చేతులన్నీ పుండ్లయ్యాయి. స్వస్థతపై ప్రార్థించాను. ఒకరోజు దారిలో పూర్వము విద్యచెప్పిన టీచరు కన్పించి, నన్ను విద్యార్థులే బోధిస్తున్నారని ఉద్యోగం మానివేసానని పేదరికంలో నున్నాననగా, నా దగ్గర సొమ్ము యిచ్చి ప్రేమించాను. నా అమ్మ నాకా ప్రేమనివ్వడం నేర్పింది. ఆ రోజుల్లో శత్రువులు మా యిల్లు కాల్చారు. మా అమ్మ ముఖం కాలింది. మా ఖరీదైన వస్తువులన్నీ కాలాయి. మమ్ములను చిన్నగదిలో బందీలుగా చేసారు.

యోహాను 14 : 27 : నా శాంతి మీకిస్తానన్న మాట ఆదరించి మా కన్నీ పోయినా మా గుండెల్లో నిండి వ్రాసుకున్న వాక్యాలు చెదరిపోనివి కదా! మా విశ్వాసం కాపాడుకున్నాము. ఈ హింసలలో ఎందరో మరణించారు. ఆత్మహత్యల పాలయ్యారు. నిజ క్రైస్తవులు క్రీస్తు మహిమ కొరకు ఆకలిదప్పులు గలవారై పౌలు సీలల వలె పాటలు పాడగలరు. నీవుంటే చాలు. యేసయ్యా అని పాటలు పాడేవారం. మాకు తెలిసిన స్త్రీ జైలులో పరిచయం కాగా నీకెలాటి భర్త కావాలని అడుగగా, క్రీస్తు ప్రేమ కొరకు శ్రమలు ఎదుర్కోగల భర్త కావాలి అన్నాను. 1967 ఏప్రిల్‌లో ఒక మంచి వ్యక్తిని పరిచయం చేయనా అని అడిగింది.

ఫ్రెడ్డీలో పరిచయం – వివాహం : ఒకరోజు క్రొత్తవ్యక్తి ఫ్రెడ్డీతో కలిసి మాట్లాడగా ఎంతో ప్రేమ పరిచయం గలవాడిగా దగ్గరయ్యాడు. మా యిద్దరి బాల్యం, ఒకేరీతిగా భక్తితో గడిచింది. యిద్దరి తల్లిదండ్రులు విద్యావంతులు చైనా వచ్చి సేవ చేయువారే ఫ్రెడ్డీ తల్లిదండ్రులు వై.ఎం.సి.ఎ.కు ప్రెసిడెంటుగా ఉండేవారు. చాలా నిజాయితీ గలవారు, తీయని సంభాషణ గల ప్రేమమయులు. మా యిద్దరి ప్రేమ పెరిగింది. ఉత్తరాలలో ప్రేమను వ్యక్తపరిచేవారం. ఫ్రెడ్డీ జియాలజీ, వృక్ష జంతు శాస్త్ర సంస్థలో పనిచేసేవాడు. నా భర్తలో కావలసిన ఉన్నతాశయాలున్నాయని మా నాన్న ఆనందించారు. క్రీస్తు సంఘ విస్తరణకై నా భర్తకు ఆసక్తి ఉందని గ్రహించి వివాహం నిర్ణయించారు. ఒకసారి ఒక గులాబీ, జ్యూస్ బోటిల్ నాకు అందించి నాపై ప్రేమను తెలుపుట నన్ను ఎంతో ఆనందపర్చింది. 1967 అక్టోబరు 24 తేదీ వివాహం జరిగింది. నావివాహంలోమంచి ఫ్రాకు రింగుపూలు లేవు. చర్చి లేదు. పాస్టరు లేదు. సంగీతం లేదు. సందడి లేదు. రెడ్‌గార్డులు వచ్చి భోజనం స్వాహాచేసారు. మా వదినగారు ముందుగదిలో చాటుగా ముందురోజు దాచిన ఆహారం మాకు ఆధారమయింది. కొందరి బంధువుల సమక్షంలో వివాహం జరిగింది. వంట గదిలో మొదటిరాత్రి ఆనందంగా గడిపాము. దేవుని సంపూర్ణ సమగ్రప్రేమ యిదేనా అని ప్రేమగీతాలు పాడాము. చైనాలో ఒక సామెత ఉంది. 30 సంవత్సరాల లోపు వయస్సు వారు భాగ్యవంతుడైన తండ్రిని చూచి కుమారుని గౌరవిస్తారు. 30 సంవత్సరాల తర్వాత సమర్థులైన కుమారుని చూచి తండ్రిని గౌరవిస్తారు. ఎంతో పేదరికాన్ని బాధల్ని దూషణ నిందలన్నీ మా యిల్లు శత్రువులు స్వాధీనం చేసుకొని బయటకు త్రోసివేసారు. అంతా ఎక్కడకు వెళ్తున్నారని పక్కవారు ప్రశ్నించగా చిన్న యిల్లు చేరాము.

కుటుంబ జీవితం : నా భర్తగారు ఫ్రెడ్డీతో హనీమూన్ వంటి జీవితం లేదు గానీ 1968 ఆగస్టులో శత్రువులు నా భర్తను తన విశ్వాసాన్ని బట్టి జైలు పాలు చేసారు. నా గుండె పగిలింది. భర్త ఎడబాటు, ఆయనకు శ్రమలో కాలు విరుగుట వల్ల విడుదల చేసారు. రాత్రి కోసం నా కొరకు కనిపెట్టేవాడు. గర్భవతినయ్యాను. ఆనందించాము. వెంటనే గర్భస్రావం కల్గింది. 1970లో నా భర్త పని మారింది. కూలీపని యిచ్చారు 1971లో తిరిగి గర్భవతి నయ్యాను. నా అధికారి నాపై జాలిపడి చిన్న పనులిచ్చారు. కవల పిల్లలు కల్గారు. 1972లో జోసెఫ్, దానియేలు పుట్టారు. మా చీకటి జీవితాల్లో వెలిగే నక్షత్రముగా



నుండిఉనని యోసేబు, దానియేలు అనగా ఆనందం యిస్తాడు. నా బిడ్డలను అమ్మానాన్న చెల్లి పోషించారు. పిల్లలు జైలులో నాన్నకై ఏడ్చేవారు.

రోమా 12 : 19 : శత్రువులు బాధలలో పగతీర్చుట నా పని ధైర్యం దొరికేది. మూడవ దర్శనము : నా భర్తకొరకు ప్రార్థించగా ఒక పెద్ద భవనాన్ని దర్శనంలో చూచాను. సైను బోర్డు ఉంది. దారిలేదు. అన్ని గదుల్లో గంటలున్నాయి. ఎలుక కన్పించింది. బలంగా ఉంది. ముద్దుగా ఉంది. మా అమ్మ అర్థం తెలిపింది. 1936లో నీ భర్త జన్మించాడు. నీ భర్త ఎలుకగా ఆరోగ్యంగా చూపించారని తెలిపింది. జైలులో తోటి సహచరులుగా నా భర్తకు డాక్టరు లభించాడు. ఆరోగ్యం కల్గింది. నా కుమారులు తండ్రిని మర్చిపోయారు. నాన్నను డాక్టరై చూస్తానా? అనేవాడు నా భర్తకు 15 సంవత్సరాలు జైలు శిక్ష పొడిగించారు.

నాల్గవ దర్శనము : పిల్లలకు స్కూలు వెళ్ళు సమయము వచ్చింది. మాకు తెలిసిన ఉపాధ్యాయుని పిల్లలకు విద్య నేర్పుటకు సాహసించింది. 1978లో మంచి కలలో నా భర్త విడుదల చూచాను. నాకు 2 రోజులు సెలవిచ్చారు. నా భర్త గూర్చి తీర్పులో అన్యాయంగా జైలు పాలుచేయగా 15 వేల డాలర్లు అందించారు. నా పిల్లలను చూచి నా భర్త ఆనందించారు.

క్రమంగా చైనా అధికారులంతా మా అందరిపై మోపిన అభియోగాలు వ్యర్థమైనవని విడుదల చేస్తూ తిరిగి గౌరవించసాగారు. 20 సంవత్సరాల తర్వాత ఎందరో విశ్వాసులు స్నేహితుల ఆనందకరమైన కలయికలో ఆనందంతో దేవుని స్తుతించాము. మా నాన్న ప్రభువు సన్నిధి చేరారు. తన మరణం గూర్చి ఆయనకు కలిసి మమ్ము ధైర్యపరచారు. చైనాలో సేవ ప్రోత్సహించారు.

శత్రువుల ముందు ఆహారమందిచ్చారు : 1980లో ఎందరో ప్రముఖుల సమక్షంలో శత్రువుల ముందు గొప్ప మీటింగు ఏర్పాటు చేసి నన్ను ఆప్యాయంగా హింసించి బాధించినందుకు క్షమాపణ కోరి నాకు మాట్లాడుటకు ప్రత్యేక సమయాన్నిచ్చారు. నావలె హింస ఎదుర్కొన్న వారంతా నాముందు సీట్లలో నిలిచివున్నారు. దూరప్రాంతాల నుండి 100 మంది ప్రముఖులు ఆహ్వానించబడగా నా పేరు పిలిచారు. ఉలిక్కిపడి లేచాను. స్టేజీ చేరాను.

ఆది 50 : 20 : అందరకూ ప్రభువు పేర వందనాలు చెప్పాను. యోసేబు అన్నల నుద్దేశించి చెప్పిన వాక్యాలు నాకు ధ్యాన వాక్యంగా గుర్తు వచ్చాయి. నా స్నేహితులు డెయిజీ లీ అంతా కలిసారు. నా మాటల్ని ప్రశంసించారు. క్రొత్త ఉద్యోగమిచ్చారు. అమెరికాలో విద్యార్ధి వీసాలో ప్రవేశార్హత పొందాను. భర్త పిల్లలను వదలి అమెరికాలో ట్రయినింగు పూర్తి చేసాను. నా తండ్రి మాటలు నాకు స్ఫూర్తినిచ్చాయి. అమ్మ కూడా మరణించింది. నేను పాడినపాట, నేను చెప్పిన సాక్ష్యము టి.వి.లో ప్రచురించారు.

5వ దర్శనము : అమెరికా లింకన్ సిటీలో మొదటి వరుసలో కూర్చున్నారు. క్రైస్తవులు, చైనీయులు అమెరికా వారున్నారు. ఒక పెట్టెలో చిన్నవాడు నవ్వుతూ కన్పించాడు. గొప్ప వెలుగు కల్గింది. ఆకాశం పైకి మెట్లు కన్పించాయి. ఒక గొప్ప కాంతితో ఒక వ్యక్తి క్రీస్తు వలె నుండగా మెట్లు దిగాడు. ఆ పెట్టెను పైకి మోసుకొని వెళ్ళుట చూచాను. పాస్టరుగారి మాటల్లో "అమ్మా, యిది క్రైస్తవ కర్మాగారము. ఎన్నో అవమానాలు ఎదుర్కోవాలి." అన్నారు. నాకు 1987లో కంటి ఆపరేషను చేసారు. నా భర్త నన్ను తిరిగి అమెరికా చేర్చారు. అమెరికాలో సన్మానసభలో సాక్ష్యాన్ని తెలిపాము. నా బిడ్డలతో అమెరికాలో నివసించే ధన్యత కల్గి దేవుని స్తుతించాను. వర్జీనియాలో విశ్వవిద్యాలయంలో రెస్టారెంటు ఆరంభించి చైనా విద్యార్ధులకు సహాయపడ్డాము. విద్యార్ధుల పిల్లలకు పే కేరు ఆరంభించాము. ఫ్రెడ్డీ గొప్ప ప్రసంగీకుడై విజిటింగ్ ప్రీజరుగా ప్రపంచ ఖ్యాతి పొందుచున్నారు. మలేషియా, సింగపూర్, ఇండోనేషియా ఆస్ట్రేలియా, బ్రెజిల్, అర్జెంటీనా ఫిలిప్పైన్‌లో సేవ వర్ధిల్లుతుంది.

మత్తయి 9 : 37 : కోత విస్తారం. పనివారు కొద్దిమంది బైబిలు స్కూళ్ళు క్రమశిక్షణ, అనాధ శరణాలయాలు స్థాపించాము. ఏమాత్రం యువతని మట్టిని, ఆయన తన స్వరూపంలోకి మార్చారు.

చదువరీ. నా సాక్ష్యం మిమ్ములను దేవుని చిత్తంలోకి మార్చగలదని నా ప్రార్ధన. సర్వచిత్తంబు నీవేనయ్యా. స్వరూపమిచ్చు కుమ్మరివి నీవేనయ్యా. హల్లెలూయా.





## 13. "క్రీస్తు యేసుకు గల ఈ మనస్సు ఉందా?"

**- ఆనీ, లిజి**

(మత్తయి 11:29) "నేను సాత్వికుడను, దీన మనస్సు గలవాడను."

అది 1960 జూలై నెల 3వ తేది, నా జీవితంలో మరపురాని రోజు. ఒక సనాతన సాంప్రదాయం గల కుటుంబంలో 5 మంది బిడ్డలకు తల్లిగా యింటి పనులలో జీవించిన కాథలిక్ కుటుంబీకురాలిని. మాస్, ప్రార్ధనలు, ఆచార ప్రార్ధనలు శ్రద్ధగా చేసేవారము. ఒక రోజు యింటిపనులు చేస్తుండగా, కొందరు విశ్వాసులు పాస్టర్లు కారులో వచ్చి యింటి తలుపు తట్టారు. వీరి యిల్లు అమెరికాలో న్యూ ఓర్‌లీన్స్ ంజీజిలిబిదీరీ, బ్రిడ్జి ప్రక్కన స్టీవ్, జోహన్నా, రోస్, స్టీవెన్, ఎలిజబెల్, జూసెఫ్‌లతో ఆనందంగా జీవించేవారు. యింటికి వచ్చిన వారిని చూచి చాలా ఆశ్చర్యపడ్డాను. మిన్ని అనే పాస్టరు భార్య క్రొత్త పాస్టరును తప్పక మా యిల్లు దర్శించి ప్రార్ధించాలని కోరిందట. మిన్నీకి సుపరిచితంగా నా పెద్ద అమ్మాయి జోహన్న బాగా తెలుసు.

ప్రభువుపేర జరిపే సండేస్కూలు నారుమడిగా బాలబాలికలో విశ్వాస బీజాలు అంకురమై వారి భావి జీవితాల్లో గణనీయ మగుసేవ చేయు ప్రార్ధనా పరులుగా సాక్షాలు కోకల్లలు.

అదీరీతిలో జఔఐ కార్యక్రమము ద్వారా నా పాప క్రీస్తు ప్రేమకు ప్రభావితమైంది.

"పఠింప శ్రేష్ట గ్రంథం బైబిలు అనుదినంబు చదివినా నెనరుతోడ నడుపును, ఓ పఠింపశ్రేష్ట గ్రంథం బైబిలు యీ పాట యిష్టపడి బైబిలు చదివేది. నా సంఘంలో బైబిలు చదివే అవకాశంలేదు. పెద్దలు చెప్పింది వినాలి. మీరు స్వయంగా చదివిన బైబిలు మీ కర్ధంకాదనేవారు వేరే ఆరాధనలలో పాల్గొనుట నేరంగా భావించేవారు. నా పెద్దమ్మాయి రహస్య విశ్వాసిగా ఉపవాసంలో కన్నీటితో ప్రార్ధించుట కారంభించింది.

తాను పొందిన రక్షణా నందం అందరూ పొందాలని చాలా తపించేది.

నా పాపకు 15 సంవత్సరాల వయస్సులో నున్న పాప తల్లిగా నా కోసం క్రొత్త పాస్టరు శ్రద్ధగా ప్రార్థించారు. నేను స్వయంగా ఆసక్తితో వారి ప్రార్థనా ఫలితంగా టివిలో ప్రసంగాలు వినసాగాను.

ప్రప్రథమంగా బిల్లీగ్రిహం గారి బోధలు వినుట, వారిని చూచుట సంభవించింది. మన గృహంలో భక్తుల పాదాలు ప్రవేశిస్తున్నాయా? వీరు వస్తూ పోతూ వుంటే ఆ యింటికి దీవెన వుంటుంది. సువార్త ప్రకటించువారి పాదాలు సుందరాలు కద! గతంలో దైవజనులగు యాజకులు మందసముమోస్తూ నది నీటిలో అడుగు మోపిన వెంటనే యార్దాను నది పాయలై దారి యేర్పడిన కథను నా కుమార్తె విన్నది. ఆ భక్తుని శక్తిగల ప్రార్ధన ఆ గృహంలో ఉజ్జీవము రగులట కారంభమైంది. నా జీవితంలో దైవ వాక్యాన్ని వినే భాగ్యం కల్గింది". అందరూ పాపం చేసి దేవుడిచ్చు మహిమను పొందలేక పోవుచున్నారు. క్రీస్తును స్వీకరిస్తే పాపం తీరనిస్తారు. నా హృదయం పాపభారంతో మూల్గింది. ఎడారిగా నున్న నా జీవితం గూర్చి పశ్చాత్తాపంతో క్రీస్తు సన్నిధి కోరాను. క్రీస్తును స్వీయరక్షకునిగా అంగీకరించి తన బిడ్డగా మారాను. టివి పాలుతో నా స్వరం కల్పాను. "ఉన్నట్లు నేను వచ్చెదన్" అక్కడే యింటిలో మోకరించాను. క్రొత్తవ్యక్తిగా లేచాను.

నా బాల్యం ఇటలీ ప్రాంతము. మారు మనస్సు అనే మాట తెలియని ఆచారంలో పెరిగాను. విగ్రహంనకు పూజలు జపాలు చేయుట పరిపాటి ప్రార్థనానుభవం లేదు. 17వ యేట స్టీవ్‌ని పెండ్లాడాను 5 మంది పిల్లలతో సామాన్య జీవితం జీవించాను. ఉజ్జీవప్రార్థనానుభవం నా కుమార్తె ద్వారా అందుకోగల్గాను నా కుమార్తె ప్రార్థనాత్మగల జీవితాన్ని అడ్డంకు లేర్పరచి చాలా బాధించాను. అన్ని అవమానాలు నా కుమార్తె ఓర్పుగా భరించింది. అందరి రక్షణకై ప్రార్థించేది. నేను ప్రార్ధన ద్వారా టివి ప్రసంగం ద్వారా రక్షణ పొందుటను బట్టి నా కుమార్తె చాలా ఆనందించింది. గొప్ప శాంతి సమాధానంతో నా యిల్లు ఆనందంతో నింపబడింది. నా కుమార్తె ప్రార్ధనా ప్రభావంతో చిన్నమ్మాయి లిజి కూడా క్రీస్తును స్వంత రక్షకునిగా అంగీకరించింది. నా గృహంలో క్రొత్త అలవాట్లు మారాయి. నా భర్త స్టీవ్‌లో మాత్రం మార్పు లేదు. తన దైన శైలిలో తన స్నేహితులు బంధువులతో వారాంతరాలు కబుర్లు గాసిప్, భోజనాలుతో అల్లరిగా గడుపుట కిష్టపడేవాడు. బాధ్యత గల రెండు కంపెనీల యజమాని సంఘపెద్ద, నేను ఉజ్జీవంగల బాప్టిస్టు చర్చికి నా కుమార్తెలలో వెళ్ళుట సహించేవాడు కాదు. అందరూ నా భర్త రక్షణకై ప్రార్థించేవారు.

చిన్నమ్మాయి లిజి తను చదువుచున్న కాలేజీలో క్రీస్తును గూర్చి చెప్పుట కారంభించింది. ఆమె సాక్షంలో నిజాయితీ, పవిత్రత, చెప్పుచున్న సువార్తలో రుచిని చూచిన వారు క్రీస్తును ప్రేమించుట కిష్ట పడేవారు క్రీస్తులో గల ఈ మనస్సు, సాత్వీకమైన మనస్సు చూచి ఆశ్చర్య పడేవారు. ప్రభువు మెల్లని స్వరంతో లిజితో మాట్లాడేవారు.



లిజి, నీవు నా కొరకు నీవేమి చేస్తున్నావు ? యిదే ప్రశ్న దేవుడు ప్రతి విశ్వాసిని అడుగుచున్నారని గుర్తించాలి.

యీ రీతిగా పేతురును ప్రశ్నించినట్లు ముమ్మారు అడిగారు. నన్ను నిజంగా ప్రేమిస్తున్నావా, అయితే నా గొర్రెలను మేపాలి అన్నారు.

ఔను ప్రభువా, నా కొరకెంలో త్యాగం చేసావు, నేను నీ కొరకేమి చేయాలో తెల్పండి. అని దీనంగా ప్రార్థించింది.

"లిజి, నీ తండ్రి నన్ను నమ్మలేదు ఆయనకు నా గూర్చి చెప్పాలి" అన్నారు. నా భర్త చాలా మొండివారు. ఎవరి మాట వినరు. ఎలా చెప్పాలి? లిజి దూరంగా చదువుకొనే ప్రాంతం నుండి 2 గంటలు ప్రయాణం చేసిరావాలి. దేవుడు చెప్పిన పని చేయాలంటే కొన్ని యిబ్బందులు, శ్రమలు ఎదుర్కొవాలి – తప్పదు – తన హాస్టలు నుండి వారినాన్నకు క్రీస్తు గూర్చి చెప్పి ప్రార్థించాలని దేవునితో ముందు సంప్రదించింది.

ఆ రాత్రి యిల్లుచేరి సోఫాలో నున్న నాన్న గారి కాళ్ళవద్ద చేరి కూర్చింది. నా భర్త సమాన్యంగా 2 గంటలు ప్రార్థనకు సమయము వెచ్చిస్తూ చనిపోయిన ఆత్మలకై ప్రార్థించుట పరిపాటి. నెమ్మదిగా నా చిన్నమ్మాయి లిజీ వాళ్ళ నాన్నతో మాటలు ఆరంభించింది. "నాన్నా, మీరంటే నా కెంతో ప్రేమ."

మీరు నాకు తండ్రిగా దేవుడిచ్చినందుకెంతో గర్వపడతాను. నేనీమధ్య నిజమైన సత్యారాధన క్రీస్తుకే చేయాలి తల్లి మరియమ్మ ద్వారా కాదు సూటిగా జవాబిచ్చి

దేవుడున్నాడండీ అని చెప్పింది. బైబిలులో నేను సత్యము జీవం, మార్గం అని తెల్పారు. క్రీస్తు సజీవుడు. వ్యక్తి వలె మాట్లాడగలరు. క్రీస్తును రక్షకునిగా అంగీకరించిన వ్యక్తి పరలోక భాగ్యం పొందగలరు. మీరు తప్పక నమ్మాలండీ " అని తెల్పింది. అద్భుత రీతిగా విసుక్కోకకుండా చాలా వ్యగ్గా చెప్పిందంతా విన్నారు. మనస్సు తెరచి ప్రేమగా జవాబిచ్చారు.

అమ్మా లిజీ, " దేవుడు నన్నింత కాలము చాలా దీవించారు. ఎత్తైన స్థలంలో మంచి ఉద్యోగిగా నిలిపారు. ప్రేమగల భార్య, ముత్యాలవంటి బిడ్డలను పొందాను. సుందరమైన యిల్లుంది. కానీ నాలో ఏదో శూన్యమైన స్థానముంది. నాకే అర్థం కాదు" అని దిగులుగా తలవంచారు. ఓనండి నాన్నగారు, అగస్టీన్ భక్తుడు కూడా ఒక వ్యక్తికి దేవుడు నివసించగల్గినంత శూన్యత ఉంటుందని తెల్పిడు. అది క్రీస్తే నింపాలి. యీ మాట విన్న వెంటనే లిజి నాన్న కన్నీరు కార్చారు. ఆ క్షణంలో క్రీస్తును తన ఖాళీ హృదయాన్ని నింపి శాంతిని ప్రసాదించమని కోరారు. ప్రభువు మహాదయవల్ల నా పెద్ద కుమార్తె అందుకున్న వి.బి.యస్ సందేశాల వల్ల రక్షణ పొంది తన యింటి వారమైన తల్లిగా నన్ను, చెల్లిని, నాన్న గారిని రక్షింపబడిన విశ్వాసులుగా ప్రార్థనా బలంతో పొందుకుంది. నేను తల్లిదండ్రులు విశ్వాసులై సేవలో నున్ననూ బిడ్డలు వారి సందేశాలను పెడ చెవిని పెడ్తూ దుష్ట సాంగత్యము మంచి నడవడిని చెరుపుతుందనే సత్యాన్ని వినక భ్రష్టులై తల్లిదండ్రుల హృదయాల్ని శోధిస్తున్నారు.

నా బిడ్డల వంటి ఆత్మ జాలరులు మీ ఇంట్లో ఉన్నారా? రక్షణ స్థిరత లేని ఎన్నో కుటుంబాలు ఆచారాలలో భ్రమలలో ఉజ్జీవమైన దేవుని సన్నిధిలో శాంతి, ఆనందం లేక జీవితాంతం దుఃఖితులుగా జీవించుట విచారకరం. మీలో ఎవరైనా నామకార్థ జీవితం జీవిస్తే వెంటనే ఉజ్జీవంతో గొప్పగా ఆరాధించి వాక్యం సమృద్ధిగా బోధించే సంఘం వెదకి చేరండి. ప్రభువులో ఆనందించండి. మరలా చెప్పుదును. ఆనందించండి. (ఫిలిప్పి 4 : 4) లిజి తిరిగి హాస్టలు చేరిన రెండు వారాలలో తండ్రికి ప్రమాదంగా ఉందన్న వార్త చేరింది. వ్యాపారంలో సంభవించిన అన్ని ప్రమాదంలో నా భర్త వేడి నీళ్ళ తొట్టిలో పడి కాలిపోయి ఆసుపత్రి పాలయ్యారు. మూడు రోజులు బ్రతికారు. దేవుని ప్రార్థిస్తూ ప్రభువుని చేరారు. తల్లిదండ్రి రక్షింపబడిన రీతిని బట్టి నా యిద్దరి ఆడపిల్లలసాక్షాన్ని బట్టి 14 మంది రక్షణ లోనికి వచ్చుట, ప్రభుని సంకల్పమే నాలో ప్రభువే ధైర్యమిచ్చి బిడ్డల భారము వహిస్తున్నాను.

నా బిడ్డలలో క్రీస్తు వెలుగు ప్రకాశించగా చీకటిలో నున్న వారికి చిరుదివ్వెలుగా నిలిచి అనేకులకు సిలువ శక్తిని చాటి చెప్పుచూ వాక్య శక్తిలో భక్తిని పెంచుకోగలరు. ధన్యత ప్రభువే యిచ్చారు.

నా వలె నిజ ఆరాధన తెలియని వృద్ధులెందరో అమూల్య జీవితాన్ని చింతలో, ఆచారంలో గడిపేస్తున్నారు. ప్రియచదువరీ, క్రీస్తు ప్రతి వ్యక్తినీ ప్రేమతో పిలుస్తున్నారు. క్రీస్తు గూర్చి లోతైన అనుభవం తెలియనివారికి క్రీస్తు సన్నిధిలో మాధుర్యాన్ని రుచి చూచిన నీవు నేను సాక్షులుగా నిలిచి ఉందామా? అట్టి గొప్ప పరిచర్యను స్వీకరించగలవా నాతో పాడగలవా ?

సాక్షమిచ్చెదా... నా స్వామి యేసు దేవుడంచు సాక్షిమిచ్చెదా సాక్షమనగా కనిన వినిన సంగతులను తెల్పుటయే కదా, అందుకే నన్ను నిన్ను రక్షించాడని సాక్షమిచ్చుట కై దేవుడు దీవించాలి. ఆమెన్...

# 14. నా ప్రభువు ముదిమి వరకు ఎత్తుకున్నారు.

**- నాగమ్మ**



నా ప్రభువు కృపవల్ల నేడు 100 సంవత్సరాలు పైగా జీవిస్తున్నాను. గొప్పింటిలో పుట్టి గారాబముగా పెరిగాను. అందరూ దయగలవారు అన్నదానాలు చేయువారు. దేవుని యందు భయభక్తులు గలవారు. మాప్రాంతంలో గొప్పపేరు సంపాదించాము. మాతల్లిదండ్రులకు 12 మంది కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. నేను చిన్నదాన్ని. 10వ యేట వివాహం చేసారు. 7 సంవత్సరాల వ్యవధిలో ముగ్గురు ఆడపిల్లలు నాకు కల్గారు. పెద్దబిడ్డకు చిన్నపుడే పెండ్లి చేసాను. రెండవ బిడ్డను కనేరోజుల్లో తెల్లని వస్త్రాలతో ముసలివేషంలో దర్శనము ద్వారా నన్ను దర్శించారు. దైవభయము కల్గిన నేను నాకు పుట్టిన బిడ్డకు సత్య అని పేరు పెట్టుకొన్నాను. ఆమె తర్వాత మణి పుట్టింట్లో భర్త నిరాదరణ వల్ల మేము శ్రమల పాలయ్యాము. కట్టుబట్టలతో తెలియని ప్రాంత వెళ్ళి అష్టకష్టాలు పడ్డాము. చాలా దయ గల క్రీస్తు సేవకులు సత్యను ఆదరించగా ఆమె ద్వారా అమెరికా చేరు భాగ్యం లభించింది. క్రీస్తు ప్రేమతో భర్తను క్షమించాను. వూరివారందరికీ నాకు లభించే పెన్షన్‌తో కష్టములో నున్నవారిని నేటికి ఆదుకొనే భాగ్యం ప్రభువిచ్చారు. క్రీస్తును రక్షకునిగా స్వీకరించి భక్తిజీవితం జీవిస్తే అన్ని కష్టాలలో ఆదుకొని ఆదరిస్తారన్నది దీర్ఘాయువుతో తృప్తిపర్చు రీతి దేవుని మహాకృపగా సాక్షమిస్తున్నాను. ఎన్నో వసతులతో ఆప్యాయలతో ఆ అల్లుళ్ళు, కుమార్తెలు నన్ను అతి గౌరవంగా చూచు భాగ్యము దేవుడే నాకిచ్చారు. దేవునికే స్తుతి. హల్లెలూయ.

నా కుమార్తె సత్య సాక్ష్య జీవితము : నా బాల్యం గొప్ప యింటిలో దయతో ప్రేమ కనపరిచే వ్యక్తుల మధ్య పెరిగాను. మా అమ్మమ్మ పేదలపట్ల చూపు నీ ప్రేమ గొప్పది. అన్నం కూడా ఆమె చేతితో తినిపించేది. ఎందుకింత దయ. ప్రేమ చూపగలవు అమ్మమ్మా, అని ప్రశ్నించిన యితరులకు చేసే సేవ దేవునికి చేసే పూజవంటిదమ్మా. మన తరంలో కాకపోయినా వేరే తరము వారు ఆశీర్వదించబడి దేవుని స్తుతిస్తారు అనేది. మా అమ్మ అన్నయ్య దేవుని పిలుపునందుకున్న దైవసేవకుడు. ఆయన చాల దైవభయంతో ఊరివారికి మంచి చేసేవారు. అమ్మమ్మ, అమ్మ, మామయ్యల ప్రార్ధనల వల్ల నేడు మేమంతా అమెరికాలో గొప్పస్థితిలో దీవించబడ్డాము. మా నాన్న బంధువులు ముగ్గురు ఆడపల్లిల చదువు అవసరం లేదనిచిన్నచూపు చూచేవారు. ఆస్తి పోయింది. అమ్మకు బాధలెక్కువయ్యాయి. రెండవపెండ్లి చేసుకోవాలని మగ బిడ్డ పొందాలని తలంచగా మా స్థితి చాలా బాధాకరంగా మారింది. ఆరోజుల్లో మిషనరీ బృందం ప్రతి గ్రామం దర్శించి పేదపిల్లలకు ఉచిత విద్యనిచ్చేవారు. నా ప్రభువు దృష్టి నాపై నుండగా, ఎన్నికలేని నన్ను వారే ఎన్నిక చేసి మరో హాస్టలు వసతినిచ్చి మంచి భక్తితో నన్ను పెంచారు. మా యింటిలో పేదరికము నన్ను చాలా కలత పెట్టేది. అంతా పొలము పనిచేసి కష్టం చేయగా నాన్న నిర్లక్ష్యము కూడా బాధించేది. మా అమ్మ అపారభక్తి ప్రేమలే మాకు దీవెనలు రోజుల్లో ఇశ్రాయేలీయుల పట్ల దేవుని దయ ఎట్లుందో అట్లే మా దుఃఖము మూల్గులతో చేయు ప్రార్ధనలన్నీ దేవుడు విన్నాడు. కన్నీటితో మోకాళ్ళ జీవితంతో గడిపాము. ఆ రోజుల్లో నన్ను జాన్ పీటరు గారు, రత్నమ్మగారు ఎంతో గణనీయమైన సువార్త పరిచర్య చేసేవారు. మా వూరిలో పేదవారిని దయగా చూచావారు. వేసవిలో నాకు సొమ్మిచ్చి మా వూరిలో చిన్న పిల్లలకు దైవభయం కల్గునట్లు బైబిలు క్లాసులు నిర్వహిస్తూ నెరవేర్చుకున్న పాటలన్నీ పాడుతూ దైవసేవ చేయు భాగ్యం లభించింది. నన్ను నర్సింగులో చేర్చి ప్రేమతో చూచిన వ్యక్తులను మరువలేను. నా తల్లి పేదస్థితి, నా చెల్లి అసహాయత వల్ల చాలా దుఃఖంతో ఉండేదాన్ని. కొందరి మిషనరీలు నా పరిచర్యను ప్రసంగిస్తూ అమెరికాలో ప్రవేశార్హత పొందు ధన్యత క్రీస్తు దయవల్లనేనని ఎల్లప్పుడూ కన్నీటితో స్తుతిస్తాను.

నాకు డేవిడ్ గారితో పెండ్లి నిశ్చయమైంది. కష్టదినాలను దేవుడే మార్చారు. అమెరికాలో డబ్బు సంపాదించి యిండియా వచ్చి అమ్మను, అక్కను, చెల్లిని సంతోషపెట్టాలనే నా నిరంతర ధ్యాసగా ఉండేది. ఏ బండమీద నుండి పైకి వచ్చానో, నాశనకరమైన గుంటలో నుండి ఉన్నతస్థితినిచ్చి స్థిరపరచారో అది ఎన్నడూ కనుమరువ లేను.

దేవుడే దీనులను సింహాసనముపై నిలిపి గర్విష్టులుగా కాక దీనమనస్సు గల వారి మధ్య జీవించే దేవుడే నా దేవుడని గ్రహించాను. చిన్నదాన్నయిన నేను అమెరికాలో ఉంటూ నా ప్రజలపై ఆసక్తితో డబ్బుతో వచ్చి అమ్మానాన్నలను కలిసి, ఆ వూరిలో పెద్ద సంఘము నిర్మించుటలో సహకరించాను. నేడు నేను చేసిన గొప్పపనులు దేవుని వల్ల సాధ్యమయ్యాయని అభినందిస్తారు. వినయంతో దేవుని స్తుతించి ఘనపర్చుచున్నాను. నా వివాహాన్ని దీవించి యిద్దరు ఆడపిల్లలు, ఒక అబ్బాయితో మంచి యిల్లు, సన్నిహితులు, సంపదతో దేవుడు దీవించారు. నేను దీనస్థితిలో దేవుని గౌరవించి ప్రేమించుటను బట్టి ఎందరో ప్రముఖులతో నన్ను పరిచయం చేసారు. నేను అల్పురాలినే కాని దీవించారు. దేవునికే ఘనత మహిమ కల్గాలి. నేను నా మిషనరీ దంపతుల భక్తితో పెంపకంలో రక్షణ పొంది క్రీస్తును ఎక్కువగా ప్రేమించుట నేర్చుకున్నాను. ఆ తర్వాత పెద్దక్క మరణించింది. ఆమె మరణవార్త 100 పైగా సంవత్సరాలు గల తల్లికి తెలుపలేదు. దేవుడు నన్ను అమెరికాలో నర్సుగా నిలుపుట, నేను పేదస్థితిలో ఉన్న తల్లిని, చెల్లిని ఆదుకొని ప్రేమించే ధన్యతనిచ్చారు. నాకు తోడుకొరకు చెల్లిని, ఆమె భర్త విశాల్‌ను, అమ్మను అమెరికా రప్పించుకొని స్థిరపడే వరకు తోడ్పాటునిచ్చాను. నీ రక్త బంధువులకు ముఖము త్రిప్పరాదు. నీవేస్థితిలో నుండి వచ్చావో దేవుడెట్లు దీవించారో మరువరాదు. పేదలను చాలా ప్రేమించాలి. దేవుని సేవకొరకు సహాయపడాలి. ఎల్లప్పుడు దేవునితో నడవాలి. యిదే మీకు తెల్పు సాక్ష్యము. మా చెల్లి మణికి తన భర్తకు కూడా నావంటి మనస్సుంది. పేదగా బాధల్లో అమ్మ, చెల్లిని కాపాడింది. నేను వరికి నిరంతరము అండగా ఉన్నాను. నా తల్లి నా దగ్గర ఆనందంగా జీవిస్తుంది. చెల్లి, భర్త నా యింటికి వచ్చి ఖాళీ సమయాల్లో అమ్మతో మాట్లాడి, ఆదరించి వెళ్తారు. నా బిడ్డలకు ఉన్నతవిద్యనిచ్చారు. నేను ఉద్యోగంలో ఉంటూ దేవునికి వారి సేవకుల పట్ల దయగా ఉంటూ దీవెనలు పొందుచున్నాను. నా యీ సాక్ష్యమును బట్టి దీనతతో వినయంతో రక్షణతో మీరంతా సాగిపోవాలి. అట్టి దీవెన కావాలని ప్రార్థిస్తూ దీనులకు అండ యేసే. ప్రభువు సోదరి సత్య సితారాలో దేవుని స్తుతులను అర్పించెదన్.



## 15. దేవుని పిలుపులోని ఔన్నత్యం వర్ణింపతరమా !

**- లిలియన్**



కీర్తనలు 9 : 14 : "నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చ ర్యము నాకు పుట్టుచున్నది. అందుకై దావీదు కృతజ్ఞత కల్గి ఉన్నాడు. నా జీవితంలో దేవుని పిలుపు అందుకున్నాను. దానితో పాటు సామర్థ్యాన్నిస్తారని గ్రహించాను. సృజ నాత్మక శక్తి అపారకృపల్ని చూపిస్తుంది. అంకితజ్ఞానం గలవారికి ఉత్తేజాన్నిస్తుంది.

నా పేరు లియన్. 1950లో అమెరికా నుండి హిందూ దేశానికి మిషనరీగా వచ్చాను. ప్రభువు చిత్తం గ్రహించుటకు బాగా ప్రార్థించేదాన్ని. "ప్రభూ, నేను గతంలో తెలియని ప్రాంతానికి మిషనరీగా వెళ్ళాలి. నీవు నా సేవ కోరుచున్నావని నాకు తెలుసు. నీ సహాయము నాకు ఎల్లప్పుడూ కావాలి. నన్ను నీవే నడిపించు. ఆమెన్.

నేను హిందూ దేశములో హిందువల మధ్య గణనీయమైన సేవలందిస్తున్న పండిత రామాబాయి ముక్తి మిషన్ సేవలు 1808 సం.లో ఆరంభమై వేలకొలది అనాధలకు ఆశ్రయంగా నిలిచిందని పుస్తకాల్లో చదివాను. నేటికి ఎందరో అభాగ్యులు సేవలందు కొనుట విన్న తర్వాత వారికి సేవ చేయాలని దేవునిచే ప్రేరేపింపబడ్డాను. బొంబాయి చేరాను. హిందూదేశంలో ప్రజలు జీవిత విధానాన్ని చూచి ఆశ్చర్యపడ్డాను. ముఖ్యంగా పల్లెలలో ప్రజలు మురికి వీధులలో ప్రయాణించుట చూచి జాలిపడేదాన్ని. అతిపేదలు బిచ్చగాళ్ళుగా అడుక్కొనుట చూచి నా హృదయము చాల విచారించేది. ఆ రోజుల్లో రిక్షా లాగడానికి మనుష్యులే ఉండేవారు. బక్కచిక్కిన పశువులు వాటిని మేపే విధానము ఆశ్చర్యపరచేది. వారు తినే ఆహారంలో మసాలా వాసనలు కడుపు త్రిప్పేసేది. హోటళ్ళు రోడ్డు ప్రక్కనే వుండేవి. వాటి వంటకాల వాసనలను భరించలేకపోయేదాన్ని. "ప్రభువా, నా ముక్కుకు ఈ భయంకర వాసనలను ఆఘ్రాణించే శక్తిని తీసివేయండి. ఈ దేశంలో సేవ చేయాలంటే నాకు అసాధ్యంగా ఉంది. నా కెనడా దేశం తిరిగి

వెళ్ళిపోతాను. నన్ను నీ సేవకురాలిగా ఈ దేశసేవకు నిలుపు కోరిక మీకుంటే నా విన్నపాన్ని ఆలకించండి అని ప్రార్థించాను. ఆ ప్రాంతంలో తిరిగినప్పటికీ ప్రార్థించిన వెంటనే ప్రభువామె ప్రార్థన ఆలకించి ఆమె కోరికను బట్టి వాసన గ్రహించే అనుభవం దూరం చేశారు. ఈ రీతిగా నేను 37 సుదీర్ఘ సంవత్సరాల సేవలో కొనసాగాను. డాక్టర్లు పరీక్షించి ఆశ్చర్యపడ్డారు. అదొక అద్భుతంగా స్తుతించాను.

కీర్తనలు : 8 : 30 : దేవుడు యదార్థవంతుడు, ఆయన వాక్కు నిర్మలము. ఆయన శరణుజొచ్చినవారికి ఆయనకేడెము. నా జీవితంలో ఎందరో అనాథలకు సేవ చేయు భాగ్యం దేవుడిచ్చారు. దేవుని సేవించాలని అందుబాటులోనున్న విశ్వాసులను ఆయన కోరిన పనిలో వుపయోగించుకొనుటకు వారి చిన్నకోరికలను మన్నించి జవాబి స్తారని తెలుపుటకే నా ఈ చిన్న సాక్ష్యాన్ని మీకు తెల్పుచున్నాను. మిమ్ములను దేవుడు తన సేవలో వాడుకోవాలని నా ప్రార్థన. హిందూదేశపు వీధులలో నాథా నిన్నే చాటెదను. తలుపులు తెరచియుండగనే వినయ మనస్సుతో సాగెదవా కాలము అపాయముగా నుండె. సమయము సద్వినియోగించు."



## 16. ఆటల్లో అందలమెక్కిన జేమ్స్

కీర్తనలు 128 : 1."యహోవా యందు భయభక్తులు కలిగి ఆయన త్రోవలో ముందు నడుచువారం దరూ ధన్యులు"

నా పేరు జేమ్స్ బేన్స్. నాకు ఆటలంటే ప్రాణము. ఫుట్‌బాల్ ఆట ఆడినను బాస్కెట్ బాల్ ఆట నాకిష్టము. నేను వేదికకెక్కిన రోజుల్లో చాలా సన్నగా, పొడుగ్గా ఉండేవాడిని. కాలేజీ రోజుల్లో బంతి ఆడేవాడిని. 1973-74 సంవత్సరాల్లో మంచి కోచ్ దగ్గర తర్ఫీదు పొందాను. బాస్కెట్‌బాల్‌లో ఆట సరిలేక ఇంటికి పంపేశారు. నా తల్లిదండ్రులు ప్రేమతో నన్ను ధైర్యపరచి ఆత్మీయ సూత్రాలు నేర్పారు. కష్టించి పని చేయాలనియు అన్నింటికన్నా మిన్నగా అచంచల విశ్వాసం కావాలి. ఇవి నాకు అత్యవసరమని స్పష్టంగా గ్రహించాను. మనము స్థిరమైన స్థాయిలో బ్రతకాలంటే అంకిత భావంతో పని చేయాలని, పెద్ద కాలేజీ చదువులు లేకపోయినా నా తల్లిదండ్రుల విజ్ఞానం నన్ను ఆశ్చర్యపరిచేవి. చదువు సరిలేనివారైనా మాలో విద్య చూడాలని ఆశించారు. త్యాగంతో ప్రైవేటు స్కూల్లో పెట్టి కష్టించి పనిచేస్తూ చదివించారు. నాన్న చేసే 3 లేదా 4 ఉద్యోగాలలో శ్రమను చూసి వారిని నిరాశపెట్టదలచలేదు. ఆటల్లో రాణించేవాడిని. బాస్కెట్‌బాల్‌లో ఆటల ట్రయినింగ్ హర్వేడ్ విశ్వవిద్యాలయంనుండి ఆహ్వానం వచ్చినందుకు అమ్మ చాలా ఆనందించింది. మంచి కోచ్ నాకు నేర్పుటకు సాహసించాడు. ముందుగా మాట ఇచ్చినవారికి లోబడ్డాను. మా తల్లిలో మాటకు నిలబడాలన్న ఆశయం కన్పించింది. కష్టం చేయాలన్న నాన్న మాట నాకు ఆదర్శం. క్రీస్తును పెంచిన యేసేబు క్రీస్తు నాన్నగారిగా గౌరవించే వారం. నాన్న టాక్సీ డ్రైవర్‌గా, పోస్టాఫీసులో పనివాడిగా పనిచేసి నిజాయితీగా మెలిగేవారు. నా బాల్యంలో నాకు విద్య చెప్పిన టీచరు ఆశయాలమేరకు ఆటగాడ్ని కావాలని ఆశించాను. జాతీయ ఆటగాడ్ని కావాలనే తపనతో కృషి చేసేవాడిని. ఎన్నో మెళకువలు నేర్చుకున్నాను. నేర్పరులు కావాలంటే అడ్డదార్లు లేవు. దైవభక్తి, బైబిల్ జ్ఞానంతో పాటు ఆటలో నేర్పు పొందాను. రెండు సుదీర్ఘ సంవత్సరాలు పనిచేశాను. సరదాగా జీవించలేక ఎప్పుడూ ఆటలేనా అంటూ ఎగతాళి చేసే స్నేహితులను పట్టించుకోలేదు. ఎన్నో శోధనలు. అన్నీ జయించి జాతీయ ఆటగాడిని అయ్యాను. కేవలం దేవుడే నాలో మంచి స్ఫూర్తినిచ్చి

నడిపించారు. నా విశ్వాసాన్ని కాపాడుకున్నాను. ప్రతి విశ్వాసికి బాధలు తప్పవుగానీ వాటిని అధిగమించాలి. పైకి తేవాలి. నా ఆటలతోపాటు వేరే ఉద్యోగం కూడా చేసేవాడిని. అన్ని వసతులు అమర్చుకున్నాను. కానీ కోరిక తృప్తి, ఆనందం లేవు. ఆత్మీయంగా వెనుకబడిన స్థితిలో క్రైస్తవ సహవాసం కోల్పోయినపుడు విశ్వాసి నిరుత్సా హానికి గురి కాగలడు. గతం ఒక్కసారి గుర్తుకువచ్చింది. ప్రభూ, నా రక్షణానందం నీకీయండి. సమ్మతిగల మనస్సునిచ్చి దృఢపర్చుండని ప్రార్థించాను.

వెంటనే గొప్ప ఉత్సాహంతో దేవుడు నన్ను లేపారు. క్రొత్త ఉద్యోగమిచ్చారు. టీవీలో ఆటగాళ్ళను గూర్చి ప్రసారం చేయుట ఇతర ఆటగాళ్ళతో పనిచేస్తూ దేవుని గూర్చి సాక్ష్య మిచ్చుట ఎంతో ఆనందంగా ఉంది. దేవునిని మొదటిస్థానంలో ఉంచితే గొప్ప దీవెన, శాంతి లభిస్తుందని నా ఆశ. మా తల్లిదండ్రులు బాల్యంలో నేర్పిన మూడు విషయాలు నాకు జీవితాశయాలు.

నా భార్య దోరతి, కుమార్తె కిత్రినా నాకు మంచి ఆనందాన్నిస్తున్నారు. ఆత్మీయుల నిచ్చిన దేవునికే కృతజ్ఞత. నేనిపుడు తాతయ్యనయ్యాను. ఖౌలా నాకు ఆనందాన్నిస్తుంది. బాల్యం నుండి గురి కల్గి జీవించాలి. మాట తప్పరాదు. కష్టించి పనిచేస్తే మంచి ఫలితాలనిస్తుంది. దేవుని అనుగ్రహం కోసం ఆయన సహవాసం కోసం ఎప్పుడూ ఆశించాలి. జీవిత యాత్రలో నాదు గురి నీవెగా నీకు సాటి ఎవ్వరు యేసువా.... నీవు నడిచావు కెరటాలపై నన్ను నడిపించుమా యేసువా... ఆమెన్, హల్లెలూయా.

# 17.రూతు జీవితంవలె

## నా జీవితాన్ని నా దేవుడు మలిచారు – నీలిమ

నా పేరు నీలిమ. నేను హిందూ సాంప్రదాయాలుగల కుటుంబంలో జన్మించాను. మేము ముగ్గురము అక్కా చెల్లిళ్ళము. మా నాన్న అమ్మ విడాకులు తీసుకొనగా నేను నాన్న రెండవ భార్య మారిటి తల్లి వద్ద పెరిగాను. ఒంటరితనము, బాధతో బాల్యాన్ని గడిపాను. సమ్మక్క సారక్క పూజలు చేసాను. చాలాసార్లు నిరాశతో ఆత్మహత్య ప్రయత్నం చేసాను. ఎన్నో నోములు చేస్తూ మనసా వాచా కర్మణా పవిత్రంగా జీవించాలని ఆశించేదాన్ని. యీ అన్య దేవతల పూజా ఫలితంగా దుష్ట శక్తుల స్వభావము అధికంగా ఉండేది. 1984లో నాన్న – అమ్మకు దూరమైన తర్వాత నేను అమ్మను, చెల్లిని చాలా కాలం తర్వాత కలిసాను. భూతవైద్య ప్రభావం మా గృహాల్లో ఉండేది. చిన్న చెల్లి వివాహం నష్టమయింది. నాకు 16వ యేట వివాహమైంది. పెద్ద చెల్లి జీవితం కూడా బాధల మయమైంది.

1996లో మా మామ చనిపోగ, నా భర్త 15 రోజుల తర్వాత ప్రమాదంలో నా భర్త చనిపోయారు. మేము ముగ్గురు సోదరీలంతా ఒంటరి వాళ్ళమయ్యాము. మా జీవితాలింతేనా? ఏదోశాపము ఆవరించిందని చెబుతూ అర్థించాము. నా చెల్లి ప్రభువును గూర్చి విని తర్వాత పశ్చాత్తాపంతో రక్షణానుభవం పొంది మమ్ములను క్రీస్తు ప్రేమలో నడిపించింది. గతంలో క్రీస్తు నా పట్ల మేలు చేస్తే నే నమ్ముతానని భావించాను. ఒకసారి పన్ను నొప్పి కల్గింది. ఈ నొప్పిపోతే ప్రభువును నమ్ముతానని మనస్సులో అనుకోగానే తగ్గిపోయింది. నమ్మకం కుదిరింది. దుష్టశక్తుల ప్రభావం గమనించాను. యేసుక్రీస్తుని చెల్లి చెప్పగా నమ్మి ఆ రక్షకుని వెంబడించదలచి విగ్రహాలన్ని తీసివేసాను. గొప్పవెలుగును గమనించాను. సమీపంగా నున్న చర్చికి వెళ్లాను. యేసు నామస్మరణలోకి ఎంతో శాంతి లభించేది. యేసును గూర్చి మరింత తెలిసికోవాలనే జిజ్ఞాసలో ఎక్కువగా బైబిలు చదువుట కారంభించాను. నెమ్మదిగా కంప్యూటరు వ్యాపారం మారంభించాను. కొందరి విశ్వాసుల పరిచయంలో, నీకు పరిశుద్ధాత్మ అర్థంకాలేదు. బాప్తీస్మముందా? అని ప్రశ్నించేవారు నా బిడ్డల భవిషత్తు నా జీవితం చాల బాధగా తోచేది. వాళ్ళను చంపేసి నేను చనిపోవాలని

భావించేదాన్ని. ఏ వ్యాపారం చేసినా నష్టాలు వచ్చేవి ఎందుకో యేసునే నమ్మాలని ఆలోచన వచ్చేది. ఆయన ఒడిలో తలపెట్టి ప్రభూ నా జీవిత సర్వస్వం నీవే నయ్యా అంటూ ఏడ్చేదాన్ని. ఒక రోజు కల వచ్చింది. చీకటిలో నుండి వెలుగులోనికి నడుస్తున్నాను. ఏడ్చిన వెంటనే రక్తం వస్తుంది. చెల్లి నన్నొక భక్తి కూటానికి తీసికెళ్లింది. నా కళ్ళల్లో కారిన రక్తం గూర్చి క్రీస్తు స్వరంతో మాట్లాడారు.

ప్రభువా నీవే నిజదేవుడవు.నేను నాతదనంతరం అన్ని తరాలు నిన్నే సేవిస్తామని తలపోసాను. మంచి క్రైస్తవ సంస్థతో పరిచయం కల్గింది. జాయిస్‌మేయర్ సేవా సంస్థలో సభ్యురాలుగా చేరాను. ఆ సహ విశ్వాసులతో ఎంతో ఆనందంగా దేవుని సేవిస్తూ నా బిడ్డలను బ్రతికించు కుంటున్నాను. దేవుని దీవెన మెండుగా లభిస్తుంది. క్రైస్తవ్యం ఆనంద యాత్రగా సాగిపోయే పరలోక యాత్రగా భావిస్తున్నాను. సహజ జీవితానికి అతీతంగా గొప్ప నా ప్రభువు నన్ను నా కుటుంబాలను **Super natural Provision** అందిస్తున్నారు. ఇక నేను వ్యక్తి గతంగా క్రీస్తు గూర్చి సాక్ష్యంచెప్తూ సాగిపోవు రోజుల్లో నా స్థితి గతి మార్చాలనే ఆదర్శంగల దైవజనుడు నన్ను వివాహం చేసికోదలచాడు. రూతు జీవితం విధవగా ఒంటరిగా నుండగా బోయజు ప్రవేసించిన రీతిగా నేను తిరిగి వివాహం చేసికొన్నాను.

నా భర్త గొప్ప దైవజునుడు. నాకు దేశాలు స్వాస్థ్యముగా కావాలన్న తపనలో నేడు అమెరికా ప్రవేశించి అనేక దేశాలలో సేవకొనసాగించే భాగ్యం లభించింది. రష్యా, కొరియా, యితియోపియా మొదలగు దేశాలలో సేవ చేస్తున్నాము. దుఃఖజీవితానికి ప్రేరణ ఆనంద కుటుంబ జీవితమిచ్చిన దేవునికి మహిమ కల్గాలి. బూడిదకు ప్రతిగా పూదండ నిచ్చిన ప్రభువు కీర్తనీయుడు.

ఒకసారి నా సేవలో భాషలు వరం వద్దని ప్రభునికోరాను. ఆక్షణంలోనే నా నోటిలో చనిపోయిన పాములు కన్పించాయి. ప్రభువు సన్నిధి నాలో ఉందని గ్రహించి, ప్రభువా నాలో యిన్ని చచ్చిన పాములున్నాయా అని ఆశ్చర్యపడ్డాను అన్నిటి నుండి విముక్తి పొంది గొప్ప శాంతిలో నిలిచాను. నేడు గొప్ప రీతిగా కుటుంబంలో యెహోషువా వలే నేను నా యింటివారు ప్రభువు సేవ కొనసాగిస్తున్నాము. నా కోసం ప్రార్థించండి.

ప్రభూ నీ చూపు చాలయ్యా, నీ ఉనికి చాలయ్యా, నీవే నిరతం చాలయ్యా, హల్లెల్లూయా.



## 18.చావు గోతి నుండి లేవనెత్తిన క్రీస్తుకే స్తుతి

– పీటరు

యెషయ – 9 : 6 : ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త బలవంతుడైన ప్రభువు నిత్యుడగు తండ్రి సమాధానకర్త నా రక్షకుడు. నా కుటుంబంలో అద్భుత స్వస్థత చేకూరింది. స్వంతవారిపై తపన కల్గియుండుట వల్ల దేవునిపై విశ్వాసం తక్కువైందని అర్థంకాదు గానీ ఆ అనుభవం దేవుని దగ్గరకు అత్యవసరంగా చేర్చగలదు. దేవునిపై ప్రేమ విశ్వాసాన్ని అభివృద్ధి చేస్తుంది. నా కాబోయే భార్య రాణి గూర్చి నేను రాణి చాలా చర్చించుకొని, జీవితంలో ఏమి ఎదుర్కొనగలమో ఆలోచించేవారము. ఒకరోజు రాణి మాటల్లో “పీటరు గారూ, నా కుటుంబంలో వింత వ్యాధి ఉంది. అది నాకు సోకుతుందనియు, నా జీవితకాలము అల్పమగుననే భయం ఆవరించిందండీ” అని తెల్పింది. ఆ వ్యాధి పేరు "Huntinglon" ఈ వింతవ్యాధి శారీరకంగా, మానసికంగా వ్యక్తిని బలహీనపర్చి మూర్ఛలు రప్పిస్తూ, యవ్వనంలో మరణము ఎదుర్కొనుట తప్పదు అని దీనంగా తెల్పింది. నాకయితే నా హృదయరాణిగా ప్రతిష్టించుకున్న నా కాబోయే భార్యతో “నిన్ను నేను వదులుకోలేను రాణీ, నీవే నా భాగస్వామివి కావాలి.” అన్నాను. చివరకు దేవునిలో భారము వేసి పెండ్లి చేసుకోగల్గాము. ప్రభువు చిత్తంతో వివాహం జరిగింది. 36 నెలలో ముగ్గురు పిల్లలకు తల్లిదండ్రులమయ్యాము.

మూడు కోట్ల ఆస్తి కన్నా ముగ్గురు బిడ్డలు మనకున్నారు అవి దేవుని బహుమానాలని దేవుని స్తుతించాము. ఎంతో ఆహ్లాదంగా వివాహ జీవితం కొనసాగిస్తున్న రోజుల్లో తుఫాను చెలరేగింది. ఒక రాత్రవేళ మంచం మీదనుండి రాణి క్రిందపడి ఒరిగిపోయింది. ఏమయింది రాణీ అంటూ ఆత్రంగా రాణిని చేరాను. రాణి తోబుట్టువులలో ఆరుమందిలో ముగ్గురికి అప్పటికే వ్యాధి సోకింది. దిగులుతో ఆలోచన్ల భారంతో కృంగిపోయాము. నిద్రలేమి, చిరాకు, తీపి తినాలనే వింత కోరిక, యివన్నీ వ్యాధి లక్షణాలు. ఒకరోజు అకస్మాత్తుగా నేను పనిలో నుండగా రాణి ఏడుస్తూ ఫోను చేసింది. తక్షణం పనులన్నీ వదలి రాణీని చేరాను. గిన్నెలలో జావ ఒలకబోసుకొని అల్లరి చేస్తూ చిరాకు కలిగించే సమయంలో పెద్దవాడు రవి “నాన్నా,

అమ్మ చనిపోతుందా?" అని ఖంగారుగా అడిగాడు. అప్పటికే రాణి కాలు బల్లకు తగిలి పెద్ద గాయమయ్యింది. రక్తం కారసాగింది. యీ పరిస్థితుల్లో అది ఏ రోజో తెలుసుకోలేని అయోమయస్థితిలో నున్నాము. రాణి అడిగినదేమనగా "ఈ రోజు శుక్రవారమేనా?" రాణి మతి స్థిమితము లేని స్థితి. మానసికంగా మథనపెట్టగా నాకు దుఃఖం ఆగలేదు. పిల్లలు ముగ్గురిని కౌగిలిలో చేర్చి ఏడ్చుట కారంభించాను. అందరిలో చిన్నపాప, నాన్నా, యేసు కథలన్నీ చర్చి సండే స్కూల్లో వింటాను. ఎంత జబ్బు వచ్చినా, చనిపోయిన లాజరును బ్రతికించిన దేవుడు అమ్మను బాగు చేయగలడు కదా! అని చెప్పే మాటలు నాకు ఆశ్చర్యము కల్గించాయి. యెషయ 39 వెంటనే నాకు హిజ్కయా ప్రార్థన జ్ఞాపకమొచ్చింది. ఆయన కన్నీరు చూచి ఆయుష్షును పెంచిన దేవుడు నా భార్య రాణిని బ్రతికించగలరని నమ్మాను. దీనంగా కన్నీటితో కనికరం చూపాలని ప్రభుని వేడుకొన్నాను. యిక నా భార్య కాలి గాయానికి కట్టుకట్టాను. వివాహ ప్రమాణంలో కలిమిలో, లేమిలో, వ్యాధిలో, బాధల్లో, తోడుగానుంటానన్న వాగ్దానము నెరవేర్చుట నా విధి. రాణి తల్లిదండ్రులకు ఆమె స్థితిని వివరించి తెల్పాను. డాక్టరుకు ఫోను చేసాను. అప్పటికే రాణి ముఖం కళ తప్పింది. ముఖంలో రంగు బూడిదరంగుగా మారింది. మెడ వెనక్కు జరిగిపోసాగింది. రాణి శరీరంలో శక్తి కోల్పోయి నేలపైకి కూలబడసాగింది. నాలుక అధీనంలో లేదు, కొరుక్కొంటుంది. అంబులెన్సు వచ్చి ప్రథమ చికిత్స చేయు బృందము సహాయపడగా పెద్ద ఆస్పత్రికి తరలించారు. గతంలో రాణి భయాల వల్ల పెండ్లి వద్దన్న మాటలు జ్ఞాపకమొచ్చాయి. ప్రార్థనల ఫలితంగా రాణి అద్భుతంగా స్వస్థత చేకూరాక యిల్లు చేరింది. ఆ తర్వాత 18 నెలలో చాలాసార్లు మూర్ఛలు వచ్చాయి. సంఘము అత్యాసక్తితో ప్రార్థించగా వైద్యపరీక్షలు ద్వారా ఆమెలో గతంలో వ్యాధిలక్షణాలన్నీ సమసిపోయాయి.

డాక్టర్లు ఆశ్చర్యపడు రీతిగా సంపూర్ణ స్వస్థత లభించింది. 1994 ఫిబ్రవరి నాటికి మామూలు ఆరోగ్యంతో రాణి ఆనందంగా నాతో బిడ్డలతో జీవించుట కారంభించింది. నేను నమ్మిన నా దేవుడు నా భార్యపట్ల అచంచల ప్రేమను బట్టి నా దీనప్రార్థన వినయంతో కన్నీటితో చేసిన ప్రార్థనలు ఫలించాయి. హల్లెలూయ. యిక భవిష్యత్తులో నా బిడ్డలకు కూడా యీ వ్యాధి కలుగక పోవచ్చునన్నారు. ఒక్కొక్కసారి



విశ్వాసం పరీక్షించుటకన్నట్లు రాణి వ్యాధి అకస్మాత్తుగా తిరగబెట్టింది. రాణి చాలా నీర్సంగా మారిపోయింది. చిక్కిపోయిన తన 30వ పుట్టిన రోజు ఎదుర్కోలేని రీతిగా భయపడింది.

ఒకరోజు రాణి వాళ్ళ అక్క యింటికి కారులో ప్రయాణం చేయుచుండగా మూర్ఛవచ్చింది. పెద్దగా కేకలు పెట్టింది. పిల్లలు భీతిలో ఒణికిపోయారు. "నానా, అమ్మ చనిపోతుందా?" అని పిల్లలు అడుగుచుండగా నేను ధైర్యం కోల్పోలేదు. నేను నమ్మిన దేవుడి మాటలు గుర్తున్నాయి.

"నమ్ముట నీవల్లనైతే నమ్ము. వానికి సమస్తము సాధ్యమే."

నా బిడ్డలందరినీ గుండెలకు హత్తుకొని, "పిల్లలూ, మనమంతా దేవుని నమ్మాలి. ప్రార్థించాలి. స్వస్థపర్చు దేవుని ఆశ్రయించాలి. అపనమ్మకం రానీయకండి. దేవుడు ఆశ్చర్యపర్చే శతాధిపతి విశ్వాసం మాట మాత్రం సెలవిస్తే అమ్మ బ్రతుకుతుంది. ప్రార్థించుదాము." నాకు గతంలో యిష్టమయిన దైవవాక్యం గుర్తుకు వచ్చింది.

కీర్తనలు : 46 : 1-2 : "దేవుడు మనకు ఆశ్రయము దుర్గమునై యున్నాడు. ఆపత్కాలములో నమ్ముకొనదగిన సహాయకుడాయనే." నేను భయపడకూడదని తలంచి నాలో నేను ధైర్యం తెచ్చుకున్నాను. అది 1996 వ సంవత్సరం అక్టోబరు నెల. రాణికి మూర్ఛలు ఎక్కువయ్యాయి. నేను రాణికి అతిసమీపంగా సంచరిస్తూ ఆదరించేవాడ్ని. పిల్లలు భయపడి దిగులుపడ్తారని తలంచి ఒకరోజు సాయంకాలము పెరట్లోకి ఒంటరిగా వెళ్ళాను. ఎలుగెత్తి ప్రార్థించాను. "నేను రాణి పరిస్థితి చూస్తూ దిగులు పడలేను. ఏదో చేయండి. నేను నిన్నే నమ్మాను కదా" అని బిగ్గరగా అరుస్తూ ప్రార్థించాను. ఆ క్షణంలో ఆ సంఘములో ఒక సభ్యుడైన జేమ్స్‌గారు ఆయనకు తెలిసిన డాక్టరును సంప్రదించారు. ఆ క్రొత్త డాక్టరుగారు అభయమిచ్చారు. "పీటరు గారూ, నీ భార్య వ్యాధి గూర్చి నాకర్థమయ్యింది. రేపు నా దగ్గరకు తెండి." అన్నాడు. ఆ క్రొత్త డాక్టరు మంచి విశ్వాసి. ఎంతో శ్రద్ధతో రాణి రోగం పరీక్షించాడు. రాణి వ్యాధికి కారణమేమనగా ఆమె శరీరంలో కెమికల్స్ లోపం వల్లనే అంతేకాదు. మూర్ఛల నివారణకై మందు వాడారు. వెనువెంటనే రాణి ఆరోగ్యంలో గణనీయమైన మార్పు వచ్చింది. మూర్ఛలన్నీ ఆగిపోయి రాణి ముఖంలో కాంతి వచ్చింది. ఆరోజు కుటుంబ

ప్రార్ధనలో ధ్యానవాక్యం కీర్తన 103 “దేవ సంస్తుతి చేయవే మనసా చావు గోతి నుండి నిన్ను లేవనెత్తి దయను కృపను జీవకిరీటముగా అందించు దేవుడు మనకున్నాడు. దేవుని కసాధ్యమైన దేదైనా కలదా? సృష్టికర్త యగు దేవుడు తన సృష్టిలో భాగమైన మన మొరలను వింటాడు. సమయోచితంగా సహాయం చేయు సహాయకుడే స్వస్థపర్చి నా కుటుంబంలో గొప్ప అద్భుతాన్ని చేసిన నా ప్రభువుకెట్లు స్తుతించగలను?
మీకా 7 : 7 – “నీవు చేసిన ఉపకారములకు నేనేమి చెల్లింతును? రక్షణ పాత్రను చేబూని నిరతము నిన్ను వెంబడిస్తాను. హల్లెలూయ.



# 19.సమాధానం వెదకి పొందిన ఒక డాక్టరు

– డాక్టర్ శీలాగుప్తా

నా పేరు శీలా గుప్తా. ఉన్నతకులంలో ఐశ్వర్యంలో జన్మించాను. నా బాల్యంలో తల్లిని పోగొట్టుకొన్నాను. నా హృదయ వేదన చాలా లోతైనది. ఎడతెగని దుఃఖముతో, ఖాళీహృదయముతో, నిరాశతో ప్రేమకై వెదకుట కారంభించాను. నా తండ్రి కూడా ఒక డాక్టరుగా తన సంపద ద్వారా ఎన్నో విధాల ఆనందపర్చాలని చూచేవాడు. మంచి చదువు చెప్పించాడు. 10 సంవత్సరాల వయస్సులో హృదయంలో ఒంటరితనం బాధించగా నా సమయం గడిపే వనరులన్నీ హృదయం వెలుపలనే వుండగా లోపల బాధ అట్లే నిలిచిపోయింది. నాలోపల వెల్తి నింపాలంటే తల్లి గానీ, తోబుట్టువు గానీ ఒక దేవుడు లేదా జీవము గల ఉనికిని ఆశించేవాడిని. ఒకరోజు మా నాన్న గార్కి తెలియకుండా ఎత్తైన కొండపై దేవుని దర్శిస్తే నెమ్మది కల్గునన్న ఆశతో కొందరు యాత్రికులతో కలసి ఉదయాన్నే ఒక కొండను ఎక్కి వెళ్ళాను. ఉపవాసముండి ఎంతో ప్రయాసతో వెళ్ళగల్గాను. అది తడినేల కావున ఎక్కుటకు ప్రయాసపడితిని. చివరకు పవిత్ర ద్వారము గుండా చేరాను. తీరా ఆత్రంగా చూడగా అది కేవలము ఒక రాయి. శివుడెక్కడ? అని ప్రశ్నించగా ఆ పూజారి ఏదో యిస్తూ పువ్వులు, ద్రవ్యము, పండ్లు స్వీకరించాడు. ప్రసాదమని తెల్పుచు కొబ్బరి, వేయించిన పప్పు యిచ్చారు. అది ఆశీర్వదింపబడిన దనియు, భక్తితో తినాలని ఆదేశించారు. దేవుడైన శివుడెక్కడ? అని ప్రశ్నించాను. ఆ పొడవైన రాతిని చూపించారు. నాలో నిరాశ కల్గింది. నాలో కోరికలు చెప్పుకోవాలని ఆశించాను. కనీసం స్పర్శించలేను. మాట్లాడలేడు. ఆ దేవుడు నా గోడు వినలేడు. చివరకెన్నో దేవాలయాలు దర్శించాను. అదే నిస్పృహతో నా వైద్యవిద్యను కొనసాగించాను.

ఉత్తర హిందూదేశంలో దేవాలయాలన్నీ దర్శించిననూ నేను కోరిన ఆత్మీయానుభూతి పొందలేదు. అది నా స్వంత మతం గూర్చి సందేహాలు ఆరంభమయ్యాయి.

లోకభోగాలన్నీ అనుభవించిననూ హృదయాంతరంలో సంతోషము, సమాధానం లేవు. నేను తప్పిపోయిన గొర్రెవలె నా స్వంతశక్తిచే పోరాడి నిరాశతో నీరసించాను. అనుకోని రీతిగా 1954వ సంవత్సరములో రాయవేలూరులో వైద్య పరిచర్యకై పనిచేయు తరుణము లభించింది. అక్కడ కూడా కోరిన శాంతి లభించనందున సినిమాలు చూచుట, చెడ్డ నవలలు చదువుటకారంభించాను. నాతో నివసించే ఒక విదేశీ వనిత ఆడ్రిన్న్ మొకట్టా అనే ఆమె నా ఆత్మ రక్షణకై ప్రార్థించసాగింది. ఆమె నాతో చెప్పిన బైబిలు వాక్యం ప్రకటన 3:20 "ఇదిగో నేను తలుపు వద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపులు తీసిన యెడల సహవాసం కల్గియుండు భాగ్యము గురించి తెల్పింది.

క్రీస్తు గూర్చి అనేక పర్యాయములు చెప్పుట చేత క్రీస్తు తలంపులుండుటచే క్రీస్తు సిలువను దర్శనములో చూచాను. ఆ సిలువ రాత్రింబవళ్ళు నన్ను వెంటాడేది. గతంలో ఎవరో నాకు బైబిలు బహుమతిగా యిచ్చినను ఏనాడూ చదువలేదు. ఆ బైబిలు తెరచి చూచాను. క్రీస్తును హింసించి సిలువ వేసిన రీతిని బైబిలులో పఠించాను. అది యోహాను 19వ అధ్యాయములో నుండగా బైబిలు మొదటిసారి తెరచిన వెంటనే గమనించినచో అదేరోజు అర్ధరాత్రి అకస్మాత్తుగా తలుపు తట్టినట్లు భావించాను. ఆస్పత్రి రోగులకై పిలుపుగా భావించాను. ఆ తర్వాత క్రీస్తు నన్ను ఆహ్వానిస్తున్నారని గ్రహించి, నా హృదయద్వారం తట్టు భావం కల్గింది. ఆయన కన్నులు దయ ప్రేమతో నిండాయి. అప్పటికే నేను కృష్ణుని పూజించుచున్నాను గనుక నా హృదయంలో ఖాళీ లేదనిపించింది. 1955వ సంవత్సరము ఏప్రిల్ 4వ తేదీ ఈస్టరు ఆదివారం సమీపంలో చర్చిని దర్శించాను. వారంతా పాడినపాట నన్ను ఆకర్షించి, హృదయాన్ని తాకింది.

"మహాత్ముడైన నా ప్రభు
విచిత్ర సిల్వ చూడనా
ఆస్తినే నష్టంబుగానెంచి
గర్వంబణంగ ద్రొక్కుదున్"

ఆది నా కోసమే నని భావించగా నా కళ్ళు నీటితో నిండాయి. ఆ తర్వాత సాయంత్రము షికారుకి స్నేహితురాలితో వెళ్ళగా సమీపంగానున్న కొండ గొప్ప ప్రకాశముతో కన్పించింది. నా తల పగులునేమోనని భావించాను. నా స్నేహితురాలు బైబిలు వాక్యాలు వల్లించు సమయాన ఎన్నో సిలువలు దర్శనమయ్యాయి. అవి వందల కొలది నున్నందున ఆశ్చర్యం కలిగింది. ఆ దర్శనము చాలా స్పష్టంగా ఉన్నందున నా హృదయమును తాకిన భావంతో నా పాపాలన్నీ జ్ఞాపకం వచ్చి, ఆ పాపాలన్నీ ఒప్పుకొనసాగాను. ఆ పాపభారాన్ని శిలువ చెంత అప్పగించుకొన్నాను. ఆక్షణంలో క్రీస్తును స్వంత రక్షకునిగా స్వీకరించాను. నా జీవితంలో అంతకు మునుపెన్నడూ ఎరుగని మాటలతో వర్ణింపలేని సంతోషము సమాధానము ప్రేమతోనా హృదయముప్పొంగింది.

ఎవరు దానిననుభవింతురో వారికే అర్థం కాగలదు. అదే సమయంలో దైవదాసుడైన భక్తసింగు గారిని వేలూరు పిలిపించిన భక్తుల పరిచర్య ద్వారా నేను ప్రభావితమయ్యాను. ఆ దాసుడు దైవవేశంతో నా బాప్తీస్మం గూర్చి వివరించగా 1955 ఏప్రిల్ 4వ తేదీ బాప్తీస్మం తీసుకోగల్గాను. ప్రభువు సూటిగా మాట్లాడారు. రెండు విషయాలు సూచించారు.

1. ఆయన చూపిన చిత్తానికి ఏ ప్రశ్న వేయక ఎదురాడక విధేయత చూపుట.
2. ఆయనే నా జీవితమునకు తగిన ఏర్పాటు చేయునన్న దృఢ విశ్వాసము కల్గియుండుట.


ప్రభువు ప్రేమ నన్ను బలవంతం చేయుగా ఎవరూ క్రీస్తు పేరు వినని పల్లెటూరు ప్రాంతాలు దర్శించాలని ఆశించి నా స్నేహితురాలి సహకారంతో ప్రార్థించాము. అనేక వాగ్దానాలతో ప్రభువు బలపర్చి సేవకు సిద్ధపర్చారు. ముక్తి మిషన్ పండిత రామాచార్యులు గారి ఆశ్రమము గూర్చి తెలుసుకొని దేవుని హస్తము ఆ స్థలముపై నున్నదని సంపూర్ణంగా గ్రహించాము. ఊహించినదాని కంటె ఎక్కువగామా అవసరాలన్నీ ప్రభువే తీర్చారు. ప్రతి వ్యక్తి క్రీస్తును రక్షకునిగా అంగీకరించాలనియు క్రీస్తే పరమవైద్యుడని చాటి చెప్పు భారమిచ్చారు. ఒకసారి గతంలో నేను ఎక్కువ శివాలయ కొండను దర్శించాను. నా ప్రాణం నీ ప్రేమను గూర్చి కీర్తిస్తుంది అని ప్రకృతి చూస్తూ ఆనందంతో పాడుకున్నాను. ఆ స్థలంలో రాతిబొమ్మలను పూజించు అనేకులను చూచి దుఃఖించాను. ఆ క్షణంలో దేవుని స్వరం విన్నాను.

"నేనొక ఉద్దేశ్యముతో నిన్ను విమోచించాను. నీవు నాకు కావలెను. నేనే నీ సంతోషముగానూ, నీ పాటగానూ, నిరీక్షణగాను, నీ జీవము గాను, నీ సమస్తముగాను ఉండగోరుచున్నాను. నీ సమస్తము నా కిచ్చెదవా? మేకుకు గ్రుచ్చబడిన ఆ చేతులు ప్రేమతో నా వైపుకు చూపబడగా నా తలను వంచి ఆరాధించాను. మౌనంగా ప్రార్థించాను. నన్ను గూర్చిన జ్ఞానము అధికముగా పొందువరకు ఎట్టి పరిస్థితినైనా ఎదుర్కొనుటకు సిద్ధమేనని ఒప్పుకొన్నాను. యిదే ఒప్పుకోలు చదువు ప్రతి వ్యక్తి పొందాలని నా దీనప్రార్థన.

"నా యందు నుండు సమస్తమున్
యిచ్చిననూ అది స్వల్పమైనవే
ఆశ్చర్యమైన అద్భుతప్రేమకై
నా ప్రాణాత్మలు సర్వమిత్తును
ప్రభువు దీవెన ఉండుగాక ఆమెన్.



## ౨౦. దీనస్థితిలో నుండి లేవనెత్తిన ప్రభువునే సేవిస్తాను.



– తిమోతి

నిర్గమ 15 : 26 "నిన్ను స్వస్థపర్చు యెహోవాను నేనే."

నా పేరు తిమోతి. నా బాల్యంలో గంగిరెద్దు కులంలో కులవృత్తిలో జీవించేవాడిని. ప్రజలు వింతగా చూచే గంగిరెద్దు ద్వారా పోషణ జరుగు రోజుల్లో మా ప్రాంతమైన విజయవాడ గుణదల వద్ద గంగిరెద్దు దిబ్బలో మా జాతి నుండి క్రీస్తును రక్షకునిగా గ్రహించిన గంగిరెద్దు కులంలో నుండి ప్రప్రథమంగా మారి దైవసేవ చేస్తున్న దైవజనుడైన జోజన్న జీవితం నన్ను ప్రభావితం చేసింది. ఆయన సాక్ష్యము నాకు ఆదర్శము.

జోజన్న కుటుంబంలో ఏడుగురిలో ఆయన ఐదవవాడు. ఊరు ఊరంతా తిరిగి భిక్షం అడుక్కునేవాడు. అక్షరము చదువు లేదు. వ్యసనాలకు బలైపోయాడు. డోలు వాయిస్తూ పందివలె పొర్లి దొర్లుతూ ఉండే రోజుల్లో అతని భార్య యేసు ఫోటో యింట్లో పెట్టింది. ఆ రోజుల్లో ఒకరోజు క్రీస్తు పటము నుండి వెలుగు కన్పించి నా కుమారుడా నా కుమారుడా అని పిలిచిన స్వరం విన్నాడు. అతనికి 50 వేలు అప్పు ఉండేదట. గంగానమ్మ దుర్గ పూజలు పరిపాటి. తెలియకనే వెలుగు చూచినపుడు హల్లెలూయా అన్నాడు. ఎవరివయ్యా అని అడిగాడట. నేను నజరేయుడైన యేసును. నేను జీవముగల దేవుడను. ఆకాశమందు గానీ, భూమిమీద గానీ నేను తప్ప ఏ దేవుడూ లేడు." అనే స్వరం వినగానే భయం, ఆనందం కల్గాయట. అతని రోత పాత జీవితం వదలి పశ్చాత్తాపంతో క్రీస్తు రక్తం ద్వారా రక్షణ పొందాడు. కులంవారు వెలివేశారు.

ఆ తర్వాత సేవకు పిలిచారని చెప్పి సువార్త ప్రకటించగా నేను క్రీస్తుపై ప్రేమతో నా జీవితాన్ని క్రీస్తుకై అర్పించాను. నేటికి 12 సంవత్సరాలుగా క్రీస్తును వెంబడిస్తూ, జోజయ్యగారు నడిపించే జెహోవాషమ్మా ప్రార్థనా మందిరము. సెల్ 9849965992

ద్వారా సేవ చేస్తున్న సహవాసంలో ఆత్మీయంగా బలపడుచున్నాను. నాకు నా కుటుంబంలో భార్య మార్త, పిల్లలు శాంతి, జయశ్రీ దేవుని ప్రేమలో సాగిపోవుచుండగా నాకు భయంకర వ్యాధి సంభవించింది. అది 2009 సంవత్సరంలో ఏప్రియల్ నెలలో కడుపునొప్పి వచ్చి, ఆపరేషన్ చేయవలసి వచ్చింది. స్కానింగు ద్వారా కడుపులో గడ్డ వుందన్నారు. ప్రభువు అందరికీ దేవుడే పక్షపాతి కాడు. అన్ని కులాలు, మతాలు, జనాల నుండి ఆయనకిష్టమైనవారిని ఎన్నుకొని, పిలుచుకొను వారికిఆయన శక్తినిచ్చి జ్ఞానమిచ్చి నడిపిస్తారనేది నిజము. మా గంగిరెద్దు వారమంతా దేవుని స్తుతించి ఆరాధిస్తూ దేవుడు క్రీస్తు గొప్ప దేవుడనే ప్రతివూరిలో సాక్ష్యం చెప్పుకుంటూ దేవుని మహిమ పర్చుకుంట ఎన్నాము.

క్రీస్తేసు చాలన్నా, క్రీస్తేసు అందరికీ కావాలన్నా,

అన్ని సమయాల్లో క్రీస్తే చాలన్నా

ఆస్పత్రిలో రెండు గడ్డలున్నాయని అది కేన్సర్ గడ్డగా నిర్ణయించారు. లక్షలలో ఖర్చు శ్రమ బాధయని చాలా దుఃఖించాము. కన్నీటితో కుటుంబముతో పాటు సంఘం కూడా ప్రార్థించాము. ఏ దిక్కూ లేదు. యెహోవాయే దిక్కు అని యెహోషోపాతు ప్రార్థన. హిజ్కియా ప్రార్థన ఎలుగెత్తి చేసుకున్నాము. దేవుడు చాలా దర్శనాలు ద్వారా సూటిగా మాట్లాడారు. తెలివి లేని గొల్లలకు దూత ద్వారా చాలా విషయాలు తెల్పినట్లు మాకు వివరించి చెప్పేవారు. దేవుడే స్వయంగా నన్ను ముట్టుకొని ఆదరించి వెనుకగా నిలిచి ఇంజక్షన్ యిచ్చినట్లు దర్శనంలో తెల్పారు. యీ ఆస్పత్రి ఖర్చులన్నీ మా శక్తికి మించాయి. 70 వేలు ఖర్చయ్యాయి. ప్రార్థనల బలము వల్ల 5 నెలల తర్వాత ఆస్పత్రిలో చూపించుకొన్న తర్వాత అద్భుతరీతిగా స్వస్థత లభించిందని డాక్టర్లు రిపోర్టులు తెలియజేసారు. మీ పేదవారిని ప్రేమించే దేవుడే మీరు స్వస్థతనిచ్చారని డాక్టరు ఆశ్చర్యపడ్డారు. చూచారా, గంగిరెద్దు కులంలో క్రీస్తు తెలియని మమ్ములను వెదకి, రక్షించి, స్వస్థతనిచ్చిన దేవుడు నిజరక్షకుడని నా సాక్ష్యం తెల్పుచున్నాను.

నా సెల్ 9949116542. నా దీన కుటుంబం కోసం ప్రార్థించ మనవి. మీకోసం మా గంగిరెద్దు దిబ్బ వారం ప్రార్థిస్తాము. ఉపవాసంలో మీ విన్నపాలు విజ్ఞాపన చేస్తాము. తెలుపండి. మనమంతా క్రీస్తు రక్త సంబంధులం. హల్లెలూయ.